సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సోమవారం | 23 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 125

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, షష్ఠి ఉ.10.03, భరణి సా.5.33, వర్జ్యం తె.4.44 నుంచి 6.14 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

# రైతులకు అండగా ఏఐ

- యువతరం భారతీయత వైపు మళ్లటం అవశ్యం
- డిజిటల్ అరెస్టులపై అప్రమత్తంగా ఉండండని హెచ్చరిక
- పరీక్ష పేతో విద్యార్థులలో మనో ధైర్యం నింపింది
- అవయవదానం మరో జన్మను ఇస్తుందన్నది నిస్సందేహం
- టీ20 వరల్డ్ కప్‌లో ఆకట్టుకున్న మన భారతీయ సంతతి
- 131వ ఎడిషన్ కార్యక్రమంలో దేశ ప్రజలతో పంచుకున్నారు ప్రధాని మోడీ

6లో

రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఏఐ సమ్మిట్ సహా పలు కీలక అంశాల గురించి తన మనసులో భావాలను తాజా 131వ ఎడిషన్ కార్యక్రమంలో దేశ ప్రజలతో పంచుకున్నారు. అత్యాధునిక సాంకేతికత, సామాజిక స్పృహ, భారతదేశపు సాంస్కృతిక వారసత్వాన్ని మేళవిస్తూ సాగిన ఈ ప్రసంగంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్- 2026 విశేషాలను పంచుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేడు కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా, పాడి రైతులకు కూడా సహాయకారిగా నిలుస్తూ అద్భుతాలు సృష్టిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



### కేంద్రపాలిత ప్రాంతాల్లో

## సర్ జాబితా




6లో

- తొమ్మిది రాష్ట్రాలు
- 1.70కోట్ల మంది ఓటర్ల తొలగించినట్టు ఈసీ ప్రకటన

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1.70 కోట్లకుపైగా ఓటర్లను ఈసీ తొలగించింది. గతేడాది అక్టోబరులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి మునుపు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 21.45 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.

### కాళేశ్వరం గొప్ప ప్రాజెక్ట్ అనుకునేలోపే

# కుప్పకూలింది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ములుగు జిల్లాలో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించిన సీఎం
- వాటి పనుల పురోగతిపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని చెప్పారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదమే ఉండేది కాదని తెలిపారు.



2లో

### ప్రతి కౌన్సిలర్

# ప్రజలతోనే ఉండాలి

- వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరి
- మున్సిపల్ వార్డుల్లో పర్యటనపై మంత్రి పొంగులేటి

"ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరఫున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ములుగు అభివృద్ధికి

# మరో ముందడుగు

- లక్ష్మీపురం ఎత్తిపోతల పథకం పునరుద్ధరించండి
- గోదావరి నది కుడి కాల్వపై కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మించండి
- ములుగు జిల్లా రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా దేవాదుల పర్యటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వినతిపత్రం సమర్పించారు. గోదావరి నది రైట్ బ్యాంక్ పై కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు చేయాలని, అలాగే కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం ఎత్తిపోతల పథకం పునరుద్ధరణకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



2లో

### ఏపీ సీఎం చంద్రబాబుకు

# ఎందుకు సహకరిస్తాం


- సహకరిస్తున్నామన్నది 'చౌకబారు విమర్శ'
- నాపై అనవసర విమర్శలు చేస్తున్నారు
- రాష్ట్ర అవసరాలే ముఖ్యం తరువాతే ఇతర రాష్ట్రాల నేతలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం
- నీటి హక్కులు సాధించేంతవరకు నిరంతర పోరాటం
- తెలంగాణ ప్రజల ఆకాంక్షల లక్ష్యంగా పనిచేస్తాం
- అవసరమైతే పక్క రాష్ట్రాల నేతలతో చర్చిస్తాం
- తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ప్రధాన ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డి

రాజకీయ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహకరిస్తున్నామనే విమర్శలను 'చౌకబారు విమర్శలు'గా రేవంత్ కొట్టిపారేశారు. పక్క రాష్ట్రాలతో చర్చించి తెలంగాణ నీటి హక్కులను కాపాడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు, రాజకీయ విమర్శలపై సూటిగా స్పందించారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూనే, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్మాణాత్మక సూచనలను స్వీకరించడానికి తాము సిద్ధమని ప్రకటించారు.



2లో

## అంతా ఇంతే!




ముందు పార్టీలో చొరబాటు నేతలను తరిమేస్తే బాగుండు !

### ఇప్పటికే నగ్నంగా ఉన్న

# కాంగ్రెస్




6లో

- ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనపై ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు
- శతాబ్ది నమో భారత్ మెట్రో రైలును ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- దేశంలోనే ఇది హై స్పీడ్ రైలు ఇదిగంటకు 160 కి.మీ.ల వేగంతో పరుగులు

### బీసీలకు అన్యాయం చేస్తే

# సహించం

- బీసీల బడ్జెట్ 25వేల కోట్లు కేటాయించాలి
- బీసీ కాలేజ్ హాస్టళ్ళకు - గురుకుల పాఠశాలలకు స్వంతభవనాలు నిర్మించాలి
- విదేశీ విద్యా "స్టై" ఫండ్‌ను అర్హులందరికీ ఇవ్వాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



3లో

అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెటులో బీసీల అభివృద్ధి కోసం వివిధ పథకాల కోసం 25 వేల కోట్లు కేటాయించాలని బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం బషీరా బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన బి.సి విద్యార్థి సంఘాల సమావేశానికి లిజాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు.

# "తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు!


- ఆసిఫాబాద్, అనకాపల్లి జిల్లాల్లో భారీ వాన
- రాబోయే 24 గంటల్లో మరిన్ని జిల్లాలకు విస్తరిస్తుంది
- తెలంగాణ వాతావరణ శాఖ ప్రకటన



3లో

వాతావరణ శాఖ అలర్ట్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఆదివారం మధ్యాహ్నం తర్వాత వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోనూ భారీ వర్షం కురిసింది.

## ఈయూ సైనిక దళాలపై 'ఉగ్రవాద' గ్రూపులు



- ఇరాన్ సంచలన నిర్ణయం
- నౌకాదళం, వాయుసేనలను ఉగ్రవాద సంస్థలే
- ఇరాన్ ఐఆర్‌జీసీ టెర్రరిస్టు గ్రూపుగా గుర్తించిన ఈయూ

వివరాలు-6లో




# రాజకీయ లబ్ధికి హరీశ్‌రావు యత్నం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



తెలంగాణ బ్యూరో్రపతినిధి: మూసీ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. మూసీ నదిని ప్రక్షాళన చేయడం వాళ్లకు ఇష్టం లేదన్నారు. "మూసీ పరివాహక ప్రాంతం శుభ్రపడితే హైదరాబాద్ ప్రజలు ఎప్పటికీ సీఎం రేవంత్‌ను గుర్తుపెట్టుకుంటారనే భయం బీఆర్ఎస్ నేతల్లో ఉంది. గతంలో హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తానని కేసీఆర్ బడాయి కబుర్లు కెపపారు. మూసీ కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పి నగర ప్రజలను కేటీఆర్ మోసం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూసేకరణ జరుపుతోంది. నిర్వాసితుల డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తుంది. వాళ్లు సంతృప్తి చెందేలా పరిహారం ఇస్తాం. రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారు. ఓ అపార్ట్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చామని అక్కడికి వెళ్లి సానుభూతి చూపిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో మల్లన్నసాగర్ కోసం 14 గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించినప్పుడు హరీశ్‌రావుకు ఇవి గుర్తులేదా? మూసీ నిర్వాసితులు ప్రతిపక్షాల వలలో చిక్కుకోవద్దు" అని బల్మూరి వెంకట్ అన్నారు

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

### అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు



తెలంగాణ బ్యూరో్రపతినిధి: :మావోయిస్టు పార్టీకి భారీ షాక్ తగిలింది. గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఉద్యమాన్ని నడిపిస్తున్న దేవ్‌జీ, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు మల్లా రాజిరెడ్డి ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులకు చిక్కారు. వీరిద్దరితో పాటు మరో 16 మంది కీలక మావోయిస్టులు సరెండర్ అయ్యారు. దీనిపై పోలీసులు అధికారిక ప్రకటన చేస్తూ వారిని మీడియా ముందుకు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కేంద్ర కమిటీ సెక్రటరీగా ఉంటూ దేశవ్యాప్తంగా పార్టీ వ్యూహాలను ఆయనే రచించేవారు. అటువంటి అగ్రనేత లొంగిపోవడం పార్టీ ఉనికిని దాదాపుగా తుడిచిపెట్టినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర సర్కార్ గతంలో నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులు లొంగిపోవాలని మార్చి 31వరకు గడువు విధించింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు.ఇటీవల హిడ్మా లాంటి భీకర నేతలు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. అప్పటినుంచి మావోయిస్టు పార్టీకి షాకుల మీద షాకులు తగులుతునే ఉన్నాయి. మల్లోజు వేణుగోపాల్, ఆశన్న వంటి వారు ఇప్పటికే పోలీసులు ఎదుట లొంగిపోయారు. ఇక మరో అగ్రనేత గణపతి అనారోగ్యంతో విదేశాల్లో తలదాచుకోగా, ప్రస్తుతం గ్రేహౌండ్స్ దళాలు కేవలం బడే చొక్కారావు, అలియాస్ దామోదర్ కోసం బృందాలు వేట ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి.దాదాపు నాలుగు దశాబ్దాల పాటు తుపాకీ పోరాటం సాగుతుండగా.. వరుస ఎన్‌కౌంటర్లు, కీలక నేతల లొంగుపోయారు. ఇవాళ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి వంటి వారు జనజీవన స్రవంతిలోకి రావడంతో సుదీర్ఘ పోరాట చరిత్రకు ఎండ్ కార్డు పడినట్లైంది. దీనికి సంబంధించిన వివరాలు పోలీసులు వెల్లడించవల్సి ఉంది.

# ఇకనుంచి సత్వర విద్యుత్ సేవలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తన వినియోగదారులకు మరింత సమర్థవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఈ దిశగా వినియోగదారులు విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్‌బాట్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హై అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సేవ ద్వారా వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని వేగంగా పొందగలుగుతారు. ప్రతి వినియోగదారుడు ఈ నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవడం ద్వారా విద్యుత్ సేవలను మరింత సులభంగా, సురక్షింతంగా వినియోగించుకోవచ్చని సంస్థ పేర్కొంది.

## సిఎం రేవంత్‌కు అరుదైన హార్వర్డ్ ఆహ్వానం..

- భారత్ నుంచి ఏకైక వ్యక్తి కావటం గమనార్హం
- ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించాలని పిలుపు
- మార్చి 27న అమెరికాలోని హార్వర్డ్ క్యాంపస్‌లో జరగనున్న కార్యక్రమం




హైదరాబాద్ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ తొలిసారిగా నిర్వహిస్తున్న ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించాలని ఆయనకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ ఏడాది మార్చి 27న అమెరికాలోని హార్వర్డ్ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు భారతదేశం నుండి ఆహ్వానం అందుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం విశేషం.ఈ సింపోజియంలో ముఖ్యంగా " మౌలిక సదుపాయాలు ఉ కంప్యూట్ శక్తిగా ఏఐ: జీవనోపాధి ఉ శ్రామిక శక్తిపై ప్రభావం" అనే అంశంపై జరిగే ప్యానెల్ చర్చలో సీఎం పాల్గొంటారు. ఏఐవల్ల మానవ జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు ఎలా ప్రభావితమవుతాయనే అంశంపై ఆయన తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. ముఖ్యంగా డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూట్ కారిడార్ల పాత్రపై ఈ సెషన్‌లో లోతైన చర్చ జరగనుంది.తెలంగాణను గ్లోబల్ ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న చర్యలను హార్వర్డ్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఏఐ సిటీ ఏర్పాటు, భూమి, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న విధానాల గురించి వివరించాల్సిందిగా ఆయనను కోరారు. ఇటీవలే రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో లీడర్‌షిప్ కోర్సు పూర్తి చేసిన సమయంలో నిర్వాహకులు స్వయంగా కలిసి ఈ ఆహ్వానాన్ని అందించారు. ప్రభుత్వాలు, పరిశ్రమలు మరియు విద్యావేత్తల మధ్య సమన్వయం సాధించడం ద్వారా ఏఐ రంగంలో ఎలాంటి పురోగతి సాధించవచ్చో ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియనుంది.

# కాళేశ్వరం గొప్ప ప్రాజెక్ట్ అనుకునేలోపే కుప్పకూలింది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ములుగు జిల్లాలో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించిన సీఎం
- వాటి పనుల పురోగతిపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని చెప్పారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదమే ఉండేది కాదని తెలిపారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగిలిన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టులకు, భూసేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఏర్పడింది. అయినా కఠిన పరిస్థితులు అన్నీ అధిగమించి వచ్చే రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రూ.6 వేల కోట్ల అంచనాలతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ.18 వేల కోట్లు అవసరమైన స్థితికి చేరుకున్నది. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. తెలంగాణలోని ప్రతీ ఎకరాకు నీరందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**రాష్ట్రంలో అత్యధికంగా వరి దిగుబడి**

తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడినప్పుడు పరిస్థితి బాగానే ఉండింది. నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ నేతల స్వార్థ రాజకీయంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కమీషన్ల కోసం ఒకే ఒక్క ప్రాజెక్టు మీద లక్ష కోట్లు ఖర్చుచేసి.. మొత్తం రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ గాలికి వదిలేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు గొప్పది అనుకునేలోపే కుప్పకూలింది. కాళేశ్వరం కింద నీరు ఎత్తిపోయనప్పటికీ రాష్ట్రంలోనే అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కృష్ణా జలాల తరలింపుపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో సుదీర్ఘంగా చర్చించాం. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులను, పాలకులు చేసిన నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాం. కేసీఆర్, హరీష్ రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు. అన్ని మొట్టికాయలు వేసేలా మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



**బీఆర్ఎస్ నేతలకు సవాల్..**

ఇప్పుడు మళ్లీ సవాల్ చేస్తున్నాను. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వారేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశారో సభలోనే చర్చిద్దాం. ఎవరేం చేశారో నిండు సభలో ప్రజలకు వివరిద్దాం. విమర్శలు, ప్రతి విమర్శలు వద్దు అనుకున్నా ఓకే. పదేళ్ల అనుభవంతో వాళ్లు సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తాం. అంతిమంగా అందరం కలిసి రాష్ట్రానికి మేలు చేసేలా కృషి చేద్దాం. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం. ప్రజలు, తెలంగాణ నీళ్ల విషయంలో అందరం కలిసిగట్టుగా ఉందాం. కృష్ణా జలాల విషయంలో తాము ఏపీకి సహకరిస్తున్నామనేది పచ్చి అబద్ధం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు.

# ప్రతి కౌన్సిలర్ ప్రజలతోనే ఉండాలి

- వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరి
- మున్సిపల్ వార్డుల్లో పర్యటనపై మంత్రి పొంగులేటి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది..**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్ర స్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికి నీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్య పై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత..**

అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు సహకరిస్తాం

- సహకరిస్తున్నామన్నది 'చౌకబారు విమర్శ'
- నాపై అనవసర విమర్శలు చేస్తున్నారు
- రాష్ట్ర అవసరాలే ముఖ్యం తరువాతే ఇతర రాష్ట్రాల నేతలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం
- నీటి హక్కులు సాధించేంతవరకు నిరంతర పోరాటం
- తెలంగాణ ప్రజల ఆకాంక్షల లక్ష్యంగా పనిచేస్తాం
- అవసరమైతే పక్క రాష్ట్రాల నేతలతో చర్చిస్తాం
- తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ప్రధాన ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజకీయ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహకరిస్తున్నామనే విమర్శలను 'చౌకబారు విమర్శలు'గా రేవంత్ కొట్టిపారేశారు. పక్క రాష్ట్రాలతో చర్చించి తెలంగాణ నీటి హక్కులను కాపాడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు, రాజకీయ విమర్శలపై సూటిగా స్పందించారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూనే, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్మాణాత్మక సూచనలను స్వీకరించడానికి తాము సిద్ధమని ప్రకటించారు.

**సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టత:** రెండేళ్లలో పూర్తి: నిధుల కొరత ఉన్నప్పటికీ, రాబోయే రెండేళ్లలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, త్వరలోనే నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనాలు: 2001లో రూ. 6,000 కోట్లతో మొదలైన దేవాదుల ప్రాజెక్టు అంచనాలు ప్రస్తుతం రూ. 18,500 కోట్లకు చేరాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**కాళేశ్వరంపై విమర్శలు :** కాళేశ్వరం ప్రాజెక్టును మహా అద్భుతం అన్నారని, కానీ తాము వచ్చాక ఒక్క చుక్క నీరు ఎత్తిపోయకపోయినా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరాన్ని వదిలేయకుండా ప్రయోజనకరంగా మారుస్తామని చెప్పారు.

**రాజకీయ విమర్శలకు కౌంటర్ :** చంద్రబాబుకు సహకారంపై: ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహకరిస్తున్నామనే విమర్శలను 'చౌకబారు విమర్శలు'గా సీఎం రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. పక్క రాష్ట్రాలతో చర్చించి తెలంగాణ నీటి హక్కులను కాపాడతామని స్పష్టం చేశారు.

**అసెంబ్లీలో చర్చకు సిద్ధం:** గోదావరి జలాలు, ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చర్చకు తాము సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

**విపక్షాలకు సూచన:** మేము మీ అంత జ్ఞానవంతులమని చెప్పడం లేదు. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేయకండి. విలువైన సూచనలు ఇస్తే కచ్చితంగా స్వీకరిస్తాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**దేవాదుల పనులపై సీఎం రేవంత్ రెడ్డి గడువు:** దేవాదుల పనులపై సీఎం రేవంత్ రెడ్డి గడువు విధించారు. జూన్ 2 లోపు భూసేకరణ పూర్తికి ఆదేశించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారకూడదని, రైతుల ప్రయోజనాలే పరమావధిగా పనులు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

**సమీక్షలోని కీలక నిర్ణయాలు**

**భూసేకరణకు నిధులు:** జూన్ 2వ తేదీ లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడానికి రూ. 600 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

**కార్పస్ ఫండ్ ఏర్పాటు:** రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ కోసం ఒక ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పరిహారం చెల్లింపుల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



**పంప్ రిపేర్లకు డెడ్‌లైన్:** దేవాదుల ప్రాజెక్టులో నిలిచిపోయిన పంప్‌లకు నెల రోజుల్లోపు మరమ్మతులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు.

**మంత్రివర్గ ఆమోదం:** ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంచనాలను బడ్జెట్‌లో పొందుపరచాలని, మార్చిలో నిర్వహించే మంత్రివర్గ సమావేశంలో వీటికి తుది ఆమోదం తెలుపుతామని వెల్లడించారు.

**ప్రత్యేక సమావేశం:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, అధికారులతో దేవాదుల ప్రాజెక్టుపై కమిటీ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కొత్త ప్రణాళికలు:** రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీరు అందించే ప్రణాళికపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ జాప్యం కారణంగా ప్రాజెక్టు పనులు ఏమాత్రం ఆగడానికి వీలులేదని, నిధుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ములుగు అభివృద్ధికి మరో ముందడుగు

- లక్ష్మీపురం ఎత్తిపోతల పథకం పునరుద్ధరించండి
- గోదావరి నది కుడి కాల్వపై కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మించండి
- ములుగు జిల్లా రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లా దేవాదుల పర్యటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వినతిపత్రం సమర్పించారు. గోదావరి నది రైట్ బ్యాంక్ పై కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు చేయాలని, అలాగే కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం ఎత్తిపోతల పథకం పునరుద్ధరణకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.తూపాకులగూడెం, దేవాదుల పరిసర గ్రామాల్లోని చెరువులకు నీరందించేందుకు ఈ ప్రతిపాదిత పథకం కీలకంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేయకుండా నిలిచిపోయిన లక్ష్మీపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణతో పాటు, సమ్మక్క సాగర్ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వద్ద గోదావరి బ్యాక్ వాటర్‌ను వినియోగిస్తూ కొత్త పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు.

ఈ పథకం ద్వారా మొత్తం 921 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుంది. రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రణాళికను సీఎం కు అందచేశారు. లక్ష్మీపురం ఎత్తిపోతల 2007లో నిర్మాణం పూర్తి అయినప్పటికీ, గోదావరి ప్రవాహ మార్పులు, ఇసుక పేరుకుపోవడం వల్ల ప్రస్తుతం ఆ పథకం నిరూపయోగంగా మారిందని...దాన్ని ఉపయోగంలోకి తెచ్చేలా మార్పులు చేయాలని మంత్రి సీతక్క సీఎంను విజ్ఞప్తి చేశారు.

ఈ పథకం అమలుతో చిన్న, సన్నకారు రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, భూగర్భ జలాల పునర్వ్యవస్థీకరణ, తాగునీటి లభ్యత పెంపు, రైతుల సామాజిక–ఆర్థిక స్థితి మెరుగుదల సాధ్యమవుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా తక్షణ పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని సీఎంను మంత్రి సీతక్క కోరారు. మంత్రి విజ్ఞప్తి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలో ఇరిగేషన్ శాఖలో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బీసీల ఐక్యతకు కమ్యూనిటీ భవనాలు కీలకం

- పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- శంషాబాద్‌లో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనం ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీల ఐక్యతకు కమ్యూనిటీ భవనాలు ఎంతో కీలకమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శంషాబాద్ లోని సిద్ధాంతిలో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ ల అభ్యున్నతి కోసం సర్కారు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. బీసీ సమాజంలో మార్పు ప్రారంభమైందని పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు సముచిత న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసం సమాజం మొత్తం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా బీసీ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రత్యేక విధానం రూపొందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 90కి పైగా ఉన్న బీసీ కులాలు ఐక్యతతో ముందుకు సాగాలని, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కమ్యూనిటీ భవనాలు దోహదపడాలని మంత్రి అభిప్రాయపడ్డారు.

**శంషాబాద్‌లో ముదిరాజ్ భవనం ప్రారంభం**

రాబోయే బడ్జెట్‌లో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి అధిక నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని తెలిపారు. కోకాపేటలో నిర్మించనున్న ముదిరాజ్ భవనానికి కూడా తగిన నిధులు కేటాయించాలని కోరనున్నట్లు చెప్పారు. శంషాబాద్‌లో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి కృషి చేసిన వారందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. శంషాబాద్ మండల



ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెరుగు సురేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ప్రభుత్వం శుభవార్త

- జూన్ 2 లోపు రూ. 600 కోట్లు మంజూరు చేస్తాం
- దేవాదుల ఎత్తిపోతల పథకం పై సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లాలోని జే.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా భూసేకరణ కోసం జూన్ 2వ తేదీలోపు 600 కోట్లు రూపాయలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలలోపు అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల రోజుల్లోపు దేవాదుల పంప్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చిలో మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామని చెప్పారు. శాసనసభ సమావేశాల సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలోని అన్ని ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం గ్రీన్ ఛానెల్‌లో నిధులు మంజూరు చేస్తామని, భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




# బీసీలకు అన్యాయం చేస్తే సహించం

- బీసీల బడ్జెట్ 25వేల కోట్లు కేటాయించాలి
- బీసీ కాలేజ్ హాస్టళ్ళకు - గురుకుల పాఠశాలలకు స్వంతభవనాలు నిర్మించాలి
- విదేశీ విద్యా "స్టై" ఫండ్‌ను అర్హులందరికీ ఇవ్వాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెటులో బీసీల అభివృద్ధి కోసం వివిధ పథకాల కోసం 25 వేల కోట్లు కేటాయించాలని బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం బషీరా బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన బి.సి విద్యార్థి సంఘాల సమావేశానికి బిజాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం ప్రకారం కామారెడ్డి డెకరేషన్ లో ఏటా 20 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు. కానీ గత రెండు సంవత్సరాలుగా కేవలం 10వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఈసారి బీసీ ఉద్యమం బలంగా ఉంది. కనీసం 25వేల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ కు 5వేల కోట్లు, 21 బి.సి కులాల కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 8వేల కోట్లు కేటాయించాలని కోరారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 325 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకులాలు -- సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం.

కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానా ప్రకారం పూర్తి ఫీజులు చెల్లించాలని కోరారు. అలాగే ఫీజుల బకాయిలు 8500కోట్లు వెంటనే చెల్లించాలని, ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో చాలా విద్యార్థులు చదువుమా అనుకుంటున్నారని అన్నారు. ఫీజులు రాక కొన్ని కాలేజీలు కూడా మూత పడ్డాయి అన్నారు. ఫీజుల స్కీము పెట్టిన తర్వాత సమాజంలో పెద్ద మార్పులు వచ్చాయని, పెద కులాలు ప్రతి ఒక్కరూ చదువుకుంటున్నారన్నారు. గత మూడు బీసీ కార్పొరేషన్, 21 బీసీ కుల ఫెడరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం లేదు. బీసీ కార్పొరేషన్ 21 బిసి కుల ఫెడరేషన్ల ద్వారా ప్రతి కుటుంబానికి 20 లక్షల సబ్సిడీ రుణం మంజూరు చేయాలని కోరారు. ఇందుకోసం 13 వేల కోట్లు కేటాయించాలని కోరారు. కాలేజీ కోర్సులు చదువుతున్న వారికి బీసీ కాలేజీ హాస్టల్ లో సీట్లు లభించక చాలామంది చదువుకుంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 1600 మంది విద్యార్థులు హాస్టల్ సీట్లకు దరఖాస్తు చేసుకోగా కేవలం 150 మందికే సీట్లు ఇచ్చారు. మిగతా వారికి సీట్లు లభించక చదువు మానుకుంటున్నారు. విదేశీ విద్యా కోసం విదేశాలకు వెళ్ళిన తర్వాత వారికి విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ళ సతీష్, అనంతయ్య, రాజేందర్, శివ కుమార్ యాదవ్, మొగిలి కృష్ణ మురపాక సతీష్ నిఖిల్, డా. చంద్ర శేఖర్, అనురాధ గౌడ్ గంగాపురం పద్మ భీమరాజు, వేణు మాధవ్ యాదవ్, నరేష్ గౌడ్, కృష్ణ, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేశారు :**

- వచ్చే సంవత్సరం బడ్జెటు 25వేల కోట్లు కేటాయించాలి.
- బి.సి కాలేజి హాస్టళ్ళకు బి.సి గురుకులలకు స్వంత భవనాలు నిర్మించాలి.
- కాలేజి కోర్సు చదివే బి.సి విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలి.
- అదనంగా 150 బి.సి కాలేజి హాస్టళ్ళు, 100 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి.
- ప్రతి బి.సి కుటుంబానికి 20 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి.
- విదేశి విద్యాకు వెళ్ళే బి.సి విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న అందరికి "స్టై" ఫండ్ ఇవ్వాలి.

## మొయినాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మున్సిపాలిటీ నూతన పాలకవర్గాన్ని అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యం లో మొయినాబాద్ మున్సిపా లిటీ నూతన పాలకవర్గం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొయినాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో ఎమ్మెల్యే కాలే యాదయ్యకు, నూతన పాలకవర్గ సభ్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ రాజ్ ముదిరాజ్‌లను మంత్రి ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేసినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నూతన పాలకవర్గం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, స్థానిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా పారదర్శకంగా, సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, మొయినాబాద్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## "తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు!

- ఆసిఫాబాద్ , అనకాపల్లి జిల్లాల్లో భారీ వాన
- రాబోయే 24 గంటల్లో మరిన్ని జిల్లాలకు విస్తరిస్తుంది
- తెలంగాణ వాతావరణ శాఖ ప్రకటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వాతావరణ శాఖ అలర్ట్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఆదివారం మధ్యాహ్నం తర్వాత వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోనూ భారీ వర్షం కురిసింది. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఆకాశం మేఘావృతమై చెదురుమదురు వానలు పడుతున్నట్లు సమాచారం అందుతోంది. అటు ఏపీలోని అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అల్పపీడన ద్రోణి కారణంగా రాబోయే 24 గంటల్లో మరిన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ , కోస్తాంధ్ర జిల్లాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉందని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ అకాల వర్షాల వల్ల కోతకు సిద్ధంగా ఉన్న వరి తదితర పంటలు దెబ్బతినే అవకాశం ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 'రెండేళ్లుగా కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారిన రాష్ట్రం

- ఇప్పుడు సాక్షాత్తూ రేవంత్ రెడ్డే నిస్సిగ్గుగా ఒప్పుకున్నాడు
- ప్రజలకు ఇచ్చిన హామీలకు రూపాయి లేదంటాడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలంతా తలో చెయ్యి వేసి ఒక వెయ్యి కోట్లు పోగు చేసి రాహుల్ గాంధీ కుటుంబానికి ఇచ్చే సామర్థ్యం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ట్వీట్ పెట్టారు. 'రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం లాగా మారింది అని మేమెన్నో సార్లు చెప్పిన విషయం ఇప్పుడు సాక్షాత్తూ రేవంత్ రెడ్డే నిస్సిగ్గుగా ఒప్పుకున్నాడు. రైతన్నలకు, మహిళలకు, యువతకు, అవ్వాతాతలకు ఉద్యోగస్తులకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఇచ్చిన 420 హామీల అమలుకేమో రూపాయి లేదంటాడు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్లను, లగచర్లలో గిరిజనుల భూమిని, హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూమిని, హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూమిని, అనుముల బ్రదర్స్ కలిసి ఆంబుక్క పడుతున్నారు. రెండేళ్లలోనే మూడు లక్షల కోట్ల అప్పు తెచ్చి రాష్ట్రంలో ఒక్క ఇటుక కూడా పేర్చలేదీ సర్కారు. చేస్తున్నదల్లా దండుపాళ్యం ముఠాలాగా తెలంగాణను దోచుకోవడం, స్వంతానికి దాచుకోవడం. పదవిని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి సంచులు మోయడం' అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఎన్ రామచందర్ రావు అరెస్టును ఖండించిన ఎంపీ డీకే అరుణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అరెస్టును బిజెపి ఎంపీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మీడియాతో సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సంఘీభావం తెలిపేందుకు బీజేపీ అధ్యక్షులు వెళ్ళడం నేరమా అని ప్రశ్నించారు. బీజేపీని అణిచివేసే కుటిల ప్రయత్నం అధికార కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. బీజేపీ నేతలను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి,నిర్బంధించడం హేయమైన చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. కార్యకర్తలకు అండగా.. ఎమ్మెల్యేకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వెళ్తే.. రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలికిపాటు ఎందుకు అని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో నిర్బంధపు పాలన రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రజానీకం కామారెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కామారెడ్డి, బాన్సువాడ పర్యటన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావును పోలీసులు ఇవాళ (ఆదివారం) హౌస్ అరెస్ట్ చేశారు. శనివారం నాడు బాన్సువాడ, కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అలాంటి వేళ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి బాన్సువాడ, కామారెడ్డికి వెళ్లేందుకు ఆయన సమాయత్తమయ్యారు. దీంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాంచందర్ రావుని ముందస్తుగా హౌస్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఇటీవల జరిగాయి. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఆయన తండ్రి కలిసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూముల్ని మరో కాలేజీకి కట్టబెట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ కాంగ్రెస్ నేతలను ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.. దాంతో వివాదం మరింత ముదిరింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత.. బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వచ్చారు. దీంతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు.. ఆ కారును ధ్వంసం చేసి తగులబెట్టారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో పోలీసులు రంగం ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో టీ బీజేపీ చీఫ్ బాన్సువాడ, కామారెడ్డిలో పర్యటించాలని నిర్ణయించారు. దాంతో ఆయన్ని హౌస్ అరెస్ట్ చేశారు.

## కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్ష

- నాగర్‌కర్నూల్ ఎస్పీకి కవిత ఫోన్
- జాతరలో కుల వివక్షతో రజక కుటుంబంపై దాడి
- పసిపాప మరణించడం అమానుషమని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని తెలంగాణ జాగృతి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా కీలక విషయాలు పంచుకున్నారు. పాప కుటుంబంతో మాట్లాడి ధైర్యం చెప్పాము.. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాడికి కారణమైన నిందితులను తప్పించేందుకు నామమాత్రపు కేసులు పెట్టి రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

**పసి పాప మృతికి కారణమైన వారిపై చర్యలు..**

పసి పాప మృతికి కారణమైన వారిపై బిఎన్‌ఎస్ 106(1), బీఎన్‌ఎస్ 316(3), జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు పెట్టి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులవివక్షతో రజక కుటుంబంపై దాడి చేసి పసి బిడ్డ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ ఎస్పీతో ఫోన్‌లో డిమాండ్ చేశామని వెల్లడించారు.

## సీఎం ఏదీ చేసినా అది రియల్ ఎస్టేట్ వ్యాపారమే

- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ
- మూసీ బాధితులతో హరీష్ రావు భేటీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉంటోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. మూసీ బాధితులతో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు పార్క్ రిడ్జ్ అపార్ట్ మెంట్‌వాసులతో కేసీఆర్‌కు దగ్గరి సంబంధం ఉందని అన్నారు. ఈ అపార్ట్మెంట్ లకు కేసీఆర్ మంచినీళ్లు అందించారని చెప్పారు. కేసీఆర్ అపార్ట్మెంట్ లను నిలబెడితే రేవంత్ రెడ్డి కూల్చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి మూసీ సుందరీకరణపై ఒక విధానం, ఒక పాలసీ లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మూసీలోకి మురికినీరు రాకుండా రూ.4వేల కోట్లు ఖర్చు చేసి 38 ఎస్టీపీలు నిర్మించిందన్నారు. ఆరోజే కేసీఆర్ కాళేశ్వరం నుండి గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలపాలని డీపీఆర్ తయారు చేశామన్నారు. మూసీ అభివృద్ధిని తాము అడ్డుకోవడంలేదని, కానీ మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం వద్దన్నారు. పేదల ఇళ్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుక రియల్ వ్యాపారం ఉంటుందన్నారు. రెండేళ్ల క్రితం సెంట్రల్ యూనివర్సిటీ భూములు లాక్కుంటానని చెప్పాడన్నారు. హిల్ట్ స్కామ్ పాలసీతోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకున్నాడని అన్నారు. ఫార్మాసిటీని ఫ్యూచర్ సిటీగామార్చి రియల్ వ్యాపారానికి తెరలేపారన్నారు. ఇప్పుడు మూసీ పేరుతోనూ అదే జరుగుతుందని విమర్శించారు. పథకాలకు డబ్బులు లేవనే రేవంత్ రెడ్డి అందాల పోటీసులు, మెస్సీని తీసుకువచ్చి ఫుట్ బాట్ ఆటలు ఎలా ఆడించాడని ప్రశ్నించారు.

**నాగర్ కర్నూల్ ఘటనపై**

## బాధ్యులపై చర్య తీసుకోవాలి

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లాలో రజకులపై జరిగిన దాడి సంఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ. చిరంజీవులు, ఐఏఎస్ (రిటైర్డ్) నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుడు చాకలి గణేష్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పి తో ఫోన్‌లో మాట్లాడి, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాప మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంటూ, ఈ ఘటనను హేయమైన చర్యగా ఖండించారు. సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, పాప మరణానికి కారణమైన మధుకర్ రెడ్డి ఇతర నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని కలెక్టర్ ని కోరారు. బాధిత కుటుంబానికి రూ. 1 కోటి నష్టపరిహారం, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే గృహ సౌకర్యం కల్పించాలని ఫోరం డిమాండ్ చేసింది. గత రెండు సంవత్సరాలుగా బీసీలపై అగ్రకుల దాడులు పెరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తం చేస్తూ, బీసీలకు సమగ్ర రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం సభ్యులు ప్రొఫెసర్ వీరస్వామి, శ్రీకాంత్, లింగేష్ యాదవ్, మహబూబ్‌నగర్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రమేష్, నాగర్ కర్నూల్ కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు.


**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660000903281, 24660001737004, గుంటుపల్లి భాను చందర్, గుంటుపల్లి స్వాతి | 08-May-25 | 11,79,202/- రూపాయలు పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల రెండు మాత్రమే 08-మే-25 నాటికి | 16-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నం. 1-3/88 (అసెస్‌మెంట్ నం. 283) వైశాల్యం 309.73 చదరపు గజాలు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 784 చదరపు అడుగులు బూరుగుపల్లి మండలం గజ్వేల్ జిల్లా సిద్దిపేట గ్రామంలో ఉంది మరియు అది సరిహద్దులో ఉంది. తూర్పు: ఉడెం రవీందర్ రెడ్డి ఇల్లు, పశ్చిమం: కొత్తకొండ వెంకటేశం బహిరంగ స్థలం, ఉత్తరం: ఉడెం బాగ్ ఐ రెడ్డి ఇల్లు, దక్షిణం: సిసి రోడ్ | | | |
| (Loan A/C No.) 24630000008014, దున్నా సామ్రాజ్యం, దున్నా విద్యాసాగర్, దున్నా వెంకటేశ్వర్లు | 08-Oct-25 | 7,59,698/- రూ. ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల తొంభై ఎనిమిది మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 16-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాబుసాయిపేట గ్రామంలో త్రిపురారం మండలం నల్గొండ జిల్లా ప్లింత్ ఏరియా 925 చదరపు అడుగులు, సర్వే నెం. 238 నుండి 2-56 నంబర్ డోర్ ఉన్న నివాస ఇల్లు 606 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, తూర్పు: రోడ్డు, పడమర: కొండేటి కృప భూమి, ఉత్తరం: అవిరేండ్ల రమేష్ మరియు ఇతరుల ఇల్లు స్థలం, దక్షిణం: దున్న యాదయ్య స్థలం | | | |
| (Loan A/C No.) 24630000037098, మొహమ్మద్ ఉమర్ ఫరూఖ్, ఆయేష రఫియ | 07-Nov-25 | 15,08,364/- రూ. పదిహేను లక్షల ఎనిమిది వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 17-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** RCC హౌస్ బేరింగ్ హౌస్ నెం 1-1-94/1/2/4 గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 707 చదరపు అడుగులు మొత్తం వైశాల్యం 165.72 చదరపు గజాలు (లేదా) 138.55 చదరపు మీటర్ల ప్లాట్ నెం 1 సర్వే నెం 315, 316 మరియు 317 లో కోరుట్ల పట్టణం మరియు మండల జగిత్యాల జిల్లాలోని హాజీపురా ప్రాంతంలో ఉంది, ఇది కోరుట్ల మునిసిపాలిటీ పరిధిలో సబ్ రెగ్ కోరుట్ల మరియు జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలో ఉంది, కరీంనగర్, తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇతరుల ఇల్లు, ఉత్తరం: విక్రేత ఇల్లు ఇం. నెం 1-1-94/1/2/6 (ప్లాట్ నెం 2), దక్షిణం: 21 అడుగుల వెడల్పు రోడ్డు | | | |
| (Loan A/C No.) 24630000043026, బుర్ల మల్లేష్, బుర్ల రాధ | 07-Mar-25 | 10,50,862/- రూపాయలు పది లక్షల యాభై వేల ఎనిమిది వందల అరవై రెండు మాత్రమే 24-ఫిబ్రవరి-25 నాటికి | 16-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నిర్మాణంలో ఉన్న ఇంటి నెం. 3-11 (అసెస్‌మెంట్ నెం. 252) వైశాల్యం 458.66 చదరపు గజాల టైల్డ్ హౌస్ పింత్ ఏరియా 100 చదరపు అడుగులు కొండాపూర్ గ్రామ మండలం చిగురుమామిడి జిల్లా కరీంనగర్‌లో ఉంది మరియు అదే సరిహద్దు. తూర్పు నుండి పడమర వరకు 49-0 X 47-00 చదరపు అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 86-00 ¤ 86-00 చదరపు అడుగులు, తూర్పు: వేమునూరి వెంకటేశం భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: వేమునూరి వెంకటేశం ఇల్లు, దక్షిణం: బుర్ల రవీందర్ ఇల్లు | | | |
| (Loan A/C No.) 24660001547571, చెక్కిల్ల నాగరాజు, డి. స్వాప్న | 01-Jul-25 | 6,41,564/- రూపాయలు ఆరు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల అరవై నాలుగు మాత్రమే 30-జూన్-25 నాటికి | 16-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆర్‌సిసి మరియు అక్ షీట్ రూఫ్ హౌస్ ఓపెన్ ప్లేస్ బేరింగ్ జిపి హౌస్ నెం 3-37A1 విస్తీర్ణంలో 96.77 చదరపు గజాలు లేదా 80.91 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ వైశాల్యం 390.00 చదరపు అడుగులు మరియు అక్ షీట్ రూఫ్ ప్లింత్ వైశాల్యం 221.00 చదరపు అడుగులు అమ్మాపూర్ రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతి నర్మెట్ట మండలం జనగాం జిల్లా వద్ద జాయింట్ సబ్ రిజిస్ట్రార్ జనగాం జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ కింద ఉంది మరియు సరిహద్దులో, తూర్పు: చెక్కిళ్ల రజిత ఇల్లు, పశ్చిమం: జిపి రోడ్డు, ఉత్తరం: చిక్కిల్ ల ఆంజనేయులు ఇల్లు, దక్షిణం: రోడ్డు | | | |
| (Loan A/C No.) 24660002036495, కత రామచంద్రం, కత సుమలత | 06-Sep-25 | 6,21,162/- రూ. ఆరు లక్షల ఇరవై ఒక్క వేల నూట అరవై రెండు మాత్రమే 02-సెప్టెంబర్-25 నాటికి | 16-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** RCC రూఫ్ హౌస్, ఓపెన్ ప్లేస్ నం. 2-64, అసెస్‌మెంట్ నం. 157 తో 272.5 చదరపు గజాలు లేదా 227.81 చదరపు మీటర్ల విస్తీర్ణం, 68.75 చదరపు గజాలు లేదా 618.75 చదరపు అడుగులు లేదా 57.47 చదరపు మీటర్ల విస్తీర్ణం మరియు 203.75 చదరపు గజాలు లేదా 170.33 చదరపు మీటర్ల విస్తీర్ణం, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, బస్వాపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, సిద్దిపేట మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, హుస్నాబాద్ పరిధిలో ఉంది మరియు సరిహద్దులు: డాక్యుమెంట్‌కు జతచేయబడిన మ్యాప్ ప్రకారం కొలతలు తూర్పు: 60'.0". పశ్చిమం: 47'.0". ఉత్తరం : 50'.0" . దక్షిణం : 52'.6" . మొత్తం స్తంభ వైశాల్యం 618.75 చదరపు అడుగులు, తూర్పు: పిడిశెట్టి రాజయ్య ఇల్లు, పశ్చిమం: పొన్నాల రాములు మరియు కథ మహేందర్ ఇల్లు, ఉత్తరం: సి సి రోడ్డు మరియు చింతకింది లింగయ్య బహిరంగ స్థలం, దక్షిణం: కథ యాదగిరి ఇల్లు. | | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."



**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 24660000260727, పల్లపు నజీర్, పల్లపు అలివేలు | 01-Sep-25 | 5,21,736/- రూపాయలు ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మాత్రమే 8-మే-25 నాటికి | 17-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఇల్లు నెం. 3-38/1/1 (అసెస్‌మెంట్ నెం. 1180003407), ACC ప్లింత్ ఏరియా 360-00 చదరపు అడుగులు, 150-00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి, సూర్యాపేట జిల్లా కోదాడ్ SRO పరిమితుల్లో కోదాడ్ మునిసిపాలిటీ మండలం, కోదాడ్ రెవెన్యూ పరిమితులు మరియు బ్లాక్ నెం. 3 వద్ద ఉన్న షెడ్యూల్ ఆస్తి మరియు సరిహద్దులు: తూర్పు: మునిసిపాలిటీ రోడ్డు, పడమర: ఉప్పతల బాబు ఇల్లు, ఉత్తరం: ధరావత్ సైదులు ఇల్లు, దక్షిణం: బేతోలు నాగరాజు ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660000981202, యండి అమీర్ పాషా, అఫ్రీన్ బేగం | 26-Sep-25 | 4,23,673/- రూ. నాలుగు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే 25-సెప్టెంబర్-25 నాటికి | 19-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మహబూబ్ నగర్ జిల్లా లేని స్థిరాస్తి, ఇంటి నెం. 2-63A, 335.89 చదరపు గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ R.C.C. నిర్మించిన వైశాల్యం 798.82 చదరపు అడుగులు, దేవరకద్ర GP మరియు తెలంగాణ మండలం మహబూబ్ నగర్ జిల్లా, చిన్న రాజమూర్ గ్రామంలో ఉంది మరియు ఆ స్థలం పూర్తిగా 335.89 చదరపు గజాలు మరియు ఆ నిర్మించిన ఇంటి H.No. 2-63A, ప్లాట్ ఏరియా 335.89 చదరపు గజాలు, RCC రూఫ్ ప్లింత్ ఏరియా 798.82 చదరపు అడుగులు, దేవరకద్ర GP మరియు మండలం మహబూబ్ నగర్ జిల్లా చిన్న రాజమూర్ గ్రామంలో ఉన్న ఒక ప్లాట్ లో, తలుపులు, తలుపు ఫ్రేములు, అలమరాలు, వెంటిలేషన్లు, గవాచాన్, నేల పైకప్పులు, మీటర్, వైరింగ్, వెనుక ప్రాంగణం, వాస్తువల్విచ్, నాలుగు వైపుల గోడ మొదలైనవి, మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు, తూర్పు: కటి కా మహబూబ్ అలీ ఇల్లు మరియు మైదారి రవి ఇల్లు, పశ్చిమం: 15.0 అడుగుల రోడ్డు, ఉత్తరం: 20.0 అడుగుల రోడ్డు, దక్షిణం: 10.0 అడుగుల రోడ్డు. | | | |
| (Loan A/C No.) 23630000046003, శివరాత్రి స్వప్న,శివరాత్రి కిష్టయ్య | 17-Oct-25 | 5,15,147/- రూ. ఐదు లక్షల పదిహేను వేల నూట నలభై ఏడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 19-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆర్‌సిసి రూఫ్ హౌస్ ఓపెన్ ప్లేస్ ప్రాపర్టీతో కూడిన ఇల్లు నెం 4-75/1 విస్తీర్ణంలో 156.66 చదరపు గజాలు లేదా 130.933 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 592.00 చదరపు అడుగుల పునాది వైశాల్యంతో ఉంది. ఇప్పగూడెం గ్రామం మరియు గ్రామపంచాయతి ఘన్‌పూర్ (స్టేషన్) మండలం జనగాం జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా జనగాం మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఘన్‌పూర్ (స్టేషన్) అధికార పరిధిలో తూర్పున సరిహద్దు: తోటకూరి తిరుపతి ఇల్లు, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: శివరాత్రి బుచ్చయ్య ప్లాట్, దక్షిణం: జి నాగయ్య ఇల్లు | | | |
| (Loan A/C No.) 23630000009193, మొహమ్మద్ కలీం, సయ్యద్ మహ్రీన్ | 07-Mar-25 | 9,85,971/- రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మాత్రమే 07-మార్చి-2025 నాటికి | 18-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నిర్మాణంలో ఉన్న ఇంటి ఆస్తి (సంఖ్య ఇంకా కేటాయించబడలేదు) ఇల్లు నం. 1-70 (తూర్పు వైపు భాగం) కు సంబంధించినది. 195 చదరపు గజాలు గ్రామం మరియు మండలం జగదేవ్ పూర్ జిల్లా సిద్దిపేట వద్ద ఉంది మరియు అదే సరిహద్దులో ఉంది. తూర్పు: వీరంత రంగయ్య బహిరంగ స్థలం, పశ్చిమం: దాత పశ్చిమం వైపు ఇంటి భాగం, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: వీరంత రంగయ్య ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660002223105, రెడ్డపాకుల శిరీష, జి సతీష్ | 28-Nov-24 | 8,94,652/- రూపాయలు ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల యాభై రెండు మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 18-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఇంటి నెం. 6-43 ప్లాట్ ఏరియాతో 108 చదరపు గజాలు RCC పైకప్పుతో కూడిన ప్లింత్ ఏరియా 324 చదరపు అడుగులు తెల్కపల్లి గ్రామంలో ఉంది తెల్కపల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా కింది సరిహద్దులతో, తూర్పు: రోడ్డు, పడమర: జాంగా ఇల్లు, ఉత్తరం: మార్గం, దక్షిణం: నాలుగు అడుగుల శేరి | | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 21/01/2026 స్థలం : తెలంగాణ

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 23 ఫిబ్రవరి 2026
suryaeditpage@gmail.com

# నృగు మహారాజు చరిత్ర, వ్రేపల్లెలో బలరాముడు

## శ్రీ మహాభాగవత కథ-74



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కంll చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతరుచి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై



ఒక రోజున ప్రద్యుమ్నుడు మొదలైన యాదవ కుమారుఉద్యానవనానికి వెళ్లి అక్కడ ఒక నీళ్లులేని పాడుబడ్డ బావిలో ఒక పెద్ద ఊసరవెల్లిని చూశారు. దాన్ని బావి నుండి బయటకు తీద్దామని ప్రయత్నం చేశారు. ఎంత కష్ట పడ్డా దాన్ని బయటకు లాగలేకపోయారు. శ్రీకృష్ణుడి దగ్గరికి వెళ్లి జరిగిన విషయం చెప్పారు. ఆయనను నీళ్లబావి దగ్గరికి తీసుకుపోయారు. శ్రీకృష్ణుడు దాన్ని ఒక గడ్డిపరకను లాగి తీసినట్లు బయటకు తీశాడు. మరుక్షణంలో ఊసరవెల్లి పురుష రూపాన్ని ధరించింది. అలా ఆయన ఎందుకు ఊసరవెల్లి ఆకారంలో ఉన్నాడో చెప్పమని అడిగాడు శ్రీకృష్ణుడు.

జవాబుగా ఆ పురుషుడు, తాను నృగుడు అనే పేరు కల ఇక్ష్వాకు మహారాజు పుత్రుడినని, భూమినంతా పాలించానని, సిరి సంపదలతో వర్ధిల్లానని,తాను బ్రాహ్మణులకు దానమిచ్చిన గోవుల సంఖ్య లెక్కపెట్టడం కష్టమని, అనేక విధాలైన దానాచేశానని, పంచ మహా యజ్ఞాచేశానని అన్నాడు. ధర్మబద్ధంగా తాను ప్రవర్తిస్తున్న సమయంలో ఒక పొరపాటు జరిగిందన్నాడు. తాను కశ్యపుడనే బ్రాహ్మణుడికి దానం చేసిన ఆవు తిరిగొచ్చి తన మందలో కలిస్తే, అది గ్రహించక, దాన్ని వేరే బ్రాహ్మణుడికి దానమిచ్చానని, దానివల్ల వారిద్దరి మధ్య తగాదా జరిగిందని చెప్పాడు. ఆ ఇద్దరు బ్రాహ్మణుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగిందని, ఇద్దరూ తన దగ్గరికి వచ్చారని, తనకు తన గోవు తప్ప వేరే ఏమీ అక్కరలేదని కశ్యపుడు పట్టుబట్టాడని అన్నాడు. రెండో సారి తాను దానం ఇచ్చిన బ్రాహ్మణుడు కూడా అదే ఆవు కావాలని పట్టుబట్టాడని, తనకేమీ పాలేదని చెప్పాడు.


ఆ తరువాత నృగుడికి అవసాన దశ ప్రాప్తించింది. ఆయన్ను యమభటుతీసుకుపోయి యమధర్మరాజు ముందు నిలబెట్టారు. నృగుడిని ముందు పాపకర్మఫలాన్ని అనుభవించి, ఆ తరువాత పుణ్యకర్మను అనుభవించమని చెప్పాడు యముడు. ఆ విధంగా చెప్పి తనను భూమ్మీద పడేస్తే ఊసరవెల్లి రూపం కలిగిందని, కృష్ణుడి సందర్శనం వల్ల పాపపరిహారం అయిందని నృగుడు చెప్పాడు. నృగమహారాజు చెప్పినదంతా విన్న శ్రీకృష్ణుడు అక్కడున్న యదుకుమారులకు, రాజులకు చాలా ధర్మ విషయాలను చెప్పాడు దాని ఆధారంగా. బ్రాహ్మణుల సొమ్ము పొరపాటున కూడా తినకూడదనేది దాని సారాంశం. ధర్మం తెలుసుకుని బ్రాహ్మణుల పట్ల పరమ భక్తితో మెలగమని యదువీరులకు చెప్పి, శ్రీకృష్ణుడు తన మందిరానికి వెళ్లిపోయాడు.

ఇదిలా వుండగా, ఒకనాడు బలరాముడు బంధువులందరినీ చూడాలన్న కోరికతో వ్రేపల్లెకు వెళ్లాడు. ఆయన రాకకు యశోదాదేవి, నందుడు, గోపాలు సంతోషించారు. బలరాముడు ఒక నిర్జన ప్రదేశానికి వెళ్లి గోపాలతో సంతోషంగా కాలం గడుపుతుండగా, అక్కడికి గోపకాంతవచ్చారు. బలరాముడిని చూసి వారూ సంతోషపడ్డారు. ఆయన తమ్ముడు శ్రీకృష్ణుడిని గూర్చి అడిగారు. తమనందరినీ విడిచి వెళ్లడం ఆయనకు భావ్యమేనా అని ప్రశ్నించారు. యమునానది ఇసుక తిన్నెలమీద కలిసి తిరిగిన రోజులను గుర్తు చేశారు. బలరాముడు వారిని అనునయించాడు. సరస వచనాపలికాడు. కృష్ణుడి సందేశాన్ని వారికి వినిపించాడు. రెండు నెలవ్రేపల్లెలోనే వున్నాడు. సుందరీమణులంతా తనను క్రొంటే ఆనందం పొందాడు. గోపికా రమణులతో మధువు సేవించి, కలిసి నృత్యం చేశాడు.

బలరాముడు అప్పుడు జలక్రీడ చేసి ఆనందించాలని భావించి, యమునా నదిని తన దగ్గరికి రమ్మని పిలిచాడు. యమునా నది మద్యం మత్తులో ఉన్నాడని బలరాముడి మాటనిర్లక్ష్యం చేసి, అతడి ఆజ్ఞను లెక్కచేయలేదు. ఉగ్రుడైన బలరాముడు తన నాగలి దెబ్బతో యమునా నదిని నూరు చీలికచేస్తానన్నాడు. మహా ప్రవాహంతో ఉరకవేస్తున్న యమునానదిని మూలంతో సహా వచ్చేట్లు ఒక్క లాగు లాగాడు. దానితో యమునా నది భయభ్రాంతురాలైంది. సుందరి రూపాన్ని ధరించి వేగంగా బలరాముడి దగ్గరికి వచ్చింది. తనను రక్షించమని యాదవ వీరుడిని ప్రార్థించింది. ఆయన్ను స్తుతించింది. ఆమెను పూర్వ మార్గంలో ప్రవహించమని అన్నాడు బలరాముడు. తానిక ఆమెను హింసించనని హామీ ఇచ్చాడు. ఆ తరువాత యమునా నదిలో జలక్రీడలాడారు. బలరాముడికి యమునా నది వస్త్రాలను, రత్నాభరణాలను, బంగారు హారాన్ని బహుమానంగా ఇచ్చింది. బలరాముడు నాగలితో యమునా నదిని తన వద్దకు లాగినప్పుడు ఏర్పడ్డ చీలిక ఇప్పటికీ కనిపిస్తున్నది.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)


## ప్రశాంతత



'ఇల్లు' కన్న తలుపు చిన్నది
'తలుపు' కన్న తాళం చిన్నది
'తాళం' కన్న 'తాళంచెవి' చిన్నది
ఇంటి కంట్రోల్ చిన్న 'కీ'లో ఉన్నది
మన సుదీర్ఘ జీవితాన్ని నిర్ణయించేది..
చిన్న చిన్న తెలివైన కార్యాలే సుమా !
చెట్టు కన్న కొమ్మలు చిన్నవి
కొమ్మల కన్న ఆకులు చిన్నవి
ఆకుల కన్న గింజలు చిన్నవి
బతకడం కన్న జీవించడం గొప్పది
తీసుకోవడం కన్న ఇవ్వడం గొప్పది
గింజ పగిలి చెట్టై ఎదగడమే గొప్పది !
స్నేహితులు నానా రకాలు..
ప్రతి ఏటా రాలిపోయే 'ఆకులు'
గాలి వాటానికి విరిగే 'కొమ్మలు'
కంటికి కనబడని లోతైన 'వేర్లు'
చెట్టు ఉనికికి కారణమైన 'గింజలు'
గింజల్లాంటి వాళ్లే కదా ప్రాణ మిత్రులు !
'అనుమానం' ఆనందాన్ని హరిస్తుంది
'దురాశ' దుఃఖ హేతువు అవుతుంది
'నేను' అనే గర్వం ఏకాకిని చేస్తుంది
'షరతుల'తో జీవితం ఓటమిని ఇస్తుంది
'ఈర్ష్య అసూయ' దేహాన్ని చెదలై తింటుంది
'నిష్కల్మష' హృదయం ప్రశాంతత తెస్తుంది !

మధుపాళీ
9949700037


## ఆత్మ నిగ్రహం



నాకు తెలుసు..
ధూమ పానం శ్వాస కోశాలను
ఛిద్రం చేస్తుందని!
మద్యపానం కాలేయాన్ని
కబళించి వేస్తుందని!
జూదం కొంపను కొల్లేరు చేస్తుందని!
పర స్త్రీ వ్యామోహం
కాపురంలో చిచ్చు పెడుతుందని!
ఆవేశం బీపీని హద్దులు దాటిస్తుందని!
అవినీతి అనేది నీడలా వెంటాడి
ఏదో రూపంలో శిక్షిస్తుందని!
అన్నీ తెలుసు కానీ..
ఆ క్షణం బలహీన పడతాను
నా బుద్ధితలుపు మూసుకు పోతుంది
ఆశకు బానిస నౌతాను
మోహానికి దాసోహ మౌతాను
దుర్వ్యసనాల దుష్ట కౌగిలిలో చిక్కి
విలవిల లాడతాను
కళ్ళు తెరిచి చూసేసరికి
కాల చక్రాల క్రింద నలిగి పోయి వుంటాను
జీవితంలో క్రమశిక్షణ కొరవడితే
ఆత్మ నిగ్రహం అలవడకుంటే
మనిషి బ్రతుకు అధఃపాతాళమే!!

పెరికల యేసుదాసు,
9490249099


## తేనెటీగలు లేని లోకం



ఈ మెసేజ్ తెలుగులో ఉన్నట్లు అనిపిస్తోంది
ఆకాశం నుండి మధుర లేఖలు తప్పిపోతాయి
పువ్వులు తమ రహస్య భాషను మర్చిపోతాయి
ఎవరూ వచ్చి తాకకుండా
వాటి మదిలో రంగులు ఆగిపోతాయి
చెట్లు నిశ్శబ్దంగా నిలబడతాయి
ఫలాలు లేకుండా కేవలం
ఆకులు మాత్రమే ఊపిరి తీసుకుంటాయి
పచ్చని పొలాలు చప్పుడు చేయకుండా
ఎండిపోతాయి
ఆ ఖాళీలను తాకకుండా
గాలి కూడా దాటవేస్తుంది
పక్షులు పాడకుండా
కొమ్మల మీద కూర్చొని
సంచారి దారికోసం
నింగి గుమ్మంవైపు చూస్తాయి
నదులు తమ అలల్లో ఒకప్పుడు
మధురంగా తేలిన పుప్పొడి రుచి కోల్పోతాయి
సాధారణ నీరుగా మిగిలిపోతాయి
లోకమొక పెద్ద పుస్తకంలా మిగిలిపోతుంది
పేజీల్లో వర్ణాలు లేక
కేవలం అక్షరాలు మాత్రమే
అర్థం లేకుండా ఉండిపోతాయి
తేనెటీగలు లేని జగత్తు
సహజత్వంచెదిరిపోయిన మనిషి లోపలి
రంగు !మండాది గోపీనాథ్
98850 45344

## పుస్తకాల తోటలో (78)

డా: అమ్మిన @ 77298 83223



ఎందరో చిన్నారి బాల రచయితలకు మార్గదర్శి మాత్రమే కాదు, వారి రచనలను పుస్తకాల రూపంలో ప్రచురించి ప్రోత్సాహక ఆర్థిక సాయం అందిస్తున్న అక్షర తపస్వి, నిండైన తెలుగు బాల సాహితీ సేవకి ఖమ్మం కు చెందిన వురిమళ్ళ సునంద గారు తాను సైతం అంటూ బాలల కోసం తనదైన సృజనలను పంచుతూనే ఉంటారు, అందులో భాగంగానే పంచదార చిలకలు పేరుతో విభిన్నంగా అందించిన అక్షర మాలికల బాలగేయాల సంపుటి ఒకటి, పాఠ్యపుస్తకాల సంపాదకమండలి సభ్యురాలు అయిన సునంద గారి ఆలోచనలు నిత్యం బాలబాలికలకు తెలుగు భాషా పరిజ్ఞానం అందించాలనే తపన ఉంటుంది, అందుకోసం అనేక ప్రయోగాలు చేస్తుంటారు, అందులో భాగంగానే తెలుగు అక్షరమాలిక పిల్లలకు తేలిగ్గా గుర్తుండే విధంగా ఈ గేయాలు రాసి బాలపాఠకులకు అందంగా ఆహ్లాదంగా అందించారు.

అ మొదలు ఱ అక్షరమాల వరకు గల పదాలతో అల్లిన గేయాలు తోపాటు తలకట్టు నుంచి ఔ త్వం వరకు, అలాగే అన్ని వత్తుల గేయాలు, ద్విత్వాక్షర సంయుక్తాక్షర సంశ్లేష అక్షరాల వరకు గల గేయాలను సమకాలీన అంశాలతో జత గూర్చి రాయడంలో సునంద గారి గేయ రచనా పటిమ అర్థమవుతుంది. అనుబంధంగా నేటితరం పిల్లలకు అత్యవసరంగా కావాల్సిన అంశాలను చక్కని గేయాలుగా తీర్చిదిద్ది అందించారు,

అమ్మ తనలోని ఆనందం అమ్మ పంచే ప్రేమలోని గొప్పతనం, ఎంతో ఉన్నతంగా వర్ణించారు అమ్మ గేయంలో ,, అలాగే ఆటల్లోనే అనుభూతి ఈర్షలోని నీచత్వం ఈదరగాలిలోని ప్రమాదం చెబుతూ... **ఉదయమే మనము లేవాలి/ ఉషోదయంలో ప్రకృతినీ/ ఉత్సాహంగా పరికించాలి/........** అంటూ క్రమశిక్షణ గొప్పతనం చెపుతూ దాని సాయంతోనే పేరు ప్రఖ్యాతులు పొందాలి, అనే చక్కని సందేశం అందించారు ఉదయమే.... అనే బుల్లి గేయంలో...

అలాగే ట అక్షర గేయంలో టపాకాయలు కాల్చడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పడంతో పాటు ఝ అక్షర గేయంలో... ఝకఠం, ఝషం, ఝరం, ల యొక్క అర్థాలు చెబుతూ విలువైన భాషా పరిజ్ఞానం అందించారు, డ అక్షర గేయములు పొదుపు విలువ న అక్షర గేయంలో నవ్వు విలువ చక్కగా చెప్పారు, క్ష అక్షర గేయంలో పనిని మనిషికి ఆభరణంగా అభి వర్ణిస్తూ... అక్షరాలు నేర్వడంలోని లాభం గురించి చెబుతూ ఈ భూమిపై మనం కొద్ది కాలం మాత్రమే ఉండే అతిథులం అనే నిండు నిజాన్ని చెప్పి పిల్లలకు వ్యామోహం లేని తనం పసివయసు నుంచే అలవర్చాలనే కవయిత్రి భావం బాగుంది,

ఈ గేయ మాలకు అనుబంధంగా అందించిన బాలగేయాలలో గాంధీతాత, చీమ, గడియారం, పుస్తకం, చెట్టు, వెన్నెల, పువ్వులు, గురువులు ,రెక్కలు, మొక్కలు, నీతి, ఇష్టం, అక్షరం, బాల్యం, పర్యావరణంజ అల్లరి శీర్షికలతో అందించిన ప్రతి గేయంకు చక్కని అక్షర అల్లికలతో పాటు ఎంచక్కని భాషా సొగసులు అద్దారు, **ఎంతో చక్కని మాబడి/ ఎన్నో విలువలు నేర్పు బడి/ ఎందరో బాలల పూల సింగిడి/ ఎన్నో చదువుల అమ్మ ఒడి/.....** అంటూ విద్యల నిలయం అయినా పాఠశాల విలువలు చెబుతూ దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత గురించి కూడా నేటితరం పిల్లలకు అర్థమయ్యేటట్టు అలతి అలతి పదాలతో అందమైన పదబందాలతో చక్కని గేయం అందించారు, ఇందులోని మిగతా గేయాలు కూడా ఇదే తీరు భాషా సొగసులులతో పాటు విలువల విరులు నిండి ఉన్నాయి,


**పంచదార చిలకలు (బాల గేయాలు), పేజీలు: 96. వెల:100 రూ/- ప్రతులకు: నవ చేతన పుస్తక విక్రయ కేంద్రాలు. సెల్:9494773996.**

## పురస్కారాల ప్రదానోత్సవ సభ

"భూపతి చంద్ర" స్మారక కథానికల పోటీ - 2026 పురస్కారాల ప్రదానోత్సవ సభభూపతి చంద్ర స్మారక కథానికల పోటీ - 2026 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈ నెల 19వ తేది గురువారం సాయంత్రం గం 5-00 నిలకు డా దేవులపల్లి రామానుజరావు కళామందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాదు నందు నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఎమ్.ఎల్. కాంతారావు తెలియజేశారు. బహుమతులకు ఎంపికైన రచయితలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ పోటీలో ప్రథమ బహుమతిగా రూ. 10,000/-, ద్వితీయ బహుమతిగా రూ. 8,000/-, తృతీయ బహుమతిగా రూ. 6,000/- నగదు బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులుగా అయిదుగురు రచయితలకు ఒక్కొక్కరికి రూ. 2,000/- చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ. సి.మృణాళిని కన్వీనర్, తెలుగు సలహామండలి, కేంద్ర సాహిత్య అకాడమీ, విశిష్ట అతిథిగా శ్రీ కె. శ్రీనివాస్ పూర్వ సంపాదకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక, గౌరవ అతిథిగాశ్రీ మహమ్మద్ ఖదీర్‌బాబు ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్, ఆత్మీయ అతిథిగా శ్రీ బి. నర్సింగ రావు, సినీ దర్శకులు, సాంస్కృతిక ప్రతినిధి పాల్గొంటారని, సభా నిర్వహణ శ్రీ సి.ఎస్.రాంబాబు నిర్వహిస్తారని అధ్యక్షులు ఎమ్.ఎల్. కాంతారావు అన్నారు.

"భూపతి చంద్ర" స్మారక కథానికల పోటీ - 2026
ఆనంద నిలయం, ఇం.నం. 1-5-1020/4,
బి.ఆర్.రావు నగర్, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్-500010.

## మనోహరం మార్మికం- కబీర్ కవిత్వం



బాలల ప్రపంచం అనగా బాలలే రేపటి పునాదులు. ఈ పుస్తకం పేరు చాలా బాగుంది. ఇక ముఖచిత్రం చూడగానే మన చాచా నెహ్రూ గారు పిల్లలతో సంతోషంగా నవ్వుతూ ఉన్న చిత్రము చూడగానే మధుర బాల్యం గుర్తుకు వస్తుంది. ఈ పుస్తకాన్ని ప్రచురణ చేసింది తెలంగాణ సాహిత్య అకాడమీ ఈ పుస్తకము ధర 100 రూపాయలు. ఈ పుస్తకంలో కథలు 56 ఉన్నాయి. ఇందులో మొత్తం పేజీలు 79 వరకు ఉన్నాయి. తాబేలు తెలివి అనే కథ లో తాబేలు మరియు సింహం సంభాషణ బాగుంది. మరియు కథ చాలా బాగుంది. ఈ కథలో నీతి ఏమిటంటే రాజుగారు సన్మార్గంలో నడిస్తే ప్రజలందరూ అతని మార్గాన్ని అనుసరిస్తారు . ఈ కథను రాసింది శంకర బోయిన సంజన ఏడవ తరగతి. ఈ కథకు మొదటి బహుమతి వచ్చింది. ఇక రెండో కథకు వెళ్తే చదివే మార్గము. చదువు లేకపోతే ఏమీ లేదని ఈ కథ పేరు మనకు సూచిస్తుంది. చదువుకుంటే ఏదైనా సాధిస్తామని ఈ కథ నీతి. ఈ కథ రాసింది సాత్విక తొమ్మిదో తరగతి. మరో కథ నిజాయితీ .మనము నిజాయితీగా ఉంటే ఏ పనైనా సులువుగా ఉంటుంది .నిజాయితీ మనల్ని గొప్పగా కావడానికి అడుగులు వేయిస్తుంది. ఈ కథలో నేతి ఏమిటంటే ఎవరికన్నా బంగారం దొరికితే బంగారం నేను ఉంచుకుంటాను. ఎవ్వరికీ ఇవ్వను అని అంటారు కానీ అలా కాదు ఎవరి వస్తువు వారికే ఇవ్వాలి .మనకు లేదని ఎప్పుడు బాధ పడవద్దు .

మరో కథ అడవి తల్లి. అడవి లేనిది మనకు శ్వాస లేదు. మనిషి అసలు బతకలేడు. అడవి తల్లి కథ మనకు అడవి గురించి అడవిలో ఉండే జంతువుల గురించి సూచిస్తుంది .ఇందులో నీతి ఏమిటంటే మన మధ్య ఎన్ని గొడవలు ఉన్నా ఆపద వచ్చినప్పుడు ఆదుకోవాలి అని తెలుపుతుంది.

రైతు కష్టం అనే కథలో రైతు మనకు అన్నాన్ని పెడతారు. మట్టి నుంచి అన్నము తీసే గొప్ప వ్యక్తి రైతుకు ఎన్నో కష్టాలు ఉంటాయి. మన దేశంలో అది ఎవరు పట్టించుకోరు. రైతు లేని దేశం శూన్యం అనే సందేశాన్ని తెలియజేస్తుంది. రైతు లేనిది దేశం లేదు అని సూచిస్తుంది. రైతుని ఇప్పటికైనా మనం అర్థం చేసుకొని కష్టాలు రాకుండా అతనిని ఆదుకోవాలి .

ఈ పుస్తకంలో ఎన్నో మంచి పనులు నేర్చుకునే కథలు ఉన్నాయి. వీటిని మనము చదివితే మనస్సు హాయిగా అనిపిస్తుంది. ఇందులో రెండు పిల్లల గురించి సూక్తులు ఉన్నాయి ఇందులో ఒక సూక్తి తోటలో మొగ్గలు .పిల్లలు తోటలోని మొగ్గలు వంటి వారు వారిని ఎంతో ప్రేమగా జాగ్రత్తగా పెంచాలి. ఈ సూక్తి పిల్లలను జాగ్రత్తగా పెంచాలని పెద్దలకు తెలియజేస్తుంది. బాలల కోసం బాలల ప్రపంచాన్ని అందించిన సాహిత్య అకాడమీ సంపాదకులకు కృతజ్ఞతలు...

/- బి.విశ్వతేజ 9959007914

## ఆకుపచ్చని లిపి

ఎన్నెన్నో వర్ణాలు
మరెన్నో భావప్రకటనలు
ప్రాంతానికో యాస
ప్రదేశానికో భాష
సమస్తం అన్వేషిస్తూ
ఆకుపచ్చని లిపిని మాత్రం
అస్సలు పట్టించుకోవట్లేదేమిటో....!!
విత్తనమై పుట్టి గిట్టినా
నీకోసం మట్టిని కప్పుకుని
మళ్లీ కొత్తగా పుడుతుంది
నీ చూపులు తాకగానే
పచ్చగా చిగురిస్తుంది...!!
నాలుగు నెలలు
నవ్వుతూనే వుంటుంది
పైరగాలి వీచినప్పుడల్లా
నిన్ను తాకి నీతో మాట్లాడుతోంది
ఎండకు ఎండినా... వానకు తడిసినా
నీ నవ్వులకై తను బతుకుతోంది...!!
నువ్వు నిటారుగా
నిలబడి జీవించాలనే

## రంగు పూల వాగు - బుజ్జి కథల సాగు!



తెలుగు బాల సాహిత్య చరిత్రలో పుప్పాల కృష్ణమూర్తి కలం నుండి వెలువడిన రంగు పూల వాగు ఒక అద్భుతమైన సృజన. 2025లో పాఠకుల ముందుకు వచ్చిన ఈ పుస్తకం కేవలం కథల సంపుటి మాత్రమే కాదు, నేటి బాలలకు అవసరమైన విలువలను అందించే ఒక నైతిక మార్గదర్శి. ఈ గ్రంథం రంగురంగుల పేజీలతో, కళ్లకు కట్టే చిత్రాలతో ముద్రితమై చిన్నారులను మొదటి చూపులోనే అమితంగా ఆకట్టుకుంటుంది. మొత్తం 82 పేజీల నిడివి కలిగిన ఈ పుస్తకంలో 19 ఆసక్తికరమైన కథలు కొలువుదీరాయి. రచయిత ఇందులో జంతువుల పాత్రలను ప్రధానంగా తీసుకుని మానవ స్వభావంలోని లోటుపాట్లను ఎంతో సున్నితంగా ఎండగట్టారు. ప్రకృతి పట్ల మమకారాన్ని పెంచుకోవాలని, పర్యావరణాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఈ కథలు హితవు పలుకుతున్నాయి. సామాజిక స్పృహను పెంపొందించే ఈ కథలు బాలల మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయి. ముఖ్యంగా కోతికి వచ్చిన తంటా అనే కథ అహంకారం వల్ల కలిగే నష్టాలను కళ్లకు కట్టినట్లు వివరిస్తుంది. గొలుసుతో కట్టబడి ఉన్న ఒక కుక్కను చూసి ఎగతాళి చేసిన కోతి, చివరకు అదే కుక్క వల్ల ప్రాణాపాయం నుండి తప్పుకోవడం గొప్ప పాఠం. ఎవరినీ తక్కువ అంచనా వేయకూడదనే జీవన సత్యాన్ని ఈ కథ ద్వారా రచయిత చాటిచెప్పారు. అలాగే శత్రువు చేసిన మేలు కథ పరోపకార గుణం యొక్క గొప్పదనాన్నిఅద్భుతంగా ఆవిష్కరించింది. తను చంపాలని ప్లాన్ చేసిన ఏనుగే తన ప్రాణాలను కాపాడటంతో సింహంలో వచ్చిన మార్పు పాఠకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఊహల్లో ఉండే భయాల కంటే కళ్ల ముందు కనిపించే మంచితనమే మిన్న అని ఈ కథ నిరూపిస్తుంది.

అడవిలో శత్రుత్వం అంతమై శాంతి స్థాపన జరగడం ద్వారా సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని రచయిత అందించారు. నక్క ఎత్తు - కోతి చిత్తు కథలో తెలివితేటలు, బుద్ధి బలం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎదుటివారి బలహీనతలను ఆసరాగా చేసుకుని పనులు ఎలా సాధించుకోవాలో ఈ కథ వినోదాత్మకంగా బోధిస్తుంది. గాడిద తెలివి కథ ద్వారా మన శక్తి సామర్థ్యాలను గుర్తించకపోతే అవమానాలు తప్పవని హెచ్చరిక చేశారు. తన పరిమితులను దాటి సాహసాలు చేయబోయి యజమాని దృష్టిలో గాడిద పలచన కావడం మనల్ని ఆలోచింపజేస్తుంది.

పిల్లలు తమ బాధ్యతలను గుర్తెరిగి మెలగాలని, తమ పరిధిలో ఉండాలని ఈ కథ మార్గదర్శనం చేస్తుంది. ఆకలి అనే కథలో ఆడంబరాల కంటే ఆపదలో చేసే సహాయమే గొప్పదని నిరూపించబడింది. రాజభవనం నుండి పిలుపు వచ్చినా కదలని గుర్రం, మంత్రి గడ్డి చూపించగానే పరుగెత్తడం చూస్తే మాటల కంటే చేతలే ముఖ్యమని అర్థమవుతుంది. ఆకలితో ఉన్న జీవికి కడుపు నింపడమే అసలైన భూతదయ అని రచయిత ఈ కథ ద్వారా చాటిచెప్పారు. రాజు తన హోదాను పక్కన పెట్టి మంత్రి యొక్క విజ్ఞతను అంగీకరించడం ఈ కథలో ఉన్న గొప్ప మలుపు.

పుస్తక శీర్షికకు కారణమైన రంగు పూల వాగు కథ పర్యావరణ విధ్వంసం పట్ల రచయిత ఆవేదనను ప్రతిబింబిస్తుంది. బేతవోలు ప్రాంతంలోని వీర్లదేవి చెరువు, ఆ పక్కన ప్రవహించే వాగు ఒకప్పుడు ఎలా కళకళలాడేవో రచయిత హృద్యంగా గుర్తుచేశారు. నేడు అదే వాగు ఇసుక తవ్వకాలు, రసాయన వ్యర్థాల వల్ల విషతుల్యం కావడాన్ని చూసి రచయిత తీవ్రంగా చలించిపోయారు. మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం యువతపై ఉందని ఈ కథ నొక్కి చెబుతుంది. సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన వాగులను, చెరువులను బాలలకు పరిచయం చేయడం నిజంగా ప్రశంసనీయమైన విషయం. ఈ కథా సంపుటిలో ఇవే కాకుండా నాలుగు చేపలు, పరుల కోసం, నగరంలో పింక్ వంటి ఎన్నో వైవిధ్యమైన కథలు పాఠకులను అలరిస్తాయి. ప్రతి కథలోనూ మానవ మనస్తత్వాన్ని, సమాజ పోకడలను రచయిత అద్దం పట్టినట్లుగా వివరించారు. సరళమైన, స్పష్టమైన తెలుగు పదజాలంతో సాగే ఈ రచనలు పిల్లల్లో భాషాభిమానాన్ని పెంపొందిస్తాయి. బాలల మనసుల్లో సత్ప్రవర్తన అనే బీజాలను నాటడానికి ఇటువంటి ఉత్తమ సాహిత్యం ఎంతో అవసరం. పుప్పాల కృష్ణమూర్తి కృషి బాల సాహిత్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఈ అమూల్యమైన పుస్తకం ధర కేవలం 150 రూపాయలు మాత్రమే నిర్ణయించబడింది. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ యొక్క అన్ని శాఖలలో ఈ పుస్తకం పాఠకులకు అందుబాటులో ఉంది. అలాగే పుస్తకం కావాల్సిన వారు శ్రీమతి రావూరి రమాదేవి గారిని (9652116371) నేరుగా సంప్రదించి కూడా పొందవచ్చు.

సమీక్షకులుః పైడిమర్రి రామకృష్ణ
- 92475 64699


## భావ సంవేదనల ప్రతిరూపం 'పచ్చడం'

కళింగాంధ్ర సాహిత్య విమర్శకుపిల్లా తిరుపతిరావు గారు గతంలో ఎన్నో విషయాల మీద లోతైన అవగాహనతో, చక్కటి కొలమానంతో అనేక సాహితీ సంగతులను కూలంకుషంగా చర్చిస్తూ ప్రముఖ దినపత్రికల్లో వ్యాసావెరించడం జరిగింది. వివిధ విషయాల గురించి అనేక సందర్భాలలో వెలుబుచ్చిన వారి అభిప్రాయాలకు చక్కటి పుస్తక రూపమే ఈ "పచ్చడం -- సాహితీ వ్యాసాల సంపుటి".

ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన సాహితీ విమర్శ కుఎంతోమంది తమదైన శైలిలో తమ రచనలతో, విమ-ర్శలతో ఉత్తరాంధ్ర సాహిత్యాన్ని, జనజీవనాన్ని తెగు సాహిత్యంపై తమ విశ్లేషణ, సిద్ధాంతాలను ప్రపంచానికి చాటిచెప్పారు. తద్వారా ముఖ్యంగా ప్రాచీన, ఆధునిక విమర్శనా ధోరణులను సుసంపన్నం చేశారు. అలాగే సామాజిక బాధ్యతతో సాహిత్య విశ్లేషణ చేశారు. అదే కోవలో ఉత్తరాంధ్ర నుండి గత కొంతకాలంగా మిత్రుతిరుపతిరావు సాహితీ విమర్శఅనేక పత్రికలలో ప్రచురితమై, సామాజిక మాధ్యమాల వేదికగా రావడం, అవి చదివి వారి లోతైన సాహితీశైలిని, చక్కటి అభివ్యక్తీకరణని, విషయ సంగ్రహ నైపుణ్యా లను, విమర్శనాధోరణిని చూసి అనేక సందర్భాలలో ఆశ్చర్య పోవడం అలాగేఅభినందించడం జరిగింది. వారి మాటల్లో 'పచ్చడం' అంటే దుప్పటి అని, మనం చలి నుండి ఎలాగైతే దుప్పటి ద్వారా రక్షణ పొందుతామో! అలాగే సాహిత్యం కూడా మనిషికి ఎల్లవేళలా రక్షణగా, తోడూ నీడగా, చైతన్యదీప్తిగా న్తుందని అభిలషిస్తూ ఈ చక్కటి సాహితీ పుస్తకానికి ఆ పేరు పెట్టడం ఎంతైనా ముదావహం కదూ!!

సాహిత్య ప్రక్రియలలో ఒకటైన విమర్శ నిజంగా చాలా ప్రత్యేకమైన ప్రక్రియ. ఎందుకంటే మిగతా ప్రక్రియకవుల, రచయితల సృజనాత్మక వ్యక్తీకరణపైన ఆధారపడి ఉంటాయి. కానీ విమర్శ అలా కాదు. ఆయా రచనలను తరచి చూసి, పాఠకులకు, ఆ పుస్తక రచయితకు తెరచి చూపే ప్రక్రియ. విమర్శ ఏదైనా రచనను ఆశ్రయిం చుకొని సాగుతుంది. మూలరచనలోని ముఖ్య విషయాన్ని వెలికితీయడమైనా, రచయిత అభిప్రాయాల్ని, ఆరచనల ప్రయోజకత్వాన్ని తెలియజేస్తూ, ఆ సాహి త్యం ప్రజాపక్షపాతంగా ఉన్నదా, కవి/రచయిత పక్షపాతంగా ఉన్నాదా! అని విడమరిచి చెప్పేదే విమర్శ. ఆ విధంగా 'విమర్శ' ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. బహుముఖమైన మానవ జీవితానికి సాహిత్యం ఎంత అవసరమో! విమర్శ కూడా అంతే అవసరం. ఒక సాహితీ ఉద్గ్రంథాన్ని విమర్శ చేయడం అనుకున్నంత సు కాదు. ఒకవైపు రచయిత సాహితీనాడిని జాగ్రత్తగా పట్టుకుంటూ రచనను విశ్లేషించడం, వ్యాఖ్యానించడం. అదే సమయంలో నిర్దిష్ట పద్ధతిలో మూల్యాంకనం చేయడం. అంటే ఇవి కత్తిమీద సామే. అయితే ఈ సాహితీ విమ-ర్శలే పాఠకులకు ఆ సాహిత్యంపై లోతైన అవగాహన కల్పిస్తుంది, అదే సమయంలో రచయితల లోటుపాట్లు తెలియజేస్తూ మెరుగైన నైపుణ్యాలను చూపిస్తూ, దాని యొక్క కళాత్మక వినిర్ణయిస్తుంది. చాలామంది అనుకునట్టు విమర్శ అంటే కేవలం భూతద్దం పెట్టి తప్పువెతకడం కాదు, నిశితంగా పరిశీలించి దానిలోని బలాబలా లను, నిర్మాణం, శైలి, సందర్భం మరియు దాని ప్రభావాలను వివరిస్తూ, దానిపై ఒక తార్కికమైన అభిప్రాయాన్ని ఏర్పరచడం అంటే మామూవిషయం కాదు. ఈ విషయాలన్నిటినీ తిరుపతిరావు అవపోషణ పట్టినట్టు వారి రచనలను మొదటి నుండి చదువుతున్న వారికి ఇట్టే అర్థమవుతుంది. ఎవరు అవునన్నా కాదన్నా సాహితీ లోకంలో విమర్శకులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అంతేకాదు ఆమూలాగ్రం ఒక రచనను చదివి తక్కెడలో తూచినట్టు దాని మంచిచెడులను తెలియబర్చాల్సిన ఒక విశిష్ట బాధ్యత వారిమీద ఉంది.

'పచ్చడం' పేరుమీద వెరించిన ఈ పుస్తకంలో ఆణిముత్యా ల్లాంటి ఇరవై ఐదు వ్యాసాల్లో విభిన్న అంశాలను ఏరికూర్చి అమర్చారు. ఇవన్నీ గతంలో వేరు వేరు సందర్భాలలో వేరు వేరు పత్రికల్లో ప్రచురితమైనవే. అందులో నేను రచించిన నా మొదటి పుస్తకం 'అమ్మంటే జీవననాదం' పుస్తక విమర్శ కూడా ఉండడం నాకు ఒకింత సంతోషాన్ని కల్గించింది. లోతైన సంవిధానంలో, దీటైన అక్షర సమూహంతో, ఇంపైన భావ సాహిత్యంతో, మెరుగైన పదబంధ సూచనలతో అక్షరీకరించే ఆయన కలం నుండి జారిన వాక్యశోభితమే ఈ పచ్చడం ఉత్తరాంధ్ర సాహిత్య విమర్శ అంటూ ప్రారంభించి దళిత సాహిత్యం మీద, ఆదివాసీ సాహిత్యం మీద ఇచ్చిన సమగ్ర సమాచారం ఎంతో ఉపయుక్తం. "కాలంతో నడిచిన కథ, కళింగాంధ్ర వ్యధాగానం వరాలమ్మ కథ, కళింగసీమ కవిత్వం కరవాక, శతవత్సరానిలిచే ఆదివాసీ కవిత్వం శతర, స్ఫూర్తిదాయక



కవిత్వం 1818, నీలికళ్ళ నేలలో నీలినీలి ఊసులెన్నో, జస్ట్ ఎ హౌజ్ వైఫ్ ని మాత్రమే కాదు, కాలం కత్తి మొనమీద నిలిచే కవిత్వం, ఊరు పొలమారితే ఏమౌతుంది?, రైతుకవిత్వమే చెమటపూలతోట, అనురాగానికి మారుపేరు అమ్మంటే జీవననాదం, మట్టి గూటిలో మగ్గే చెమట గింజల పంట, అరిసేతిలో పువ్వుబువ్వ ఆరగిద్దామా!" ఇలా ఈ వ్యాసాలకు పెట్టిన పేర్లే చాలా వైవిధ్యంగా ఉండి, పాఠకులలో ఒక ఉత్సాహాన్ని ప్రోదిచేసేలా, తెలుకోవాలనే ఒక ఉత్సుకత కలిగించేలా ఉండడలోనే సగం విజయం సాధించారు రచయిత పిల్లా తిరుపతిరావు. ఒక పుస్తకం గురించి తెలుకోవాలంటే ఒకసారి చదివితే సరిపోతుంది. అదే పుస్తకాన్ని విమర్శ చేయాలంటే అనేకసార్లు చదవాల్సి ఉంటుంది... అదే విమర్శను పుస్తకరూపంలోకి తేవాలంటే ఆ సాహిత్య అంశంపై ఎంతోపట్టు సాధించాలి. ఆ పట్టు సాధించడానికి ఎన్నిమార్లు చదవాలో లెక్కే లేదు. ఒక పక్క ఉపాధ్యాయుడిగా తన వృత్తిధర్మాన్ని నెరవేరుస్తూనే, ఇంకోపక్క ఈ సాహితీ వ్యాసంగానికి సమయం కేటాయించడం ఎంతైనా గొప్ప విషయమే. ఆ విషయంలో రచయిత తిరుపతిరావును ఖచ్చితంగా అభినందించవచ్చు. ఒకే పుస్తకంలో ఇలా వేరు వేరు అంశాల మీద, వేరు వేరు రచయితల రచనాశైలి గురించి సునిశితంగా చర్చించడం కూడా సాహితీ లోకానికి ఒక మంచి సందర్భం అనే చూడవచ్చు. మిగతా వారి రచనల గొప్పదనం చదవడం, వారి సాహితీశైలిని తెలుకోవడం, ఎంచుకున్న రచన యొక్క బలా, బలహీనతలను ఎత్తిచూపడం, రచయితలకు మరియు పాఠకులకు మార్గనిర్దేశం చేయడం వాటిని ఇలా గుదిగుచ్చి ఒక పుస్తక రూపంలో తేవడమనేది వర్తమాన రచయితలకు, కవులకు ఒక దిక్సూచి అని చెప్పవచ్చు. పాఠకుమరియు రచయితలలో సాహిత్యం పట్ల విజ్ఞానాన్ని, చైతన్యాన్ని పెంచడం అనేది సాధారణ విషయం కాదు. ఆ విషయంలో తిరుపతిరావు ఓపికను, సమర్థతను మెచ్చుకోకుండా ఉండలేము. నిజం చెప్పాలంటే విమర్శ ద్వారా సాహిత్యం ఒక పరిణామ క్రమంలో అభివృద్ధి చెందడానికి సహాయ పడుతుందనేది నిర్వివాదాంశం.

వేర్వేరు సిద్ధాంతామరియు దృక్పథాల నుండి సాహిత్యాన్ని అర్థం చేసుకోవడానికి వివిధ చట్రాలను అందించడం...ఆ చట్రాలలో దానిని అమర్చడం అనేది పిల్లా తిరుపతిరావుకు వెన్నతో పెట్టిన విద్య అన్న విషయం ఆయన సాహితీ వ్యాసాచదివిన లేక చదువుతున్న వారికి ఇట్టే అర్థమవుతుంది. ఒక రచయిత తను ప్రత్యేక సందర్భంలో వ్రాసిన అంశాన్ని అతడి స్థానంలో ఉండి, ఆ రచనలోని సౌందర్యాన్ని, ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడం ఒక ఎత్తు అయితే, తన వ్యక్తిగత ఇష్టాయిష్టా, పక్షపాతాలకు అతీతంగా ఆ రచనను సంపూర్ణంగా విశ్లేషించడం, దాన్ని విడమర్చి పాఠకలోకానికి చెప్పడానికి ఎంతో సహృదయత అవసరం, అది పుష్కలంగా ఉన్న మిత్రుడు పిల్లా తిరుపతిరావనే విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

తను ఎంచుకున్న సాహిత్యం సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, నైతిక విలను ఎలా ప్రతిబింబిస్తుందో విశ్లేషిస్తూనే, ఆ రచనలోని మంచి చెడులను సమతుల్యంగా, సమన్వయంతో విశ్లేషించడం ఒక ఎత్తు. స్వీయ ఆవేశాలకు లోను కాకుండా, తార్కికంగా విమర్శించడం, శాస్త్రీయ పంథా, సాహిత్య సిద్ధాంతా, లక్షణ శాస్త్ర పరిజ్ఞానంతో విమర్శించడం, కేవలం విశ్లేషణకే పరిమితం కాకుండా, సృజనాత్మకతతో కొత్త కోణాలను పరిచయం చేయడం, అదే సమయంలో భాషపై పట్టు, పదజాలం, శైలిపై ఒక చక్కటి అవగాహన కలిగుండడం తిరుపతిరావు ప్రత్యేకతగా భావిస్తూ ఈ లక్షణాలన్నీ సమృద్ధిగా ఉన్న ఆయన్ని విమర్శకుడిగానే కాకుండా భవిష్యత్తు తరాలకు ఒక మార్గదర్శకుడిగా నిలబెడతాయనడంలో ఎటువంటి సందేహాఅవసరం లేదు.

చక్కటి సమాజ నిర్మాణానికి చక్కటి సాహిత్యం రావాలి. మరి చక్కటి సాహిత్యం రావాలంటే గొప్ప లక్షణ్నా విమర్శకురావాలి అనే సత్యాన్ని అంగీకరిస్తూ పిల్లా తిరుపతిరావు లాంటి సద్విమర్శకుల అవసరం సాహితీలోకానికి ఎంతైనా ఉందని ఉదహరిస్తూ, వారు ఇంకా చక్కటి విమర్శలతో సాహితీ లోకాన తనదైన ముద్రను వేయాలని మనసారా కోరుకుందాం.

కాళంరాజు వేణుగోపాల్
8106204412

# బిజినెస్

# క్రెడిట్ కార్డ్ నిబంధనలు మారాయ్

**పాత నిబంధనల స్థానంలో రానున్న కొత్త చట్టం..**

**ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వచ్చే అవకాశం**




ఆదాయ పన్ను శాఖ ప్రతిపాదించిన 'ఆదాయ పన్ను ముసాయిదా నిబంధనలు 2026' క్రెడిట్ కార్డ్ వినియోగదారుల అలవాట్లను పూర్తిగా మార్చివేయనున్నాయి. 1962 నాటి పాత నిబంధనల స్థానంలో రానున్న ఈ కొత్త చట్టం.. పారదర్శకతను పెంచడం, పన్ను ఎగవేతను అరికట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్న ఈ ముసాయిదాలోని 5 కీలక మార్పులు ఇలా ఉన్నాయి.

**భారీ లావాదేవీలపై నిఘా:**

కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డ్ ద్వారా రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన డిజిటల్ లావాదేవీలు జరిపితే, ఆ వివరాలను బ్యాంకులు నేరుగా ఆదాయ పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. అలాగే రూ. 1 లక్ష అంతకంటే ఎక్కువ నగదు చెల్లింపులు చేసినా ఐటీ శాఖ దృష్టికి వెళ్తాయి. దీనివల్ల భారీ ఖర్చులు చేసే వారి ఆదాయ వనరులపై నిఘా పెరుగుతుంది.

**అడ్రస్ ప్రూఫ్‌గా క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్:**

కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఇదొక ఊరటనిచ్చే అంశం. దరఖాస్తుదారు పేరు, సరైన చిరునామా స్పష్టంగా ఉన్న గత మూడు నెలల క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్లను ఇకపై చెల్లుబాటు అయ్యే చిరునామా ధృవీకరణ పత్రంగా గుర్తించాలని ప్రతిపాదించారు. గ్యాస్ బిల్లులు లేదా ఇతర పత్రాలు లేని వారికి ఇది ఎంతో మేలు కానుంది.

**క్రెడిట్ కార్డ్ ద్వారా ఆదాయ పన్ను చెల్లింపు:**

ప్రస్తుతం పన్ను చెల్లింపులు నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్ కార్డులకే పరిమితమై ఉన్నాయి. అయితే కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే క్రెడిట్ కార్డ్ ద్వారా కూడా ఆదాయ పన్ను కట్టవచ్చు. ఇది పన్ను చెల్లింపుదారులకు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, బ్యాంకులు వసూలు చేసే ప్రాసెసింగ్ ఫీజులు లేదా వడ్డీ రేట్లను వినియోగదారులు ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది.

**ఆఫీస్ క్రెడిట్ కార్డుల వ్యక్తిగత వినియోగంపై పన్ను:**

కంపెనీ ఇచ్చిన క్రెడిట్ కార్డును కేవలం ఆఫీస్ పనులకే వాడితే (బిజినెస్ ట్రావెల్, క్లయింట్ మీటింగ్స్) ఎలాంటి పన్ను ఉండదు. కానీ, ఆ కార్డును వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగిస్తే, ఆ మొత్తాన్ని అదనపు ప్రయోజనం గా పరిగణించి పన్ను విధిస్తారు.

దీనికోసం యజమానులు ఖర్చుల రికార్డులను పక్కాగా నిర్వహించాల్సి ఉంటుంది.

**క్రెడిట్ కార్డ్ దరఖాస్తుకు పాన్ తప్పనిసరి:**

ఇకపై పాన్ కార్డ్ లేనిదే క్రెడిట్ కార్డ్ దరఖాస్తులను బ్యాంకులు ఆమోదించవు. ప్రతి క్రెడిట్ కార్డ్ లావాదేవీని పన్ను రికార్డులతో అనుసంధానించడానికి, మోసపూరిత వినియోగాన్ని అరికట్టడానికి ఈ నిబంధనను

## మళ్లీ షాకిస్తున్న బంగారం, వెండి ధరలు

**పెళ్లిళ్ల సీజన్‌లో బెంబేలెత్తిపోతున్న కస్టమర్లు**




గోల్డ్ లవర్స్‌కు బిగ్ షాక్. మళ్లీ బంగారం, వెండి ధరలు దూసుకుపోతున్నాయి. ఇటీవల తగ్గినట్టే తగ్గి మళ్లీ ఝలక్ ఇస్తున్నాయి. దేశ వ్యాప్తంగా పెళ్లిళ్లు, శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ సమయంలో ధరలు పెరిగిపోవడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈరోజు తులం గోల్డ్‌పై రూ. 1,910 పెరగగా.. కిలో వెండిపై రూ.5,000 పెరిగింది.

ఈరోజు తులం గోల్డ్‌పై రూ.1,910 పెరగడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,59,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,750 పెరగడంతో ం1,46,000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,430 పెరగడంతో రూ.1,19,460 దగ్గర ట్రేడ్ అవుతోంది.

ఈరోజు సిల్వర్ ధర కూడా భారీ షాకిచ్చింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై రూ.5,000 పెరగడంతో రూ.2,75, 000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి రూ.2,90,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో కూడా అదే మాదిరిగా రూ.2,75, 000 దగ్గర అమ్ముడవుతోంది.

**5 రోజుల్లో రూ.63 వేల కోట్లు**

## అనూహ్యంగా పుంజుకుని ఆశ్చర్య పరచిన స్టాక్స్



గత వారం దేశీయ స్టాక్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, అగ్రశ్రేణి కంపెనీలు మాత్రం ఇన్వెస్టర్ల సంపదను భారీగా పెంచాయి. సెన్సెక్స్, నిఫ్టీలు ఓ దశలో కుప్పకూలి, మరుసటి రోజే అనూహ్యంగా పుంజుకోవడంతో మార్కెట్ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. గత ఐదు ట్రేడింగ్ రోజుల్లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (సెన్సెక్స్) 0.22 శాతం లాభాన్ని నమోదు చేయగా.. టాప్-10 కంపెనీల్లో ఆరు సంస్థలు ఏకంగా రూ.63,478 కోట్ల సంపదను ఆర్జించాయి.

గత వారం ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించిన సంస్థల్లో లార్సెన్ ఽ టూబ్రో అగ్రస్థానంలో నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.28,523 కోట్లు పెరిగి, మొత్తం రూ.6.02 లక్షల కోట్లకు చేరింది. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ సైతం దూసుకుపోయింది. ఈ బ్యాంక్ ఇన్వెస్టర్లు సుమారు రూ.16,015 కోట్లు ఆర్జించగా, దీని మార్కెట్ క్యాప్ రూ.11.22 లక్షల కోట్లకు చేరింది. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలువ రూ.9,617 కోట్లు వృద్ధి చెంది రూ.14.03 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించింది.

**లాభాల్లో రిలయన్స్, ఎల్ఐసీ**

దేశీయ దిగ్గజ సంస్థలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ఐసీలు కూడా లాభాల బాటలోనే పయనించాయి. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.5,977 కోట్లు పెరిగి, రూ.5.52 లక్షల కోట్లకు చేరింది. అలాగే బజాజ్ ఫైనాన్స్ రూ.3,142 కోట్ల వృద్ధిని నమోదు చేసింది. ఇదే సమయంలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ విలువ స్వల్పంగా రూ.202 కోట్లు పెరిగినప్పటికీ, రూ.19.21 లక్షల కోట్లతో దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన నంబర్ 1 స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.

**నష్టపోయిన ఐటీ, టెలికాం దిగ్గజ సంస్థ ఇవే..**


ఈ 5 రోజుల్లో ఆరు కంపెనీలు లాభాల్లో దూసుకుపోగా, మరో నాలుగు దిగ్గజ సంస్థలు మాత్రం నష్టాలను చవిచూశాయి. ముఖ్యంగా టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ.15,338 కోట్లు ఆవిరైపోయింది. ఐసీఐసీఐ బ్యాంక్ రూ.14,632 కోట్ల నష్టాన్ని నమోదు చేయగా, ఐటీ రంగానికి చెందిన ఇన్ఫోసిస్ రూ.6,791 కోట్లు, టీసీఎస్ రూ.1,989 కోట్ల మేర మార్కెట్ విలువను కోల్పోయాయి.

**టాప్-10 దిగ్గజ సంస్థలు ఇవే..**

ప్రస్తుతం మార్కెట్ విలువ పరంగా దేశంలో టాప్-10 స్థానాల్లో ఉన్న కంపెనీలు ఇవే.. 1.రిలయన్స్ ఇండస్ట్రీస్, 2. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, 3. భారతీ ఎయిర్‌టెల్, 4. ఎస్‌బీఐ, 5. ఐసీఐసీఐ బ్యాంక్, 6. టీసీఎస్, 7. బజాజ్ ఫైనాన్స్, 8. ఎల్అండ్‌టీ, 9. ఎల్ఐసీ, 10. ఇన్ఫోసిస్.

## ప్రభుత్వ ఉద్యోగులకు హోలీ గిఫ్ట్

**భారీగా పెరగనున్న జీతాలు?**




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మార్చి నెల ఎంతో కీలకం కానుంది. ఎందుకంటే.. 2026 హోలీ పండగ సందర్భంగా ప్రభుత్వం డియర్‌నెస్ అలవెన్స్ పెంపుపై ప్రకటన చేసే అవకాశం ఉందని బలంగా వినిపిస్తోంది. ప్రస్తుత ద్రవ్యోల్బణ గణాంకాల ప్రకారం.. డీఏ మరో 2 శాతం మేర పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఉద్యోగుల డీఏ ప్రస్తుతం ఉన్న 58 శాతం నుండి 60 శాతానికి చేరుకుంటుంది. దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. 1999 లో సర్వీస్ లోకి వచ్చా. సాధారణంగా ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు (జనవరి, జూలై) డీఏను సవరిస్తుంది. అయితే, వీటిని ప్రకటించే సమయం పండగలపై ఆధారపడి ఉంటుంది. 2026లో హోలీ పండగ మార్చి 3 న రానుంది. గతంలో దీపావళికి ముందే డీఏ పెంపును ప్రకటించిన సంప్రదాయాన్ని కేంద్రం పాటిస్తోంది. ఈ క్రమంలోనే మార్చి మొదటి వారంలోనే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ ఈ పెంపునకు ఆమోదం తెలపవచ్చని ఉద్యోగ సంఘాలు ఆశిస్తున్నాయి.

పే కమిషన్ అమలులో ఉన్నప్పుడు బేసిక్ శాలరీ మారదు. కానీ మార్కెట్లో పెరిగే ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీవన ప్రమాణాలు దెబ్బతినకుండా ప్రభుత్వం ఈ డీఏను పెంచుతూ వస్తుంది.

ప్రస్తుతం 7వ పే కమిషన్ గడువు 2025 డిసెంబర్ 31తో ముగిసింది. 8వ పే కమిషన్ ఏర్పాటు ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. కాబట్టి కొత్త పే కమిషన్ అమలులోకి వచ్చే వరకు, ఉద్యోగుల శాలరీ పెరగడానికి ఈ డీఏ సవరణే ఏకైక మార్గం. డీఏ లెక్కలు ఎలా ఉంటాయంటే? లేబర్ బ్యూరో విడుదల చేసిన డిసెంబర్ 2025 గణాంకాల ప్రకారం, ఇండెక్స్ 148.2 వద్ద స్థిరంగా ఉంది. గత 12 నెలల సగటును పరిగణనలోకి తీసుకుంటే.. ఈసారి డీఏ 60.33 శాతం వచ్చే అవకాశం ఉంది.

ప్రభుత్వం ఎప్పుడూ రౌండ్ ఫిగర్ ను మాత్రమే తీసుకుంటుంది కాబట్టి, 60 శాతం డీఏ ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు. జీతంపై ప్రభావం ఉదాహరణకు ఒక సాధారణ గ్రూప్ డి ఉద్యోగి బేసిక్ శాలరీ రూ. 18,000 అనుకుంటే.. 58% డీఏ ఉన్నప్పుడు: రూ. 10,440 (మొత్తం జీతం రూ. 28,440) 60% డీఏ పెరిగినప్పుడు: రూ. 10,800 (మొత్తం జీతం రూ. 28,800) అంటే నెలకు రూ. 360 పెరగడమే కాకుండా, పెరిగిన డీఏ ప్రభావం హెచ్ఆర్ఏ వంటి ఇతర అలవెన్సులపై కూడా పడుతుంది.

# చిన్నారుల భవిష్యత్తుకు భరోసానిచ్చే 'పథకం'

**తక్కువ పొదుపుతో ఎక్కువ లాభాలు!-పిల్లల కోసం పోస్టాఫీస్ "సూపర్ స్కీమ్"**

**- రోజూ రూ.18 కడితే చాలు రూ.3 లక్షలొస్తాయి!**



ప్రస్తుత రోజుల్లో ఎంత సంపాదిస్తున్నామన్నది కాదు భవిష్యత్తు అవసరాల కోసం ఎంత పొదుపు చేస్తున్నామన్నదే కీలకం. ఎందుకంటే ఎవరికి ఎప్పుడు డబ్బు అవసరం పడుతుందో చెప్పలేం. ముఖ్యంగా పెళ్లై పిల్లలున్నవారు కచ్చితంగా చిన్నారుల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రతి నెలా ఎంతో కొంత పొదుపు చేయడం చాలా అవసరమంటున్నారు నిపుణులు. పిల్లలు పెరిగి పెద్దవారు అవుతున్నప్పుడు వారి చదువు, ఇతర అవసరాలకు అయ్యే ఖర్చులూ విపరీతంగా పెరుగుతాయి. దాంతో మీరు సంపాదించే డబ్బు కుటుంబ పోషణకే సరిపోయి, చిన్నారుల చదువుల కోసం అప్పులు చేసే పరిస్థితులు రావొచ్చు.

ఈ క్రమంలోనే పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలా మంది వివిధ స్కీమ్‌లో పొదుపు స్టార్ట్ చేస్తుంటారు. మీరూ చిన్నారుల కోసం ఒక మంచి పెట్టుబడి పథకం కోసం వెయిట్ చేస్తున్నారా? తక్కువ పొదుపుతో ఎక్కువ లాభాలు పొందాలనుకుంటున్నారా? అలాంటి వారికోసమే పోస్టాఫీస్ ఒక సూపర్ స్కీమ్‌ను అందిస్తోంది. ఇందులో కేవలం రోజుకు 6 రూపాయలు కడితే చాలు మెచ్యూరిటీ సమయానికి లక్ష రూపాయల వరకు రాబడిని పొందవచ్చు. ఇంతకీ, ఆ స్కీమ్ ఏంటి? అర్హతలేంటి, ఎలా చేరాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

ఇండియన్ పోస్టాఫీస్ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీమ్‌ను తీసుకొచ్చింది. అదే,"బాల్ జీవన్ బీమా పథకం".

ఇందులో పొదుపు చేయాలనుకునేవారు కనిష్ఠంగా రోజుకు రూ.6, గరిష్ఠంగా రూ.18 వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పొదుపును పిల్లల పేరు మీదనే ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ బీమా పథకంలో తల్లిదండ్రులు 5 నుంచి 20 సంవత్సరాలు ఉన్న పిల్లల పేరు మీద పొదుపు చేయవచ్చు. అయితే, ఈ పెట్టుబడి పెట్టే పేరెంట్స్ వయసు మాత్రం 45 సంవత్సరాలు మించి ఉండకూడదని గుర్తుంచుకోవాలి.

**ఆరు రూపాయలతో లక్ష బెనిఫిట్!**

'బాలా జీవన్ బీమా పథకం' కింద ఒక కుటుంబంలో గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు మాత్రమే ప్రయోజం అందుతుంది.

ఈ స్కీమ్‌లో తక్కువ మొత్తంలో పొదుపు చేయాలనుకునే వారు కేవలం రోజుకు 6 రూపాయలు కడితే చాలు.. మెచ్యూరిటీ సమయానికి కనీస హామీ కింద మొత్తం లక్ష రూపాయల వరకు రాబడి పొందవచ్చు.

అదే గరిష్ఠంగా, రోజుకు 18 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే మెచ్యూరిటీ టైమ్‌కు రూ.3 లక్షల వరకు ఆదాయాన్ని పొందవచ్చు.

ఇక ఇద్దరు పిల్లలు ఉన్నవారైతే వారి పేర్ల మీద రోజుకు రూ.36(ఒక్కొక్కరికి రూ.18) పొదుపు చేస్తే మెచ్యూరిటీ సమయానికి ఇద్దరిది కలిపి మొత్తం రూ.6 లక్షల వరకు రాబడి పొందే అవకాశం ఉంటుంది.

నెలకు 36 రూపాయలతో రూ.2 లక్షల జీవిత బీమా - ఎవరు అర్హులో తెలుసా?

**ఈ స్కీమ్‌కి సంబంధించి మరికొన్ని వివరాలు :**

ఒకవేళ పాలసీ గడువు ముగియక ముందే పాలసీదారు మరణిస్తే ఆ టైమ్‌లో ఇకపై పాలసీ ప్రీమియం కట్టాల్సిన పని లేదు.

పాలసీ గడువు కంప్లీట్ అయ్యాక పిల్లలకు పూర్తి మెచ్యూరిటీ మొత్తం అందిస్తారు.

పాలసీ ప్రీమియాన్ని పేరెంట్స్ చెల్లించాలి. అలాగే, ఈ పాలసీ మీద రుణ ప్రయోజనం ఉండదు.

ఒకవేళ ఈ స్కీమ్ నుంచి మధ్యలో వైదొలగాలనుకుంటే 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేయొచ్చు.

రూ. 1000 హామీ మొత్తం మీద ప్రతి సంవత్సరం రూ. 48 బోనస్ ఇస్తారు.

**ఎలా చేరాలంటే?**

ఈ పథకంలో మీ పిల్లల పేరు మీద ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీకు దగ్గరలోని పోస్టాఫీస్‌కు వెళ్లండి.

అక్కడ సంబంధిత అధికారులను సంప్రదించి బాల్ జీవన్ బీమా స్కీమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకోండి.

తర్వాత అప్లికేషన్ ఫామ్‌లో మీ పిల్లల గురించి పూర్తి డీటెయిల్స్ ఎంటర్ చేయాలి. అలాగే, పాలసీదారుడి(ప్రీమియం చెల్లించేవారి) వివరాలనూ అందించాల్సి ఉంటుంది.

# ఒక్క మిస్డ్‌కాల్‌తో రూ.50 లక్షల పర్సనల్ లోన్

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త స్కీమ్!- ఫిబ్రవరి 16 నుంచి అందుబాటులోకి వచ్చిన పథకం**

ఆర్థిక అవసరాలు ఎప్పుడు, ఎలా వస్తాయో ఎవరూ చెప్పలేరు. అలాంటి పరిస్థితుల్లో అత్యవసరంగా డబ్బులు కావాల్సి ఉంటుంది. అటువంటప్పుడు అందరికీ గుర్తొచ్చేవి పర్సనల్ లోన్స్. కాస్త వడ్డీ ఎక్కువైనా సరే చాలా మంది ఎమర్జెన్సీ కోసం తీసుకుంటుంటారు. అయితే, కొందరు మోసపూరిత రుణయాప్‌లను ఆశ్రయించి, ఆ తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఈ యాప్‌ల వేధింపులు తట్టుకోలేక ఎంతో మంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అందుకే గుర్తింపు పొందిన బ్యాంకుల నుంచే లోన్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు.

ఈ నేపథ్యంలోనే పర్సనల్ లోన్స్ తీసుకునే వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్ న్యూస్ చెబుతోంది. కేవలం ఒక్క మిస్డ్‌కాల్‌తో ఎటువంటి ష్యూరిటీ లేకుండా రూ.50 లక్షల వరకు లోన్ మంజూరు చేయనుందట! మరి ఈ రుణం ఎలా పొందాలి? అనే వివరాలలోకివెళితే...

పెళ్లి, వెకేషన్, ఆర్థిక అత్యవసరం, ఏదైనా ఖరీదైన వస్తువు కొనుగోలు సహా ఇతర అవసరాలు తీర్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరికొత్త పర్సనల్ లోన్ స్కీమ్ తీసుకొచ్చింది. బ్యాంకుకు వెళ్లే పనిలేకుండానే చాలా తక్కువ వడ్డీ రేటుతోనే వేగంగా లోన్ అందిస్తోంది. కేవలం ఒక్క మిస్డ్ కాల్ ఇస్తే.. బ్యాంక్ అధికారులే ఫోన్ చేసి అన్ని వివరాలూ సేకరించి చాలా వేగంగా మీకు లోన్ వచ్చేలా చేస్తారు. ఈ కొత్త పర్సనల్ లోన్ స్కీమ్ ఫిబ్రవరి 16వ తేదీ నుంచి అమలులోకి తీసుకొచ్చినట్లు వాదీ× వెల్లడించింది.

**స్కీమ్ వివరాలు :**

ఈ కొత్త స్కీమ్ ద్వారా కనీసం రూ. 1 లక్ష నుంచి గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు పర్సనల్ లోన్ పొందవచ్చు. ఈ స్కీమ్‌లో ప్రస్తుతం 10.05 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభమవుతున్నాయి. ఈ లోన్ పొందడానికి ఎటువంటి పత్రాలూ తనఖా పెట్టాల్సిన అవసరం లేదు. ష్యూరిటీ అంతకన్నా అవసరం లేదు. ప్రాసెసింగ్ ఛార్జీలు కూడా తక్కువే. ఒక లోన్ తీసుకుని ఈఎంఐ చెల్లిస్తున్నప్పటికీ ఏదైనా అత్యవసరమైతే 2వసారి కూడా లోన్ తీసుకునే వెసులుబాటు ఉంది.

ఈ రుణాన్ని 6 నెలల నుంచి 84 నెలలు (7 సంవత్సరాలు) మధ్యలో చెల్లించవచ్చు.

**లోన్ పొందడానికి ఎవరు అర్హులు:**

ఈ కొత్త లోన్ పథకం ఉద్యోగులకు వర్తిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ రంగంలో ఉన్న సిబ్బంది, రైల్వే, కార్పొరేట్ కంపెనీల్లో పనిచేసే వారు ఈ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ లోన్‌కు అప్లై చేసే వారికి ఎస్‌బీఐ శాలరీ అకౌంట్ ఉండాలి. ప్రభుత్వం ఉద్యోగులకు కనీసం ఆరు నెలల సర్వీస్ ఉండాలి. కార్పొరేట్ ఉద్యోగులకు అయితే 12 నెలల సర్వీస్ ఉండాలి.

వయసు 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలి.

ఒకవేళ 60 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ ఉద్యోగులకు అయితే క్యాస్ట్ ఆధారంగా సడలింపు ఉంటుంది. ప్రభుత్వ లేదా రక్షణ రంగ ఉద్యోగులు అయితే నెలకు రూ.20 వేలు, ప్రైవేట్ ఉద్యోగులు అయితే నెలకు రూ.25 వేల జీతం ఉండాలి.

ఈ లోన్ కు అప్లై చేసే వారు భారతీయులై ఉండాలి. అదే విధంగా మంచి క్రెడిట్ స్కోర్ ఉండాలి.

**కావాల్సిన డాక్యుమెంట్లు:**

పాన్ కార్డు. ఆరు నెలల పే స్లిప్. ఉద్యోగానికి సంబంధించిన ఐడీ కార్డు. ఆధార్ లేదా ఓటర్ కార్డ్ ఇటీవల ఐటిఆర్ లేదా ఫామ్ 16(తప్పనిసరైతే). ఆరు నెలల శాలరీ అకౌంట్‌కు సంబంధించి బ్యాంక్ స్టేట్‌మెంట్

**ప్రాసెసింగ్ ఫీజు:**

రక్షణ రంగ ఉద్యోగులకు, ప్లాటినం లేదా రోడియం శాలరీ ప్యాకేజీ ఉన్న ఉద్యోగులకు అయితే ప్రాసెసింగ్ ఫీజు ఉండదని బ్యాంక్ తెలిపింది. ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది.

మిస్డ్‌కాల్ ఇవ్వాల్సిన నెంబర్: ఎస్‌బీఐ అందిస్తోన్న పర్సనల్ లోన్ కావాలనుకునే వారు 7208933142 నంబర్‌కు ఒక్క మిస్డ్ కాల్ ఇస్తే సరిపోతుందని బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ స్పష్టం చేసింది. లేదంటే 1800 1234 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు. ఎస్ఎంఎస్ ద్వారా కూడా కావాల్సిన సమాచారం పొందొచ్చు. అందుకు 7208933145 అనే నెంబర్‌కు పర్సనల్ అని మెసేజ్ చేస్తే బ్యాంక్ సిబ్బంది మీకు తిరిగి కాల్ చేసి వివరాలు తెలుసుకుని లోన్ మంజూరు చేస్తారు.

# మైండ్‌స్పేస్ ఈకోరన్ రెండో సంవత్సరం ఘన విజయం




హైదరాబాద్ నగరంలో ఆదివారం ఉదయం ఉత్సాహభరిత వాతావరణంలో మైండ్‌స్పేస్ మధాపూర్‌లో నిర్వహించిన మైండ్‌స్పేస్ ఈకోరన్ రెండో సంచికకు నాలుగు వేల రెండువందల మందికి పైగా పరుగు వీరులు హాజరయ్యారు. వరుసగా రెండో ఏడాది నిర్వహించిన ఈ పరుగు పోటీ నగరవ్యాప్తంగా క్రీడాస్ఫూర్తిని, సామాజిక బాధ్యతను, పర్యావరణ చైతన్యాన్ని కలగలిపింది. అనుభవజ్ఞులైన పరుగుదారులు, తొలిసారి పాల్గొన్న వారు, కుటుంబాలు, సంస్థల బృందాలు కలిసి విశాలంగా పాల్గొన్నారు.

ఐదు కిలోమీటర్లు, పది కిలోమీటర్లు, ఇరవై ఒక కిలోమీటర్ల విభాగాల్లో పోటీలు నిర్వహించగా, పెద్దల నుంచి పిల్లల వరకు అన్ని వయసుల వారు పాల్గొనేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇరవై ఒక మరియు పది కిలోమీటర్ల విభాగాల్లో పదెనిమిది సంవత్సరాలు పైబడిన వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఐదు కిలోమీటర్ల విభాగంలో ఎనిమిది సంవత్సరాలు పైబడిన చిన్నారులు కూడా భాగస్వాములయ్యారు. ఇది నగరంలోని కార్యాలయాలు మరియు కాలనీల మధ్య ఐక్యతను పెంపొందించింది.

పర్యావరణ పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. మొలకెత్తే గుర్తింపు చీట్లు, సహజ పదార్థాలతో తయారైన దుస్తులు, మళ్లీ నింపుకునే నీటి కేంద్రాలు, జీవవిలీన పాత్రలు వంటి పర్యావరణహిత చర్యలను అవలంబించారు. కార్యక్రమానికి ముందుగా నిర్వహించిన ప్రదర్శనలో పర్యావరణానికి మేలు చేసే ఉత్పత్తులను ప్రదర్శించి, ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులు మరియు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు.

సేకరించిన వ్యర్థాలను పునర్వినియోగం చేసి ఉపయోగకరమైన కుర్చీలుగా తయారు చేసి, సేవా సంస్థలతో అనుబంధం ఉన్న పాఠశాల విద్యార్థులకు అందజేయనున్నారు. క్రీడ, సమాజం, పర్యావరణ బాధ్యతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ పరుగు పోటీ హైదరాబాద్‌లో సుస్థిర జీవన విధానంపై మరింత చైతన్యాన్ని పెంచుతోంది. ప్రతి సంవత్సరం మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ ఫ్రాడ్

**ఏకంగా రూ.590 కోట్లు కొట్టేసిన ఉద్యోగులు!-చండీగఢ్‌లో బ్రాంచీలో గోల్‌మాల్**

IDFC FIRST Bank

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో భారీ మోసం జరిగింది. చండీగఢ్ నగరంలోని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన ఒక బ్రాంచీలో జరిగిన ఈ గోల్‌మాల్ వ్యవహారం విలువ రూ.590 కోట్ల దాకా ఉందని తెలిసింది. ఈ బ్రాంచీకి చెందిన కొంతమంది ఉద్యోగులే ఈ మోసానికి పాల్పడ్డారని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు వెల్లడించింది. ఈ సమాచారాన్ని ఫిబ్రవరి 21న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కు తెలియజేసింది. దీనిపై పోలీసులకూ ఫిర్యాదు చేశామని తెలిపింది. తమ బ్యాంకులో ఉన్న హరియాణా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలు, ఇతర వ్యక్తులు, సంస్థల ఖాతాలలో మోసపూరిత, అనధికారిక లావాదేవీలు జరిగాయనే ప్రాథమిక సమాచారం ఉందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు పేర్కొంది. ప్రస్తుతం ఈ అన్ని ఖాతాల లావాదేవీలపై అంతర్గత సమీక్ష చేస్తున్నామని, అది పూర్తయ్యాక ఎంత మొత్తంలో ఆర్థిక మోసం జరిగింది అనేది నిర్దిష్టంగా తేలుతుందని చెప్పింది. ఖాతాల్లోని లావాదేవీల సమాచారం, ఖాతాదారులు చేసే క్లెయిమ్‌లు, రికవరీ అయ్యే నగదును కలుపుకొని ఈ ఆర్థిక మోసం విలువను నిర్ధరిస్తామని బ్యాంకు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఈ ఆర్థిక మోసం విలువ రూ.590 కోట్ల దాకా ఉంటుందనే అంచనాకు వచ్చినట్లు ఆర్‌బీఐకు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు తెలియజేసింది.

## తెలంగాణ ఫిట్‌నెస్ ఫెస్టివల్ 2026



హైదరాబాద్, : మాజీ భారత ఆర్మీ కోచ్ షఫీ సమీ నిర్వహించిన తెలంగాణ ఫిట్‌నెస్ ఫెస్టివల్ 2026, బలం, వెల్నెస్ మరియు బాడీబిల్డింగ్ ఎక్సలెన్స్ ఫిట్‌నెస్ కమ్యూనిటీని ఉత్తేజపరిచేందుకు సిద్ధంగా ఉంది. ఈ ఉత్సవం ఫిబ్రవరి 2026న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగింది, ఈ ప్రాంతమంతటా ఉన్న అథ్లెట్లు, ఫిట్‌నెస్ నిపుణులు మరియు ఔత్సాహికులను ఒకచోట చేర్చింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పోటీ బాడీబిల్డింగ్ ప్రదర్శనలు, ఫిట్‌నెస్ ప్రదర్శనలు మరియు అభివృద్ధి చెందుతున్న అథ్లెట్లకు గుర్తింపు పొందే అవకాశాలు ఉంటాయి. ఈ ఉత్సవం తెలంగాణలో పెరుగుతున్న ఫిట్‌నెస్ సంస్కృతిని బలోపేతం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ మరియు క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. మిస్టర్ ఎ వహీద్ ఖాన్ ఓవరాల్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ క్లాసిక్ ఫిజిక్ఈ కార్యక్రమానికి , తెలంగాణ మైనారిటీ కమిషన్ తారీఖ్ అన్సారీ సాహబ్ "మత్స్యకారుల సమాఖ్య" చైర్మన్ మిట్టు సాయి తదితరులు హాజరయ్యారు.

## ఏపీలో అపోలో ఫార్మసీ 1,000 స్టోర్లు




భారతదేశంలో అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయ ఫార్మసీ నెట్‌వర్క్ అయిన అపోలో ఫార్మసీ, ఆంధ్రప్రదేశ్‌లో తన 1,000వ స్టోర్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. విశాఖపట్నంలోని ఈ ల్యాండ్‌మార్క్ స్టోర్‌ను పోలీస్ కమిషనర్ ఽ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, విశాఖపట్నం, అపోలో ఫార్మసీ సిఈఓ పి జయకుమార్ మరియు అపోలో ఫార్మసీ సిఓఓ బాలమురుగన్ సమక్షంలో ప్రారంభించారు.

ఈ మైలురాయి గురించి డాక్టర్ శంఖబ్రతబాగ్చి మాట్లాడుతూ "నిజమైన మందులు మరియు వెల్నెస్ ఉత్పత్తులను పొందడం ప్రజారోగ్యానికి కీలకమైన అంశం. పౌరులకు సమర్థవంతంగా సేవలందించే స్థాయిలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను నిర్మించినందుకు అపోలో ఫార్మసీని నేను అభినందిస్తున్నాను మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయడంలో వారు విజయం సాధించాలని కోరుకుంటున్నాను." అని అన్నారు.

## పవర్, పర్సెప్షన్‌పై సైకాలజికల్ డ్రామా 'అక్యూస్డ్' ట్రైలర్ విడుదల




ముంబై, 22 ఫిబ్రవరి 2026: నెట్‌ఫ్లిక్స్ తన కొత్త సైకాలజికల్ డ్రామా చిత్రం అక్యూస్డ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రానికి దర్శకత్వం అనుభూతి కశ్యప్ వహించగా, నిర్మాణం ధర్మ ప్రొడక్షన్స్ చేసింది. కొంకోన సేన్ శర్మ మరియు ప్రతిభా రంతా ప్రధాన పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 27న విడుదల కానున్న ఈ చిత్రం, నిశ్చయాలు కూలిపోతే మరియు పర్సెప్షన్ నిజాన్ని మలచడం ప్రారంభిస్తే ఏమి జరుగుతుందో అన్వేషిస్తుంది.

ట్రైలర్ డా. గీతికా సేన్ జీవితంలోకి ఒక గంభీరమైన చూపును అందిస్తుంది. ఆమె ఒక ప్రసిద్ధి చెందిన, గౌరవనీయమైన సర్జన్ మరియు గైనకాలజిస్ట్. ఆమె పని చేసే స్థలంలో లైంగిక దుర్వినియోగ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఆమె ప్రపంచం క్రమంగా కూలిపోతుంది. పరిశీలన పెరుగుతూ, పబ్లిక్ జడ్జ్‌మెంట్ మరింత తీవ్రం కావడంతో, దాని ప్రభావం ఆమె అత్యంత వ్యక్తిగత జీవితంలోకి-డా. మీరాతో ఉన్న వివాహ బంధంలోకి-చొచ్చుకుపోతుంది.

నిశ్శబ్దమైన ఉద్రిక్తత మరియు భావోద్వేగ నియంత్రణతో కూడిన వాతావరణంలో నడిచే అక్యూస్డ్, సంచలనాత్మకతను తప్పించి, అనిశ్చితిని ఆహ్వానిస్తుంది. ఈ చిత్రం త్వరగా సమాధానాలవైపు పరుగెత్తదు; బదులుగా అసౌకర్యాన్ని నిలబెట్టుకుంటూ ప్రేక్షకులు తమ స్వంత పక్షపాతాలను ఎదుర్కొనేలా చేస్తుంది మరియు నిజం ఎంత సున్నితమైనదో ప్రశ్నిస్తుంది.

ట్రైలర్ గురించి మాట్లాడుతూ దర్శకురాలు అనుభూతి కశ్యప్ చెప్పారు, "అక్యూస్డ్ ద్వారా స్పష్టత లేని పరిస్థితుల్లో ఏమి జరుగుతుందో అన్వేషించాలని అనుకున్నాను. ట్రైలర్‌లో సినిమా మొత్తం నడిచే భావోద్వేగ నిశ్శబ్దం మరియు అసౌకర్యం ప్రతిబింబిస్తుంది. సులభమైన సమాధానాలను నిరాకరించే కథకు మద్దతు ఇచ్చినందుకు నెట్‌ఫ్లిక్స్ కు నేను కృతజ్ఞురాలిని."

# ఫార్మా ఎగుమతుల్లో రెండంకెల లక్ష్యం



గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఔషధ ఎగుమతులు 9.4 శాతం వృద్ధితో రూ.2.7 లక్షల కోట్లకు చేరుకున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2026-27 నాటికి రెండంకెల వృద్ధిని సాధించేందుకు పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపింది. ప్రస్తుతం సుమారు రూ.5.4 లక్షల కోట్ల పరిమాణంలో ఉన్న ఔషధ రంగం 2030 నాటికి రూ.11.70 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తోంది. ఉత్పత్తి పరంగా ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్న భారత్ 200కు పైగా దేశాలకు మందులు ఎగుమతి చేస్తుండగా, వాటిలో 60 శాతానికి పైగా కఠిన నియంత్రణలున్న మార్కెట్లకే వెళ్తున్నాయి. అమెరికాకు 34 శాతం, ఐరోపాకు 19 శాతం ఎగుమతులు జరుగుతున్నాయి. ప్రపంచ మార్కెట్లలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి ఎగుమతుల వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.




# రైతులకు అండగా ఏఐ



**యువతరం భారతీయత వైపు మళ్లటం అవశ్యం-డిజిటల్ అరెస్టులపై అప్రమత్తంగా ఉండండని హెచ్చరిక-**
**పరీక్ష పేతో విద్యార్ఉథలలో మనో ధైర్యం నింపింది-అవయవదానం మరో జన్మను ఇస్తుందన్నది**
**నిస్సందేహం-టీ20 వరల్డ్ కప్ లో ఆకట్టుకున్న మన భారతీయ సంతతి**
**-131వ ఎడిషన్ కార్యక్రమంలో దేశ ప్రజలతో పంచుకున్నారు ప్రధాని**

న్యూఢిల్లీః రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఏఐ సమ్మిట్ సహా పలు కీలక అంశాల గురించి తన మనసులో భావాలను తాజా 131వ ఎడిషన్ కార్యక్రమంలో దేశ ప్రజలతో పంచుకున్నారు.

అత్యాధునిక సాంకేతికత, సామాజిక స్పృహ, భారతదేశపు సాంస్కృతిక వారసత్వాన్ని మేళవిస్తూ సాగిన ఈ ప్రసంగంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్- 2026 విశేషాలను పంచుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేడు కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా, పాడి రైతులకు కూడా సహాయకారిగా నిలుస్తూ అద్భుతాలు సృష్టిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

భారతీయ తయారీ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా 'జీరో-డిఫెక్ట్' నాణ్యతతో కూడిన ఉత్పత్తులను రూపొందించాలని స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ 'మన్ కీ బాత్'లో పిలుపునిచ్చారు. సెమీకండక్టర్లు, అంతరిక్ష పరిశోధనలు, హరిత ఇంధనం తదితర రంగాల్లో యువత చూపుతున్న ప్రతిభే రాబోయే కాలంలో భారత్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా మారుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

ఇటీవలే జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సుతో ప్రధాని భారత సాంకేతిక రంగ అభివృద్ధిలో ఈ సదస్సు ఓ మేలి మలుపు అని అన్నారు. ఈ సదస్సులో తాను ప్రపంచస్థాయి టెక్ లీడర్స్, సీఈఓలను కలుసుకున్నట్టు తెలిపారు. భారత్‌లో జరుగుతున్న అనేక ఆసక్తికర సాంకేతిక అంశాల గురించి వారికి వివరించానని అన్నారు. పశు పోషణ, వ్యవసాయ రంగంలో ఏఐ సాంకేతికతను ఎలా ఉపయోగిస్తున్నదీ వివరించానని అన్నారు. ఏతో రైతులు తమ పశు సంపద, పంటలను నిరంతరం ఓ కంట కనిపెట్టుకుని ఉండగలుగుతున్నారని తెలిపారు.

భారత తయారీదార్లు,స్టార్టప్ సంస్థలు నాణ్యమైన వస్తువుల తయారీపై దృష్టిపెట్టాలని అన్నారు. వంకపెట్టడానికి వీలులేని వస్తుసేవలతో అంతర్జాతీయ స్థాయిలో గౌరవమన్ననలను పొందాలని సూచించారు. సృజనాత్మకతకు కేంద్రంగా దేశాన్ని నిలపాలని తెలిపారు. భారతీయ యువత, ఇన్నోవేటర్స్, వ్యాపారవేత్తలకు ఆ శక్తి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో ఒడిశాకు చెందిన యువ రైతు హిరోద్ పటేల్ ఉదాహరణను ప్రస్తావిస్తూ, సంప్రదాయ వ్యవసాయాన్ని విడిచిపెట్టి, నూతన దృక్పథంతో సాగు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలిచిన తీరును కొనియాడారు. అవయవ దానం ప్రాముఖ్యతను వివరిస్తూ కేరళకు చెందిన చిన్నారి ఆలిన్ షెరిన్ అబ్రహం త్యాగాన్ని ప్రధాని గుర్తుచేశారు. ఆ చిన్నారి మరణం తర్వాత ఆమె తల్లిదండ్రులు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం మరికొందరికి ప్రాణదానం చేసిందని, ఇలాంటి ఘటనలు సమాజంలో అవయవ దానంపై పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమని పేర్కొన్నారు.

**భారతీయత వైపు మళ్లాలి**

దేశం బానిసత్వ చిహ్నాల నుంచి విముక్తి పొంది తన స్వంత సాంస్కృతిక అస్తిత్వాన్ని చాటుకోవాలంటూ ప్రధాని 'పంచ ప్రాణ్' సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 23 నుంచి రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న రాజాజీ ఉత్సవాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, మన వారసత్వాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాగా డిజిటల్ యుగంలో పెరుగుతున్న మోసాల పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ హెచ్చరించారు.

కేవైసీ ప్రక్రియ విషయంలో జాగ్రత్త వహించాలని, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు. తన ప్రసంగం ముగింపులో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జె. జయలలిత జయంతిని పురస్కరించుకుని ఆమెకు ఘన నివాళులర్పించారు. జయలలిత వంటి ప్రజానేతలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు.

**చిన్నారి సారంగ త్యాగంపై భావోద్వేగం**

కేరళకు చెందిన 10 ఏళ్ల చిన్నారి సారంగ గురించి ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడారు. కేరళలోని తిరువనంతపురానికి చెందిన ఈ బాలుడు ఒక ప్రమాదంలో 'బ్రెయిన్ డెడ్' కు గురయ్యాడు. ఆ కఠిన సమయంలో కూడా సారంగ తల్లిదండ్రులు ధైర్యంగా ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని ప్రధాని కొనియాడారు. సారంగ ప్రాణాలు కాపాడలేమని తెలిసినప్పుడు, ఆ చిన్నారి తల్లిదండ్రులు తమ కొడుకు అవయవాలను దానం చేసేందుకు ముందుకు రావడం అభినందించాల్సిన విషయమన్నారు. ఆ చిన్నారి అవయవాల వల్ల నేడు ఏడుగురు వ్యక్తులు కొత్త జీవితాన్ని పొందుతున్నారని, ఈ గొప్ప త్యాగం అవయవదానం పట్ల మన సమాజంలో ఉన్న అవగాహనకు నిదర్శనంగా నిలుస్తుందని ఆశించారు. సారంగ జీవితం మనందరికీ ఒక స్ఫూర్తి అని ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు.

**భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది**

కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధనలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ భారత్ వేగంగా పురోగమిస్తున్నదని ప్రధాని మోదీ అన్నారు.

దేశ యువత తమ ఆవిష్కరణలు, సృజనాత్మకతతో భారత్ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా మరింత ఎత్తుకు తీసుకెళ్లగల శక్తి కలిగి ఉందని ప్రశంసించారు. ఈ సదస్సు ద్వారా వివిధ దేశాల నాయకులు, టెక్నాలజీ దిగ్గజాలకు భారత యువత ప్రతిభ, నూతన ఆలోచనలను ప్రత్యక్షంగా పరిచయం చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు.

అలాగే, ప్రపంచ స్థాయి ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తులు, సేవలను అభివృద్ధి చేయాలని దేశంలోని తయారీదారులు, స్టార్టప్‌లకు సూచించారు.

**డిజిటల్ అరెస్ట్:**

దేశంలో డిజిటల్ అరెస్ట్ కేసులపై ప్రధాని మోదీ స్పందించారు. దేశంలో డిజిటల్ నేరాలు, సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని మోదీ అలర్ట్ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీనియర్ సిటిజన్లను ఎక్కువగా సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారనీ..

పెద్దలను కాపాడుకోవాలని మోదీ పిలుపిచ్చారు. ఎవరైనా కాల్ చేసి, కేవైసీ అడిగితే వివరాలు చెప్పొద్దని మోదీ సూచించారు. ఎవరికీ ఓటీపీ, కేవైసీ లాంటివి ఫోన్లలో చెప్పొద్దని మోదీ అలర్ట్ చేశారు. పాస్‌వర్డ్ కూడా తరచూ మార్చుకోవాలని చెప్పారు. డిజిటల్ వేదికల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అంశాలపై అవగాహన పెరుగుతున్నా ఆన్‌లైన్ మోసాలు ఎక్కువవుతున్న వైనంపై ప్రజలను అప్రమత్తం చేశారు. కేవైసీ నిబంధనలు, ఇతర డిజిటల్ అంశాల గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు.

**జయలలితకు నివాళులు**

ఫిబ్రవరి 24న జయలలిత జయంతి ఉందని గుర్తు చేసిన ప్రధాని మోదీ.. తమిళనాడు ప్రజల కోసం ఆమె ఎంతో చేశారన్న మోదీ.. మహిళా శక్తికి ఆమె ఉదాహరణగా నిలిచారన్నారు. తల్లులు, కూతుర్లు, సోదరుల కోసం ఆమె ఎంతో చేశారన్న ప్రధాని మోదీ.. ఆమెను తాను కలిసినప్పుడు మాట్లాడిన విషయాలు ఇప్పటికీ తనకు తాజాగానే ఉన్నాయన్నారు. ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానంటూ.. తమిళంలో మోదీ మాట్లాడారు. ఆమె తన జీవితాన్ని ప్రజాక్షేమానికి అంకితం చేశారని అన్నారు. తమిళనాడు ప్రజల మనసుల్లో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయారని కీర్తించారు.

**మనోధైర్యాన్ని పెంచే పరీక్షా పే**

పిల్లలకు ఇప్పుడు పరీక్షల కాలం నడుస్తోందన్న మోదీ.. తాను ఇటీవలే పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలు.. ఎగ్జామ్ వారియర్స్ అన్న మోదీ.. భయం లేకుండా పరీక్షలకు రెడీ అవ్వాలన్నారు. చిన్న చిన్న భయాలు ఉన్నా.. అవి అందరిలోనూ ఉంటాయనీ.. చదివేటప్పుడు పూర్తి మనసుతో చదివి.. లోతుగా మనసులో గుర్తుంచుకోవాలని మోదీ సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడటం ద్వారా.. ధైర్యం పెరుగుతుందన్నారు.

**కుంభమేళా ఓ సనాతన స్పృహ**

గతేడాది జరిగిన మహాకుంభమేళా దృశ్యాలను గుర్తుచేసుకుంటూ.. భారతదేశం తన వారసత్వాన్ని తిరిగి గుర్తించే క్రమంలో చరిత్ర మరో మలుపు తిరిగిందని, కేరళలో ఎటువంటి ఆర్భాటం లేకుండా కుంభమేళా నిర్వహించడాన్ని ఆయన ప్రశంసించారు. ఇది భారతీయ సనాతన చేతనకు నిదర్శనమని పేర్కొన్నారు.

రాజాజీ ఉత్సవం

ఫిబ్రవరి 23న రాష్ట్రపతి భవన్‌లో రాజాజీ ఉత్సవం నిర్వహించనున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు ఆరు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనను సందర్శించాలని ఆయన కోరారు.

**టీ20 ప్రపంచ కప్‌పై:**

ఆటలు ఎప్పటికీ ఆటలే. ఇప్పుడు టీ20 ప్రపంచకప్ జరుగుతోంది. మ్యాచ్ చూస్తున్నప్పుడు మన కళ్లు.. కొంతమంది ఆటగాళ్లపై పడుతుంది. వాళ్ల జర్సీ వేరే దేశంది ఉంటుంది. కానీ వాళ్లు మన దేశం తరపున ఆడుతారు. వేరే దేశం తరపున మన వాళ్లు కూడా ఆడతారు. వాళ్లను చూసినప్పుడు మన మనస్సు ఆనందం వ్యక్తం చేస్తుంది. కెనడా జట్టు తరపున మన వాళ్లు ఆడుతున్నారు. వారు మనసులో.. ఆ దేశం తరపున ఆడినా.. మన వాళ్లు కావడంతో మనకు ఆనందం కలుగుతుంది. వాళ్ల వల్ల మన దేశ గౌరవం పెరుగుతుంది.

విదేశీ క్రికెట్ జట్లలో భారత సంతతి క్రీడాకారుల గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను చూస్తున్నప్పుడు అనేక మంది భారతీయ క్రికెటర్లు కనిపించారని గుర్తు చేశారు. మ్యాచ్ సందర్భంగా ఓ ప్లేయర్ ధరించిన జెర్సీ ఏ ఇతర దేశానికి సంబంధించినప్పటికీ పేరు మాత్రం మన దేశానికి చెందినవాడనే విషయం ఇట్టే తెలిసిపోతుందని అన్నారు.

ఓ సగటు భారతీయుడికి ఇది ఎంగానో సంతోషాన్ని ఇస్తుందని వ్యాఖ్యానించారు.

ఆ ఆటగాడు భారతీయ మూలాలను కలిగి ఉండటం, అతని కుటుంబం ప్రపంచం నలుమూలలా స్థిరపడిందనడానికి ఈ టోర్నమెంట్ ఓ నిదర్శనమని మోదీ అన్నారు. తాను స్థిరపడిన దేశం తరపున ఆ ప్లేయర్ మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు ఆనంద పడతామని చెప్పారు. భారత సంతతి క్రీడాకారులు తమ 'కర్మభూమి' అభివృద్ధికి తోడ్పడుతూనే తాము స్థిరపడిన ఆ దేశ జెర్సీని ధరించి పూర్తి అంకితభావంతో మైదానంలోకి అడుగుపెడతారని ఆయన ప్రశంసించారు.

కెనడా క్రికెట్ జట్టులో అత్యధికంగా భారత సంతతి ఆటగాళ్లు ఉన్నారని మోదీ అన్నారు. ఆ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బాజ్వా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌లో జన్మించగా, నవనీత్ ధలివాల్ చండీగఢ్‌కు చెందినవారు. హర్ష్ థాకర్, శ్రేయాస్ మొవ్వా వంటి అనేక మంది ఆటగాళ్లు కెనడా, భారత్.. రెండింటికీ గర్వకారణంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అమెరికా క్రికెట్ జట్టులోనూ భారతీయ మూలాలు ఉన్న చాలా మంది ఆటగాళ్లు ఉన్నారని చెప్పారు.

# ఇప్పటికే నగ్నంగా ఉన్న కాంగ్రెస్

**ఇంకా చొక్కాలు విప్పడం దేనికి..-ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ నిరసనపై ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు..-**
**శతాబ్ది నమో భారత్ మెట్రో రైలు ప్రారంభంప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**
**-దేశంలోనే ఇది హై స్పీడ్ రైలు ఇదిగంటకు 160 కి.మీ.ల వేగంతో పరుగులు**



మీరట్ : ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సంచలనంగా మారింది. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి నిరసనలు చేయడాన్ని కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ వంటి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆదివారం మీరట్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. "కాంగ్రెస్ నాయకులు మోడీని ద్వేషిస్తారు, వారు నా సమాధిని తవ్వాలని కోరుకుంటారు. వారు నా తల్లిని అవమానించడానికి కూడా వెనుకాడరు" అని అన్నారు.

'ఏఐ గ్లోబల్ సమ్మిట్ బిజేపీ కార్యక్రమం కాదని, ఆ సమయంలో ఏ బిజేపీ నాయకుడూ హాజరు కాలేదని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. ఇది జాతీయ కార్యక్రమం, దేశం కోసం ఉద్దేశించిన కార్యక్రమం" అని అన్నారు. భారతదేశ సాంకేతిక ఆశయాలను ప్రదర్శించడానికి ఉద్దేశించిన కార్యక్రమ మర్యాదను ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. ఈ నిరసన కాంగ్రెస్ పార్టీ "అవినీతి రాజకీయ సంస్కృతి"ని ప్రతిబింబిస్తుందని, దేశవ్యాప్తంగా ప్రజలు ఈ సంఘటనను ఖండిస్తున్నారని ప్రధానమంత్రి ఆరోపించారు.

కాంగ్రెస్ దర్టీ, నగ్న రాజకీయాల కోసం ప్రపంచ కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారని, ఇది ఆ పార్టీ సైద్ధాంతికంగా ఎంత దివాళా తీసిందని, దరిద్రమైందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు ఇప్పటికే నగ్నంగా ఉన్నారని ఇప్పటికే దేశం మొత్తానికి తెలుసు, మరీ మీ బట్టలు విప్పాల్సిన అవసరం ఏందుకు కలిగింది.?అని అడిగారు. భారతదేశ విజయాన్ని చూడలేని రాజకీయ పార్టీలు దేశంలో ఉన్నాయని, కాంగ్రెస్ తన సొంతదేశాన్ని కించపరడంలో బిజీగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతకు ముందు ప్రధానమంత్రి మోదీ మీరట్ మెట్రోను జెం పరుగడా ఊపి ప్రారంభించారు. భారతదేశంలో మొట్టమొదటి నమో భారత్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ను ప్రారంభించారు. దీని ద్వారా 82 కి.మీ.ల పూర్తి ఢిల్లీ-మీరట్ కారిడార్‌ను జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌లో జరిగింది, ఆ తర్వాత ప్రధానమంత్రి మీరట్ సౌత్‌కు మెట్రో ప్రయాణం చేశారు.



కొత్త అధ్యాయంఈ మెట్రో ప్రాజెక్ట్ ఢిల్లీ -మీరట్ కారిడార్ 82.15 కి.మీ. విస్తరించి, ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్‌ను మీరట్‌లోని మోడీపురంతో కలుపుతుంది. ఇది భారతదేశంలో మొట్టమొదటి రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్. సాంప్రదాయ మెట్రో వ్యవస్థల కంటే వేగంగా విస్తృత ప్రాంతంలోని ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడానికి రూపొందించిన సెమీ-హై స్పీడ్ రైలు కొత్త అధ్యాయం కానుంది. నమో భారత్ రైళ్లు 160 కి.మీ.ల వేగంతో వెళ్లగలవు. సగటు వేగం గంటకు 90 కి.మీ.ల వరకు ఉంటుంది.

ఈ కారిడార్‌లో ఆనంద్ విహార్, ఘజియాబాద్, సాహిబాబాద్, మోడీనగర్, మురాద్‌నగర్, శతాబ్ది నగర్, మీరట్ సౌత్, మోడీపురం, బేగంపుల్ వంటి ప్రధాన స్టాప్‌లతో సహా 16 స్టేషన్లు ఉన్నాయి.

రద్దీని తగ్గించడానికి..రోడ్డు రద్దీని తగ్గించడం, ప్రాంతీయ ఆర్థిక ఏకీకరణను ప్రోత్సహించడం =ఌా లక్ష్యం. మీరట్ మెట్రో మీరట్ సౌత్, మోడీపురం డిపో మధ్య 23 కి.మీ.ల దూరం నడుస్తుంది. ఇది 135 కి.మీ.ల గరిష్ట వేగంతో 120 కి.మీ.ల గరిష్ట కార్యాచరణ వేగంతో ప్రయాణించేలా రూపొందించారు. ఇది భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా మారింది. ఈ మెట్రోల 2ఐ2 సీటింగ్, ఓవర్ హెడ్ లగేజ్ ర్యాక్లు, మొబైల్, ల్యాప్‌టాప్ ఛార్జింగ్ సాకెట్లు, జఖుఎ నిఘా, అగ్ని ప్రమాద గుర్తింపు వ్యవస్థలు ఇందులో ఉంటాయి. మహిళల కోసం ప్రత్యేక కోచ్ ఏర్పాటు చేశారు.



# ఈయూ సైనిక దళాలపై 'ఉగ్రవాద' గ్రూపులు

**ఇరాన్ సంచలన నిర్ణయం-నౌకాదళం, వాయుసేనలను ఉగ్రవాద సంస్థలే**
**ఇరాన్ ఐఆర్‌జీసీ టెర్రరిస్టు గ్రూపుగా గుర్తించిన ఈయూ**



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశ సైనిక విభాగమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు అదే రీతిలో బదులిచ్చింది. ఈయూ సభ్య దేశాలకు చెందిన నౌకాదళం, వాయుసేనలను ఉగ్రవాద సంస్థలుగా ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా ఈయూ వ్యవహరిస్తోందని మండిపడింది. ఈయూ సభ్య దేశాలు తమ సైనిక దళమైన ఐఆర్‌జీసీని ఉగ్రవాద జాబితాలో చేర్చడాన్ని చట్టవిరుద్ధమైనదిగా, ద్వంద్వ ప్రమాణాలతో కూడినది అని ఇరాన్ అభివర్ణించింది.

2019లో అమెరికాకు వ్యతిరేకంగా ఇరాన్ చేసిన 'ఆర్టికల్ 7' చట్టాన్ని ఇప్పుడు ఈయూపై ప్రయోగించింది. ఐఆర్‌జీసీని ఉగ్రవాద సంస్థగా పరిగణించే ఏ దేశానికైనా లేదా కూటమికైనా ఇరాన్ దృష్టిలో అదే హోదా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో తలెత్తే పరిణామాలకు యూరోపియన్ యూనియన్, దాని సభ్య దేశాలే బాధ్యత వహించాలని స్పష్టం చేసింది. 1979 ఇస్లామిక్ విప్లవ రక్షణ కోసం ఏర్పడిన ఐఆర్‌జీసీ ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. దీనిని ఐసిస్, అల్-ఖైదాతో పోల్చడాన్ని ఇరాన్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఒక దేశపు అధికారిక సైనిక విభాగాన్ని 'ఉగ్రవాదులు'గా ప్రకటించడం అనేది ఆ దేశ సార్వభౌమాధికారాన్ని అవమానించడమేనని ఇరాన్ పేర్కొంది. అధికారిక ప్రభుత్వ సంస్థలపై ఇలాంటి ముద్ర వేయడం అంతర్జాతీయ సంబంధాల్లో ఒక ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని హెచ్చరించింది.

ఐఆర్‌జీసీ అనేది కేవలం సైన్యం మాత్రమే కాదని, మధ్యప్రాచ్యంలో ఐసిస్ వంటి ఉగ్రవాద సంస్థలను అణచివేయడంలో కీలక పాత్ర పోషించిన విభాగమని ఇరాన్ తన ప్రకటనలో సమర్థించుకుంది. అటువంటి సంస్థపై ఉగ్రవాద ముద్ర వేయడం వల్ల ప్రాంతీయ భద్రత దెబ్బతింటుందని పేర్కొంది. ఈ నిర్ణయం అమెరికా, ఇజ్రాయెల్ వంటి శక్తుల ఒత్తిడి మేరకు తీసుకున్న 'రాజకీయ ప్రేరేపిత' నిర్ణయంగా ఇరాన్ భావిస్తోంది.

ఇదిలా ఉండగా, ఇప్పుడు ఈయూ నౌకాదళాలను ఇరాన్ ఉగ్రవాదులుగా ప్రకటించిన నేపథ్యంలో, 'హోర్ముజ్ జలసంధి'లో ప్రయాణించే ఐరోపా దేశాల వాణిజ్య, యుద్ధ నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకునే ప్రమాదం ఉంది. ఇది గల్ఫ్ ప్రాంతంలో నౌకాయాన భద్రతను ప్రమాదంలో పడేస్తుంది. అంతర్జాతీయ చమురు ధరలు అమాంతం పెరగడానికి కారణం కావచ్చు.

**15రోజుల గడువిచ్చిన ట్రంప్**

మరోవైపు, అణు ఒప్పందంపై ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే గడువు విధించారు. 15 రోజుల్లో ఇరాన్ అణు ఒప్పందం విషయంలో అమెరికాతో చర్చలకు రావాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టించడాన్ని ఇకపై ఎంతమాత్రం సహించబోమని ఆయన పునరుద్ఘాటించారు.

పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, అమెరికా ఇప్పటికే పశ్చిమ ఆసియాలో భారీగా నౌకాదళ, వాయుసేనలను మోహరించింది. 2003 ఇరాక్ యుద్ధం తర్వాత ఈ స్థాయిలో సైనిక తరలింపు జరగడం ఇదే మొదటిసారి అని నివేదికలు తెలుపుతున్నాయి. ఈ వారాంతంలోనే ఇరాన్‌పై సైనిక దాడులు చేసేందుకు అమెరికా సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని, అయితే అధ్యక్షుడు ట్రంప్ తుది నిర్ణయం కోసం వేచి చూస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇరాన్ తన యురేనియం శుద్ధిని పెంచడంపై ఇజ్రాయెల్ మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇదిలా ఉండగా, ఇరాన్ అణుబాంబును తయారు చేస్తే అది తమ ఉనికికే ముప్పు అని ఇజ్రాయెల్ భావిస్తోంది. అందుకే, అమెరికా తీసుకునే ఏ సైనిక చర్యకైనా ఇజ్రాయెల్, ఇతర అరబ్ మిత్రదేశాల మద్దతు ఉండే అవకాశం ఉంది.

# సుసాన్ రైస్‌ను తొలగించండి

**లేదంటే "భారీ పరిణామాలను" ఎదుర్కుంటారు!**
**నెట్‌ఫ్లిక్స్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హుకుం**




వాషింగ్టన్ : రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్, నెట్‌ఫ్లిక్స్ బోర్డ్ మెంబర్ సుసాన్ రైస్ మధ్య నెలకొన్న మాటల యుద్ధం ఇప్పుడు అమెరికా ంా జ కీ య ా ల్లో చర్చనీయాంశంగా మారింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రముఖ స్ట్రీమింగ్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌పై విమర్శల దాడికి దిగారు. ఆ సంస్థ బోర్డ్ మెంబర్ సుసాన్ రైస్‌ను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో భారీ పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఇదివరకు బరాక్ ఒబామా వద్ద జాతీయ భద్రతా సలహాదారుగా, జో బైడెన్ ప్రభుత్వంలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించిన సుసాన్ రైస్.. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డిమాండ్లకు లొంగిపోయి, ఆయనకు విధేయత ప్రకటించిన కార్పొరేట్ సంస్థలు, వార్తా సంస్థలు, లా ఫామ్‌లు ఇప్పుడు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయని ఆమె అన్నారు. అంతేకాకుండా.. ఒకవేళ డెమొక్రాట్లు తిరిగి అధికారంలోకి వస్తే, ట్రంప్‌కు మద్దతుగా నిలిచిన సంస్థలు ఖచ్చితంగా జవాబుదారీతనాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. డెమొక్రాట్లు పాత పద్ధతుల్లోనే వెళ్తారని భావిస్తే అది పొరపాటే అని ఆమె హెచ్చరించారు.

సుసాన్ రైస్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ట్రంప్, ఆమెను నెట్‌ఫ్లిక్స్ బోర్డు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయన పేర్కొన్న 'పరిణామాలు' ఏమిటన్నది స్పష్టంగా వెల్లడించలేదు. కానీ గతంలోనూ తనకు నచ్చని కంటెంట్ ను ప్రసారం చేసే నెట్‌వర్క్ లను ట్రంప్ విమర్శిస్తూనే ఉన్నారు. మరోవైపు ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ఛైర్మన్ బ్రెండన్ కార్ కూడా గతంలో కొన్ని నెట్‌వర్క్‌ల బ్రాడ్‌కాస్ట్ లైసెన్స్ లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

# స్వామి అవిముక్తేశ్వరానందపై పోక్సో కేసు

**పోక్సో కోర్టు ఆదేశాలతో ఎఫ్ ఐఆర్ నమోదు!**



లక్నోః ఉత్తర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ వర్సెస్ జ్యోతిష్యపీఠం శ ం క ా చ ా ర్య అవిముక్తేశ్వరానంద వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ప్ర య ా గ్ ర ా జ్ లో అవిముక్తేశ్వరానందపై లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. పోక్సో కోర్టు ఆదేశాల మేరకు ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. శిష్యులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు అవిముక్తేశ్వరానందపై ఆరోపణలు వచ్చాయి. అశుతోష్ బ్రహ్మాచారి ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. అవిముక్తేశ్వరానంద శిష్యుడు ముకుందానంద గిరిపై కూడా లైంగిక వేధింపుల కేసు నమోదయ్యింది.

**ఆరోపణల్లో నిజం లేదన్న అవిముక్తేశ్వరానంద**

ప్రయాగ్‌రాజ్ పోక్సో కోర్టు ఆదేశాలతో అవిముక్తేశ్వరానంద కష్టాలు మరింత పెరిగాయి. తన ఆశ్రమంలో మైనర్లపై అవిముక్తేశ్వరానంద లైంగిక దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను అవిముక్తేశ్వరానంద తీవ్రంగా ఖండించారు. తనపై కేసు పెట్టిన వ్యక్తికి నేరచరిత్ర ఉందన్నారు. న్యాయవ్యవస్థపై గౌరవం ఉందని అవిముక్తేశ్వరానంద అన్నారు. "అశుతోష్ అనే వ్యక్తి హిస్టరీ షీటర్. యూపీ లోని షామ్లీ జిల్లాలో అతడిపై రౌడీషీట్ ఉంది. ఎంతోమందిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. తప్పుడు కేసులు పెట్టడం.. డబ్బులు వసూలు చేయడమే అతడి వృత్తి. ఇలాంటి వ్యక్తులను రామభద్రాచార్య తన శిష్యుడిగా ప్రకటించారు. శంకరాచార్యపై తప్పుడు ఆరోపణలు చేయించారు. తనను తాను జగద్గురు అని చెప్పుకున్న వ్యక్తి శిష్యుడితో కేసు వేయించారు. దీని అర్థం ఏంటంటే సనాతన ధర్మానికి ఇతర మతాల నుంచి కాదు.. హిందూ మతం లోని కొంతమంది నుంచే ప్రమాదం పొంచి ఉంది" అవిముక్తేశ్వరానంద పేర్కొన్నారు.

**నేరాలపై సాక్ష్యాలు ఉన్నాయిన అశుతోష్**

మరోవైపు అవిముక్తేశ్వరానంద నేరాలపై సాక్ష్యాలను తాను కోర్టుకు ఇచ్చినట్టు చెప్పారు అశుతోష్. దీనిపై కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తారని అన్నారు."చిన్నారులపై అవిముక్తేశ్వరానంద అకృత్యాలు చేశాడు. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆయన శిష్యుడు ముకుందానందకు ఈ నేరాల్లో భాగస్వామ్యం ఉంది. చిన్నారులు గురువు వేధింపులకు బలయ్యారు. ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. నేను ఇచ్చిన సీడీలు , పెన్‌డ్రైవ్ సాక్ష్యాలపై దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించింది." అశుతోష్ తెలిపారు. ఇక, కోర్టు ఆదేశం మేరకు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది.

# తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ జాబితా

**- 1.70కోట్ల మంది ఓటర్ల తొలగించినట్టు ఈసీ ప్రకటన**




న్యూఢిల్లీః ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1.70 కోట్లకుపైగా ఓటర్లను ఈసీ తొలగించింది. గతేడాది అక్టోబరులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి మునుపు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 21.45 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ప్రచురించిన తుది ఓటరు జాబితాలో ఓటర్ల సంఖ్య 19.75 కోట్లకు తగ్గింది. అంటే ఓటర్ల సంఖ్యలో 7.93శాతం తగ్గుదల నమోదైంది.

గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, గోవా, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్‌కు చెందిన తుది ఓటరు జాబితాలను ఈసీ గతవారం విడుదల చేసింది. వాటిని విశ్లేషించగా ఈ గణాంకాలు బయటపడ్డాయి. ఓటరు జాబితాల నుంచి అనర్హులను తొలగించాలన్న లక్ష్యంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఈసీ శ్రీకారం చుట్టింది. తొలుత బిహార్‌లో ఈ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోంది.

**గుజరాత్లో అత్యధికం- కేరళలో అత్యల్పం**

ఇక అత్యధిక తగ్గుదల గుజరాత్ రాష్ట్రంలో ఉంది. ఓటర్ల జాబితాలో నుంచి 68.12 లక్షల పేర్లు తొలగించారు. దీంతో అక్కడ ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.40 కోట్లకు చేరుకుంది. అంటే 13.4 శాతం తగ్గింది.మధ్యప్రదేశ్లో ఓటర్ల జాబితా నుంచి 34.35 లక్షల పేర్లు తొలగించారు. ఆ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 5.74 కోట్ల నుంచి 5.39 కోట్లకు చేరింది. అంటే 5.96శాతం తగ్గుదల నమోదైంది.రాజస్థాన్లో 31.36 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 5.46 కోట్ల నుంచి 5.15 కోట్లకు చేరింది. అంటే 5.74శాతం తగ్గుదల నమోదైంది.ఛత్తీస్‌గఢ్లో ఓటర్ల జాబితా నుంచి 24.99 లక్షల పేర్లను తొలగించారు. ఓటర్ల సంఖ్య 2.12 కోట్ల నుంచి 1.87 కోట్లకు చేరుకుంది. 11.77 శాతం తగ్గుదల నమోదైంది.కేరలో అత్యల్పంగా పేర్లను తొలగించారు. ఓటర్ల జాబితా నుంచి 8.97 లక్షల పేర్లు తొలగించారు. 3.22 శాతం తగ్గుదల నమోదై ఓటర్ల సంఖ్య 2.78 కోట్ల నుంచి 2.69 కోట్లకు చేరింది.గోవాలో 1.27 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. అంటే 10.7శాతం తగ్గుదల నమోదైంది.

**కేంద్రపాలిత ప్రాంతాలు**


అండమాన్ అండ్ నికోబార్లో అత్యధిక శాతం తగ్గుదల నమోదైంది. 52,364 పేర్లు తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3.10 లక్షల నుంచి 2.58 లక్షలకు చేరుకుంది. అంటే 16.87 శాతం ఓటర్లు తగ్గారు.పుదుచ్చేరిలో 77,367 ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో 7.5శాతం ఓటర్లు తగ్గారు.

లక్షద్వీప్లో కేవలం 206 పేర్లను మాత్రమే తొలగించారు. అంటే 0.36శాతం ఓటర్లు తగ్గారు.ఇప్పటి వరకు 2.16 కోట్ల ఓటర్లు తొలగింపు

అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్లో ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత విడుదల చేసిన గణాంకాలను కూడా కలుపుకుంటే మొత్తం తొలగింపుల సంఖ్య 2.16 కోట్లకు చేరాయి. అంటే 7.37 శాతం మంది ఓటర్ల పేర్లు తొలగించారు. బిహార్లో 2025 జూన్లో 7.89 కోట్ల ఓటర్లు ఉన్నారు. సెప్టెంబర్ 2025లో 7.43 కోట్లకు తగ్గుదల

**ఇంకా విడుదల కావాల్సిన రాష్ట్రాలు**

తమిళనాడు, బంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ఓటర్ల జాబితా ఇంకా పూర్తిగా విడుదల కాలేదు. తమిళనాడు తుది జాబితా సోమవారం విడుదల కానుంది. బంగాల్లో దశలవారీగా విడుదల అవుతుంది. ఉత్తరప్రదేశ్ ఏప్రిల్ 6న తన జాబితాను విడుదల చేస్తారు.




# 2030 నాటికి ప్రతిరైతుకూ చేరువవుతాం

● ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక, ఆరోగ్యకర దిగుబడులు ● రైతులకు ఏటా నికర ఆదాయం పెరుగుతుంది ● ఆర్గానిక్ సేద్యంతో దిగుబడి సరిగా రాదనేది అపోహ మాత్రమే ● ఆర్గానిక్ మేళా సందర్భంగా రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ ● సైన్స్ బిహైండ్ ఆర్గానిక్ నేచురల్ ఫార్మింగ్‌ను పీపీటీతో సహా వివరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా 2030 నాటికి రాష్ట్రంలోని ప్రతిరైతుకూ ప్రకృతి వ్యవసాయాన్ని చేరువ చేస్తామని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ తెలిపారు. ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఎన్‌టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం-2026 జరిగింది. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయకుమార్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రకృతి వ్యవసాయం వెనుక శాస్త్రీయత అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రైతులకు సంపదను వినియోగదారులకు ఆరోగ్యాన్ని అందించే ప్రకృతి సేద్యం బహుళ ప్రయోజనాలను వివరించారు. ఏపీసీఎన్ఎఫ్-మోడర్న్ సైన్స్ ప్రస్థానంతో పాటు 9 ప్లానెటరీ బౌండరీస్, సాయిల్ ఫుడ్ వెబ్, బ్రిక్స్ రీడింగ్, ఏటీఎం మోడల్, 365 రోజుల పాటు పొలాల్లో గ్రీన్ కవర్, ఏటీఎం మోడల్ తదితరాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ దిగుబడులు వస్తాయనేది అపోహ మాత్రమేనని.. ప్రకృతి సేద్యం వల్ల రైతులకు ఏటా ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మనం జీవించాలంటే ఆహారం అవసరమని.. అయితే ఆ ఆహారాన్ని ఉత్పత్తి చేసే విధానాలు వినాశకరంగా ఉన్నాయని.. ఈ నేపథ్యంలో ప్రపంచ మనుగడకు ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయ సాగు విధానాలు ఉండాలని పేర్కొన్నారు. పంట వైవిధ్యం కూడా ముఖ్యమని, 365 రోజుల పాటు బహుళ పంటల సాగు వల్ల నేల ఆరోగ్యంగా ఉండి అధిక దిగుబడులు వస్తాయన్నారు. దేశీ విత్తనాలతో సాగుచేసే పంటల ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలుదాయకమని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ సారథ్యంలోని యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి జిల్లాలోనూ జరగాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయకుమార్ ఆకాంక్షించారు.

## దేశ ప్రతిష్ట దిగజార్చినందుకే యూత్ కాంగ్రెస్ నిరసన

**ఏఐ సదస్సు వివాదంపై స్పందించిన షర్మిల**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దేశ ప్రతిష్ట, రైతుల ప్రయోజనాలు, విదేశీ వాణిజ్య ఒప్పందాల అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిలా రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఐఏ సదస్సు సందర్భంగా దేశ గౌరవం దెబ్బతిందని, ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది తీసుకున్న నిర్ణయాలు వివాదాలకు దారితీశాయని ఆమె ఆరోపించారు. సదస్సు వేదికగా చైనా తయారీ రోబోను ప్రదర్శించడం దేశానికి అవమానకరమని ఆమె అభిప్రాయపడ్డారు. భారతీయ ప్రతిభను ప్రోత్సహించాల్సిన వేదికపై విదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదన్నారు.. 70కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో ఏర్పాట్ల లోపాలు, అస్తవ్యస్థ పరిస్థితులు దేశ ప్రతిష్టను దిగజార్చాయని పేర్కొన్నారు. ప్రపంచం ముందర భారత్ నవ్వులపాలు అయ్యేలా పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలపై బీజేపీ నాయకులు తీవ్ర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. దేశ ప్రయోజనాల కోసం ప్రశ్నిస్తే దానిని రాజకీయ రంగు పులమడం తగదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్ చంద్రబాబునాయుడు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిల వైఖరిపై కూడా విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై స్పష్టమైన వైఖరి తీసుకోకుండా, ఇప్పుడు బాధ్యతా రాహిత్యం, రాజకీయ ఐక్యత గురించి మాట్లాడటం విరుద్ధమని వ్యాఖ్యానించారు. బీజేపీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెడుతున్నారని ఆరోపించారు. అమెరికాతో వాణిజ్య చర్చల సందర్భంగా అధ్యక్షుడు డోనాల్డ ట్రంప్ హయాంలో జరిగిన ఒప్పందాలపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు.. సున్నా సుంకాల విధానం భారత రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే అవకాశముందని, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ చేపట్టిన నిరసన రైతుల పరిరక్షణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రజల నుంచి కాంగ్రెస్కు మద్దతు పెరుగుతుండటాన్ని తట్టుకోలేక బీజేపీ విమర్శలు చేస్తోందని ఆరోపించిన పార్టీ నాయకులు, కేంద్ర ప్రభుత్వ వైఖరి దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల విషయంలో రాజీ ఉండబోదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## తిరుమలలో భక్తుల రద్దీ ఇలా

●తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ ● వైకుంఠం కాంప్లెక్స్ దాటి కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లు ● శనివారం శ్రీవారిని దర్శించుకున్న 82,043 మంది భక్తులు




తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ భారీగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపలికి విస్తరించాయి. భక్తుల వరుస కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు చేరింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం ఒక్కరోజే మొత్తం 82,043 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 32,299 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకోగా, శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.74 కోట్లుగా నమోదైంది.

# ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్




● టెక్నాలజీతో పౌర సేవలు సులభతరం ● అంతర్జాతీయ స్థాయి విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరేలా చూడాలి ● ఏఐతో మరిన్ని ఉద్యోగాలు వచ్చేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం ● ఇన్నోవేషన్లకు ఏపీ టెస్ట్ బెడ్‌లి లిగత ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను నాశనం చేసింది ● రూరల్ డిజిటల్ కనెక్టివిటీపై జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ● గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం ● 5 లక్షల ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు ఇచ్చే లక్ష్యంతో ఏపీలో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్ ● సీఎం చంద్రబాబు-కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సమక్షంలో ఎంఓయు

అమరావతి, ఫిబ్రవరి22:-లి ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలంటే ప్రతి ఇంటికీ డిజిటల్ కనెక్టివిటీ ముఖ్యమని సీఎం వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం కుదిరింది. సుమారు 5 లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్-ఏబీఎన్పీ అమలు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏపీలో ఏబీఎన్పీ అమలుకు రూ.2,432 కోట్ల మేర నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఏబీఎన్పీ కోసం ఆంధ్రప్రదేశ్ భారత్నెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఆ్రాదీఆ్రా) పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎ్రాం ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధి-రాష్ట్ర ప్రభుత్వం పరస్పర అంగీకారంతో నిధులు సమకూర్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి-ఏపీ ప్రభుత్వం మధ్య వీశీజ కుదుర్చుకున్నారు. డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు వీశీజపై సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇన్ఫ్రా బలోపేతం, గ్రామ పంచాయతీలకు బ్రాడ్బ్యాండ్ కనెక్టివిటీని అందించేలా సహకార ఒప్పందం చేసుకున్నారు. త్వరితగతిన అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్ర స్థాయి సమన్వయానికి పూర్తి సహకారం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. 1,692 ఫేజ్-× పంచాయతీల్లోని నెట్ వర్క్ అప్ గ్రేడ్ చేయడం, 11,254 ఫేజ్-××లోని గ్రామాల డిజిటల్ కనెక్టివిటీని పూర్తి చేయడం... ఇక కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం వంటి వాటిపై ఈ ఏబీఎన్పీ ప్రాజెక్టుతో పని చేయనుంది. 3,942 గ్రామాల్లో డిమాండ్ ఆధారంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంచే అంశంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. డిజిటల్ కనెక్టివిటీ ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ వంటి సేవలను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఈ సహకార ఒప్పందం కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు బాండ్ విడ్త్ పెంచమని బీఎస్ఎన్ఎల్ను అడిగాను. పెంచిన బ్యాండ్ విడ్తో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్సులు పెట్టేవాడిని. టెలికాం రంగంలో సంస్కరణలు తీసుకురావాలని నాటి ప్రధాని వాజ్ పేయిని కోరాను. అప్పట్లో జాతీయ స్థాయిలో కమిటీ వేస్తే టెలికాం రంగంలో సంస్కరణలు చేపట్టాలని నివేదిక ఇచ్చాం. ఆ తర్వాత దేశవ్యాప్తంగా డి-రెగ్యులేషన్ అమల్లోకి వచ్చింది. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి, డిజిటల్ కనెక్టివిటీ ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చక్కగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు. లిచక్కటి వ్యవస్థను నాశనం చేశారు...లి "2014-19 మధ్య కాలంలో ఫైబర్ నెట్ వ్యవస్థను ఏర్పాటు చేశాం... కరెంట్ పోల్స్కు ఫైబర్ కేబుల్స్ వేసి కనెక్టివిటీ కల్పించాం. 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇచ్చాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టింది. గత ప్రభుత్వం దురుద్దేశ్యంతో చేసిన నిర్వాకం వల్ల కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది.. ఇప్పుడు మళ్లీ కేంద్ర సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని పెంచుతాం. వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయి. ఏఐ-క్వాంటం టెక్నాలజీలకు ప్రధాని చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారు.. అందుకే ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు వివిధ దేశాల నుంచి దిగ్గజ కంపెనీలకు చెందిన ప్రముఖులు వచ్చారు. గ్లోబల్ నాలెడ్జ్‌ని గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురావాలంటే బ్యాండ్ విడ్త్ పెరగాలి...దానికి కేంద్రం సహకరిస్తోంది. డిజిటల్ కనెక్టివిటీ ఉంటే ప్రజలకు సేవలు కూడా చాలా సులువుగా అందుతాయి. వాట్సాప్ ద్వారా 900కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీతో పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి భద్రత కల్పిస్తున్నాం. భూ రికార్డులకు బ్లాక్ చైన్ టెక్నాలజీతో సెక్యూర్టీ కల్పిస్తున్నాం. టెక్నాలజీని అనుసంధానించి ప్రజారోగ్య రంగంలో సంజీవని ప్రాజెక్టు అమలు చేయబోతున్నాం. ఏఐ సహకారంతో విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. వివిధ ఏఐ అప్లికేషన్లను అందుబాటులోకి తెస్తాం. ఏఐతో ఉద్యోగాలు పోవడం కాదు.. ఉద్యోగాలు క్రియేట్ అయ్యేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం" అని సీఎం చంద్రబాబు చెప్పారు. లినెంబర్-1 స్థానం దక్కించుకునే సత్తా బీఎస్ఎన్ఎల్దిలి "టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో... ఇతర దేశాల కంటే భారతదేశం చాలా ముందుంది. భారతదేశంలో బ్రాండ్ న్యూ టెక్నాలజీ అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నేతృత్వంలో బీఎస్ఎన్ఎల్ నెంబర్-1 నెట్ వర్క్ అవుతుందనే నమ్మకం ఉంది. బీఎస్ఎన్ఎల్ సంస్థకు ఆ కెపాసిటీ ఉంది. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి రాబోతోంది... విశాఖ నుంచి ఇతర దేశాలకు సబ్ సీ కేబుళ్ల ద్వారా డేటాను పంపే పరిస్థితి వస్తుంది. ఏపీలో 5 లక్షల మంది వర్క్ ఫ్రం హోం ద్వారా పని చేస్తున్నారు. పారిశ్రామిక విప్లవాన్ని భారత దేశం అందుకోలేకపోయింది.. సర్వీస్ రంగాన్ని అందుకున్నాం... అభివృద్ధి చెందుతున్నాం. ఏపీలో చాలా ప్రముఖ సంస్థలు, జీసీసీలు వస్తున్నాయి. వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ ఎక్స్పర్ట్ అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ఐబీఎం-టీసీఎస్-ఎల్ అండ్ టి కన్సార్షియంతో దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ తెస్తున్నాం. వచ్చే రెండు మూడేళ్లల్లో క్వాంటం కంప్యూటర్లను అమరావతి నుంచి ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నాం. బ్యూరోక్రసీ కూడా ఏఐలో నైపుణ్యం పెంచుకోవాలి. టెలికాం, టెక్నాలజీ రంగంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా... టెస్ట్ బెడ్గా ఉండేందుకు ఏపీ సిద్ధం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మ, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# తిరుమల శ్రీవారి భక్తులకు రిలీఫ్

● తిరుపతి నుంచి నేరుగా ఆధ్యాత్మిక ప్రదేశాలకు విమాన సర్వీసులు
● అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన

తిరుమల: తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని నిత్యం లక్షలాది మంది దర్శించుకుంటూ ఉంటారు. ఎప్పుడూ భక్తులతో శ్రీవారి ఆలయం, మాడవీధులు కళకళలాడుతూ ఉంటాయి. కొండపైకి శ్రీవారి దర్శనం కోసం లక్షల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఇక తిరుపతికి బస్సు, రైలు, విమాన మార్గాల ద్వారా దేశంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. తిరుపతికి చేరుకున్న ఇక్కడ నుంచి బస్సులు, వెహికల్స్ ద్వారా రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకుంటారు. ఇప్పటికే తిరుపతికి అనేక రైళ్లు నడస్తోండగా.. విమాన సర్వీసులు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక ఇక్కడ నుంచి బస్సులు వివిధ నగరాలకు సర్వీసులు అందిస్తున్నాయి. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి భక్తుల కోసం మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రానున్న రోజుల్లో వీటిని ప్రవేశపెట్టనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

తిరుపతి నుంచే నేరుగా : ఆదివారం మాజీ ఎంపీ గల్లా జయదేవ్తో కలిసి శ్రీకాళహస్తిని రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు రామ్మోహన్ నాయుడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తిరుపతి నుంచి దేశంలోని వివిధ ఆధ్యాత్మిక ప్రదేశాలకు భక్తులు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను త్వరలో ప్రవేశపెడతామని అన్నారు. ఇక్కడ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీంతో విదేశీ విమాన సర్వీసులు రేణిగుంటకు వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రేణిగుంట నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విమానయానశాఖకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారి భక్తులకు ఊరట :తిరుమలను దర్శించుకున్న తర్వాత భక్తులు వేరే ఆధ్యాత్మిక ప్రదేశాలను కూడా దర్శించుకుంటూ ఉంటారు. ప్రముఖ ప్రదేశాలకు విమాన సర్వీసులు నేరుగా అందుబాటులోకి రావడం వల్ల తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలకు చేరుకోవచ్చు. దీని వల్ల ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని చెప్పవచ్చు.



## దారుణంగా పడిపోయిన టమాటా ధర

● మన్యం జిల్లాలో 28 కిలోల టమాటా బాక్స్ రూ. 120..
● మద్దతు ధర లేక కన్నీరు పెట్టుకుంటున్న రైతన్నలు..



పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలో టమాటా ధరలు దారుణంగా పతనమవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. ప్రస్తుతం 28 కేజీల టమోటా కేటును వ్యాపారులు 120 నుంచి 150 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. ఖర్చులతో పోలిస్తే ఈ ధరలు చాలా తక్కువగా ఉండటంతో పెట్టుబడులు కూడా రావడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలూరు మండలంలో సుమారు 300 ఎకరాల వరకు టమాటా పంటను సాగు చేస్తున్నారు. అయితే, దిగుబడి బాగా వచ్చినప్పటికీ సరైన ధర లేకపోవడం అన్నదాతలను ఆర్థికంగా ఇబ్బం దులకు గురి చేస్తోంది. ఇంకా రాబోయే రోజుల్లో టమాటా పంట ధర మరింత తగ్గే అవకాశం ఉందేమోనని రైతులు భయప డుతున్నారు. ఖర్చులతో పోలిస్తే ఈ ధరలు చాలా తక్కువగా ఉండటంతో పెట్టుబడులు కూడా రావడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలూరు మండలంలో సుమారు 300 ఎకరాల వరకు టమాటా పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే టమాటా ఏరిన కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు కూడా ఇవ్వలేకపోతున్నామని కర్షకులు చెబుతున్నారు. జిల్లాలో టమాటా ధరలు దారుణంగా పతనమవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతోరాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని తమకు మద్దతు ధర ప్రకటించి, రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ధర ఇలాగే, కొనసాగితే తమ జీవితాలు అప్పుల్లో కూరుకు పోతాయని చెప్పుకొచ్చారు.

## అనంతబాబు కేసులో పోలీసు అధికారులపై వేటు

● సుప్రీంకోర్టు ఆగ్రహం నేపథ్యంలో నిర్ణయం
● డీజీపీ నివేదిక మేరకు నలుగురు అధికారులపై చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. సంచలనం రేపిన డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో నలుగురు పోలీస్ అధికారుల పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ కేసు లో పలువురు పోలీసులు అనంతబాబుకు పరోక్షంగా సహకరించారనే ఆరోపణ ఉండటంతో వారి పైన ప్రభుత్వం వేటు వేసింది. ఈ కేసులో పోలీసులు కుమ్మక్కు అయ్యారంటూ సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటు న్న నలుగురు పోలీసు అధికారుల పై ప్రభుత్వం వేటు వేసింది. ఈ కేసు విచారణ సమయంలో పోలీసులు కుమ్మక్కు అయ్యారంటూ సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. 2022, మే 19న జరిగిన హత్య కేసు విచారణలో నిందితుడైన అనంతబాబుకు అనుకూలంగా వ్యవహరించిన నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణలో లోపాలపై శుక్రవారం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు డిఫాల్ట్ బెయిల్ అందించడానికి అన్ని ప్రయత్నాలు జరిగాయని, అత్యంత హేయమైన నేరంలో పోలీసుల తీరు ఆక్షేపణీయమని సుప్రీం కోర్టు మండిపడింది. నలుగురు పోలీసు అధికారుల పై వేటు అదే సమయంలో కేసు విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి నిందితులకు కొమ్ము కాసిన పోలీసులపై ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీసింది. అప్పటి పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో కేసులో కీలక ఆధారాలు కావాలని విస్మరించి నిందితుడైన అనంతబాబుకు సహకరించిన నలుగురు పోలీస్ అధికారులపై డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా ప్రభుత్వం సస్పెండ్ చేసిన వారిలో కేసు విచారణలో కీలకంగా వ్యవహరించిన అప్పటి కాకినాడ డీఎస్పీ, ప్రస్తుతం భీమవరం అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న వి.భీమారావు, వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి, అప్పట్లో సర్పవరం సీఐగా పనిచేసి ప్రస్తుతం బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆకుల మురళీకృష్ణ, అప్పట్లో కేసు నమోదైన సర్పవరం స్టేషన్ ఎస్ఐగా ఉండి, ప్రస్తుతం కాకినాడ పోర్టు పోల?సస్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎన్.సతీష్ బాబు ఉన్నారు. ఈ పోలీసు అధికారులపై వెంటనే క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

# చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం భరోసా

**వినూత్న పథకాలు భారీ నిధుల కేటాయింపుతో రంగానికి నూతన దిశ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేనేత కార్మికుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి లక్ష్యంగా పలు వినూత్న పథకాలను అమలు చేస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలతో పాటు రాబోయే కాలంలో చేపట్టబోయే కీలక కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం 2026 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానుందని, ఇందుకోసం 2026-27 బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ భారం తగ్గడంతో ఉత్పత్తి వ్యయాలు తగ్గి, కార్మికుల ఆదాయం పెరగనున్నదని చెప్పారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ.25,000 చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంవత్సరానికి రూ.250 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రోత్సాహకం ద్వారా చేనేత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడమే లక్ష్యమన్నారు.

సమగ్ర హ్యాండ్లూమ్ అభివృద్ధి పైలట్ ప్రాజెక్ట్ : రూ.100 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన సమగ్ర హ్యాండ్లూమ్ అభివృద్ధి పైలట్ ప్రాజెక్ట్ ద్వారా నాణ్యమైన నూలు సరఫరా, ఆధునిక డిజైన్ల అందుబాటు, హామీ వేతనం, ఞ= కోడ్ ఆధారిత డిజిటల్ ట్రేసబిలిటీ వంటి సదుపాయాలను కల్పించనున్నట్లు కమిషనర్ తెలిపారు. మార్కెటింగ్‌లో పారదర్శకత, వినియోగదారుల విశ్వాసం పెంపు ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమన్నారు. తిమ్మాపురంలోని విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డుపై రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ మాల్ ద్వారా ఒక జిల్లా--ఒక ఉత్పత్తి (ాణ్రూా), జీఐ ట్యాగ్ కలిగిన చేనేత ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఆప్కో ద్వారా పారదర్శక కొనుగోళ్లు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆ్రాజూ) ద్వారా సహకార సంఘాల ఉత్పత్తులను ఈ ఏడాది మార్చి 2 నుంచి నేరుగా సేకరిస్తూ, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ విధానం ద్వారా మధ్యవర్తుల జోక్యం తగ్గి, కార్మికులకు న్యాయమైన ధరలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు. ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా క్లస్టర్ మంజూరైందని తెలిపారు. దీని ద్వారా 10,114 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. ఆధునిక మౌలిక వసతులు, సాధనాలు, మార్కెటింగ్ సదుపాయాల కల్పన ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచడం లక్ష్యమన్నారు. 2024-26 కాలంలో దాదాపు రూ.246.41 కోట్ల విలువైన నూలును సబ్సిడీ ధరలకు కార్మికులకు సరఫరా చేసినట్లు వెల్లడించారు. దీంతో ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. అమరావతిలోని శాఖమూరులో రూ.15 కోట్లతో ఏపీ చేనేత హస్తకళల మ్యూజియం ఏర్పాటు




ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే మంగళగిరిలో రూ.22.35 కోట్లతో చేనేత పార్క్ స్థాపనకు ప్రతిపాదనలు కేంద్రానికి పంపామని, త్వరలో నిధులు విడుదలవుతాయని చెప్పారు.

పిఠాపురంలో ప్రత్యేక ప్రాజెక్ట్ : పిఠాపురంలో చేనేత అభివృద్ధి కోసం రూ.15 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు. స్థానిక చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ యువతను రంగంలోకి ఆకర్షించడం లక్ష్యమన్నారు. చేనేత రంగాన్ని లాభసాటిగా మార్చి, కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని కమిషనర్ జి. రేఖా రాణి స్పష్టం చేశారు. సమగ్ర ప్రణాళికతో చేనేత రంగానికి స్థిరమైన భవిష్యత్‌ను నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు.



# కలర్స్

LIFE IS A RAINBOW





# ఏపీలో మళ్లీ బీసీలకు రాజకీయ రిజర్వేషన్

**స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలుకు కూటమి నిర్ణయం**

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏక సభ్య కమిషన్ నియామకం.**

**ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయి. బీసీల రిజర్వేషన్ విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించింది. గతంలో 34 శాతం ఉండగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ఇటీవల ఒక ప్రకటనలో 'మా ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కట్టుబడి ఉంది. ఇది ఎన్నికల హామీ. ఈ లక్ష్య సాధనకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య కమిషన్‌ను నియమించాం' అని మంత్రి సవిత చెప్పడం గమనార్హం.**

బీసీ సంక్షేమ శాఖ ఎక్స్-ఆఫీషియో సెక్రటరీ ఎస్ సత్యనారాయణ ఫిబ్రవరి 20న జారీ చేసిన జీవో నెం.3 మేరకు ఈ కమిషన్‌ను నియమించారు. బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ డి చంద్రశేఖర రాజు ఈ కమిషన్‌కు సెక్రటరీగా వ్యవహరిస్తారు. గతంలో ఏపీ స్టేట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్‌ను డెడికేటెడ్ కమిషన్‌గా నియమించినప్పటికీ, దాని కాలపరిమితి 2025 సెప్టెంబర్ 20న ముగిసినందున కొత్తగా ఈ ఇండిపెండెంట్ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ విచారణ ద్వారా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉంది. అయితే 50 శాతం రిజర్వేషన్ పరిమితి సవాలుగా మారకుండా చూడాలి. కమిషన్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్న బీసీలు ఈ ప్రక్రియలో సహకరించాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఈ కమిషన్ ప్రధాన లక్ష్యం బీసీలలో వెనుకబాటు స్వభావం, పరిధి, ప్రభావాలపై సమకాలీన, కఠినమైన 'ఎంపిరికల్' విచారణ చేపట్టడం. సుప్రీం కోర్టు నిర్దేశాల మేరకు ట్రిపుల్ టెస్ట్ (డా. కె కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, వికాస్ కిషన్‌రావు గవాలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర తీర్పులు) పాటించాలి. ఇందులో భాగంగా స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్ నిష్పత్తిని నిర్ణయించాలి. ద

**మిషన్ కు 45 రోజుల కాల పరిమితి..**

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది సర్కార్. ఈ కమిషన్ పూర్తిగా అధ్యయనం చేసి తన నివేదికను ప్రభుత్వానికి ఇస్తుంది. 45 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కూడా ఏకసభ్య కమిషన్‌కు కాల పరిమితిని విధించింది సర్కార్. కమిషన్ ఇచ్చే రిపోర్ట్‌ను బేస్ చేసుకుని బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వం డెసిషన్ తీసుకోనుంది.వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందని చెబుతోంది కూటమి సర్కార్. గత సర్కార్ హయాంలో తీసుకున్న నిర్ణయంతో బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారని..తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో..బీసీ కోటా పెంపుకోసం చర్యలు తీసుకుంటుందని చెప్తున్నారు. లోకల్ బాడీస్‌లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు..ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామంటున్నారు. టీడీపీ అంటేనే బీసీల పక్షపాతి అని..పదవుల్లో బీసీలకు వాటా కోసం సీఎం చంద్రబాబు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు.

వైసీపీ బీసీల గొంతు కోసేలా 24 శాతమే వారికి అమలు చేస్తే తాము మరో పది శాతం పెంచి బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ చేసేలా చర్యలు చేపట్టామంటున్నారు. అత్యధిక శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో కీలక పాత్ర దక్కాలన్నదే చంద్రబాబు ఆలోచన అంటున్నారు. అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న మాట ప్రకారం..ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు నియమించారని చెబుతున్నారు.

## రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌తో బీసీలకు మేలు...

ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని మంత్రి సవిత తెలిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు ఆయన నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వం అందరిలో ఉంది. డెడికేటెడ్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.



**ట్రంప్ కార్డుగా వాడుకునే ప్లాన్..**

అయితే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుని ఎన్నికలకు వెళ్తే తమకు ఇంకా అడ్వాంటేజ్ మారుతుందని..బెటర్ రిజల్ట్ వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ఎలాగూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం ట్రంప్ కార్డుగా వాడుకునేందుకు ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం.

**అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు**

అయితే రిజర్వేషన్ల పెంపు హామీకి కూటమి సర్కార్ కట్టుబడి ఉన్నప్పటికీ, సుప్రీంకోర్టు నిబంధనలు అడ్డుగా మారే అవకాశం టాక్ వినిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పే..బీసీ రిజర్వేషన్ల పెంపునకు సమస్యలు తెచ్చి పెడుతోంది. ఏపీలో ఇప్పటికే బీసీలకు 24 శాతం రిజర్వేషన్ అమలవుతోంది. దీనిని 34 శాతానికి పెంచితే మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరి సుప్రీంకోర్టు పెట్టిన కోటా దాటిపోనుంది.

**ఎంపిరికల్ విచారణ అంటే ఏమిటి?**

ఎంపిరికల్ విచారణ అంటే ఆధారాలు, డేటా, అధ్యయనాల ఆధారంగా చేసే విశ్లేషణ. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది. కచ్చితమైన, నమ్మదగిన పద్ధతులతో ఉంటుంది. బీసీల వెనుకబాటుతనం స్వభావం అంటే వారు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్య, ఉపాధి, సామాజిక స్థితిగతులు అధ్యయనం చేయడం. జనాభా శాతం, ప్రాంతాల వారీగా సమస్యల సమాజం, ఆర్థిక వ్యవస్థపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో రిపోర్టులో వివరించాలి. ఈ విచారణ సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు ట్రిపుల్ టెస్ట్ పాటిస్తుంది.

**సమాచార సేకరణ పద్ధతులు**

కమిషన్ సమాచారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, యూనివర్సిటీలు, కమిషన్లు, ఇతర సంస్థల నుంచి సేకరిస్తుంది. నిపుణులు, అకాడమీషియన్లు, పరిశోధన సంస్థల సహాయం తీసుకుంటుంది. అవసరమైతే స్టడీ టూర్లు చేపట్టవచ్చు. పాత డేటాపై ఆధారపడకుండా, ప్రస్తుత గ్రౌండ్ రియాలిటీల ఆధారంగా విశ్లేషణ చేస్తుంది. సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) లాంటి సర్వేలను ప్రాతిపదికగా తీసుకోవచ్చు. బీసీ జనాభా లెక్కలు, సామాజిక-ఆర్థిక స్థితిగతులు, రాజకీయ ప్రాతినిధ్యం లాంటి అంశాలపై దృష్టి సారిస్తుంది.

**34 శాతం రిజర్వేషన్ సాధ్యమేనా? మహిళల 33 శాతం ప్రభావం**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల్లో ఎస్‌సీలకు జనాభా నిష్పత్తి మేరకు 15-16 శాతం, ఎస్‌టీలకు 6-7 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. బీసీలకు 24 శాతం అమలవుతోంది. 34 శాతానికి పెంచితే వర్టికల్ రిజర్వేషన్లు (ఎస్సీ/ఎస్టీ/బీసీ) మొత్తం 55-57 శాతానికి చేరుతాయి. సుప్రీం కోర్టు నిర్దేశాల మేరకు స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదు. అయితే రాజ్యాంగ పరమైన ఇబ్బందులు రాకుండా తమిళనాడుతరహా నిర్ణయాలు తీసుకుంటే బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి మార్గం సుగమమవుతుంది. ప్రస్తుతం 24 శాతం ఉండగా దీన్ని పెంచితే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత పెరుగుతుంది. విద్య, ఉపాధి, సంక్షేమంలో వారి సమస్యలు పరిష్కారమవుతాయి. మహిళల 33 శాతం రిజర్వేషన్‌తో కలిసి, బీసీ మహిళల ఎంపవర్‌మెంట్ జరుగుతుంది. మొత్తంగా సామాజిక న్యాయం సాకారమవుతుంది.

**ప్రాతినిధ్యం కోల్పోయిన 16,500 మంది బీసీలు**

గతంలో 34 శాతం అమలు జరిగిన సందర్భాలు ఉన్నా యి. 2019లో ఇది అమలులో ఉండగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తగ్గించింది. దీంతో 16,500 మంది బీసీలు ప్రాతినిధ్యం కోల్పోయారు. బీసీల జనాభా దాదాపు 50 శాతం ఉన్నందున, జనాభా ఆధారిత కుల గణన అవసరమని, 50 శాతం పరిమితిని మించి అమలు చేయాలని కొందరు వాదిస్తున్నారు. తమిళనాడులో ఉదాహరణకు 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నట్లుగా, స్థానిక సంస్థల్లో కూడా ఆయా రాష్ట్రాలు సవరణలు చేసుకోవచ్చు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ హారిజంటల్‌గా (కేటగిరీల క్రాస్ చేసి) అమలవుతోంది.

## రిజర్వేషన్ల పెంపునకు ట్రిపుల్ టెస్ట్ ఫార్ములా




**1.వెనుకబాటుతనం పై ఎంపిరికల్ అధ్యయనం,**
**2.స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్ నిష్పత్తి నిర్ణయం,**
**3.మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా చూడటం.**

ఇటీవల తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు పెట్టిన పరిమితిని దాటాలని ప్రయత్నించినా, లీగల్ సమస్యలు వచ్చి కోర్టుల్లోనే ఆగిపోయిన పరిస్థితి. అయితే ఈ సమస్యలన్నిందిని దృష్టిలో పెట్టుకునే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను ఫాలో అయ్యే ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. అందుకే ముందుగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని అంటున్నారు.

ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. తన బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారన్నది వాస్తవం. సీఎం చంద్రబాబునాయుడు ఆది నుంచి బీసీల పక్షపాతి అని గా పేరున్నా... తాజాగా బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి, అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన విషయం గమనార్హం. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ ను నియమించారన్నది రాజకీయ నేతల మాట. మొత్తం రిజర్వేషన్లు రాజ్యాంగపరమైన పరిమితిని మించకుండా చూడాలి.

ఇది వర్టికల్ రిజర్వేషన్లపై ప్రభావం చూపదు. దీంతో స్థానిక సంస్థల్లో మహిళల సంఖ్య పెరిగింది. బీసీలకు 34 శాతం అమలైతే, మహిళల రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి.

**అమలైతే బీసీలకు వచ్చే ప్రయోజనాలు**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలైతే సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ శక్తి పెరుగుతుంది. స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగడంతో వారి సమస్యలు (విద్య, ఉపాధి, సంక్షేమం) పరిష్కారమవుతాయి. మహిళల 33 శాతం రిజర్వేషన్‌తో కలిసి, బీసీ మహిళల ఎంపవర్‌మెంట్ జరుగుతుంది. గ్రామీణాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంలో వారి పాత్ర పెరుగుతుంది. మొత్తంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు సాకారమవుతాయి. ఇది ఎన్నికల హామీ కావడంతో ప్రభుత్వం దీన్ని అమలు చేసేందుకు కమిషన్ ను నియమించింది. అయితే 50 శాతం పరిమితి సవాలుగా మారకుండా చూడాలి.

బి.వి.రమణ, 94407 40015



# ఐపీఎల్ 2026లో ధోనీ ఆడతాడు


## సీఎస్‌కే సీఈవో విశ్వనాథన్ స్పష్టీకరణ



ఐపీఎల్‌లో ప్రధాన ఆకర్షణ చెన్నై సూపర్ కింగ్స్. అందులోనూ భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఉంటే చాలు అభిమానులు మైదానాలకు పోటెత్తుతారు. మరో నెల రోజుల వ్యవధిలో ఐపీఎల్ 2026 ఎడిషన్ ప్రారంభం కానుంది. మరి ధోనీ బరిలోకి దిగడంపై ఇప్పట్నుంచే అభిమానులు ̆ర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎస్‌కే సీఈవో విశ్వనాథన్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. "తప్పకుండా ధోనీ ఆడతాడు" అని ఓ జాతీయ ఛానల్‌తో మాట్లాడిన సందర్భంగా విశ్వనాథన్ స్పష్టం చేశారు.సీఎస్‌కేను ధోనీ ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపాడు. 44 ఏళ్ల 'కెప్టెన్ కూల్' ఇప్పటికే సారథ్య బాధ్యతలను రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడు. ఈసారి సంజు శాంసన్‌ను మెగా వేలానికి ముందు చెన్నై తీసుకుంది. అతడికే కెప్టెన్సీ ఇస్తారనే వాదనా ఉంది.

# అభిషేక్ శర్మ హ్యాట్రిక్ డకౌట్లు

## అదొక పాజిటివ్ సంకేతమన్న రవిశాస్త్రి



టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా నుంచి ప్రత్యర్థి జట్లకు అతి పెద్ద ముప్పు అభిషేక్ శర్మే అవుతాడని అందరూ భావించారు. అయితే ఈ భారత విధ్వంసకర ఓపెనర్ ఈ టోర్నీ లీగ్ దశలో ఘోరంగా విఫలమయ్యాడు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవకుండా వికెట్ సమర్పించుకున్నాడు. అయితే అభిషేక్ వరుసగా డకౌట్లు అవ్వడంపై భారత జట్టు మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇంతకీ శాస్త్రి ఏమన్నాడంటే?

**అదొక సానుకూల సంకేతం!**

టీ20 వరల్డ్‌కప్ 2026లో సూపర్-8 చేరుకున్న జట్లు భారత స్టార్ ప్లేయర్ అభిషేక్ శర్మ వరుసగా మూడు డకౌట్లు అవ్వడంపై ఆందోళన చెందుతాయని అభిప్రాయపడ్డాడు. అలాగే అభిషేక్ మూడు డకౌట్లను తాను పాజిటివ్ (సానుకూల) సంకేతంగా పరిగణిస్తానని అన్నారు. ఆదివారం సూపర్-8లో భాగంగా సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ హోరాహోరీ మ్యాచ్‌కు ముందు ఐసీసీ రివ్యూలో అభిషేక్ శర్మ ఫామ్‌పై రవిశాస్త్రి ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

టీ20 టోర్నీ కీలక సమయానికి తన ఉత్తమ ప్రదర్శనను అభిషేక్ శర్మ సేవ్ చేసి ఉండొచ్చు. అభిషేక్ శర్మ వరుసగా మూడు డకౌట్లు అవ్వడాన్ని నేను సానుకూలంగా భావిస్తున్నాను. లీగ్ దశలో అభిషేక్ పరుగులు చేయలేదని కొన్ని జట్లు కొంత ఆందోళన చెందుతాయి. టీమ్‌ఇండియాకు సానుకూల విషయం ఏమిటంటే లీగ్ దశలో జరిగే ఒక్కో మ్యాచ్‌లో ఎవరో ఒకరు రాణించారు. మొదటి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ అదరగొట్టాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్, ఇతర బ్యాటర్లు బాగా ఆడారు. తిలక్ వర్మ కూడా తన పాత్రను పోషించాడు. తిలక్ నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఇంకా రావాల్సి ఉందని భావిస్తున్నాను అని రవిశాస్త్రి తెలిపాడు.

**ఏకైక సందిగ్ధత ఇదే**

సూపర్-8లో ఆదివారం తలపడనున్న సౌతాఫ్రికా, టీమ్‌ఇండియా జట్లు తమ అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ని కలిగి ఉన్నాయని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఆదివారం ఇరు టీమ్‌ల తుది జట్లలో ఎటువంటి మార్పులు ఉండకపోవచ్చని అంచనా వేశాడు. కాగా, గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో ఆడినప్పుడు భారత్ జట్టు రెండు మార్పులు చేసింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్‌కు ప్లేస్‌లో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇచ్చింది. అయితే సౌతాఫ్రికా మ్యాచ్ సమయంలో టీమ్‌ఇండియా ఎదుర్కొనే ఏకైక సందిగ్ధత ప్లేయింగ్ ఎలెవన్‌లో అక్షర్‌ను ఆడించాలా? లేదా సుందర్‌ను ఆడించాలా? అనేదేనని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.పిచ్‌పై మంచు పడినప్పుడు టీమ్‌ఇండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్లు అవసరం. శివమ్ దూబే, హార్దిక్ పాండ్య పూర్తి కోటా ఓవర్లు బౌలింగ్ చేసినా, తిలక్ వర్మ ఒకటి లేదా రెండు ఓవర్లు వేసినా ఇంకా అదనంగా బౌలర్ల అవసరం అవుతుంది. అయితే సౌతాఫ్రికాతో మ్యాచ్ కోసం టీమ్‌ఇండియా జట్టులో పెద్ద మార్పులు ఉండకపోవచ్చు. నెదర్లాండ్స్‌తో ఆడిన జట్టే బలమైన జట్టు అని నేను భావిస్తున్నాను. సౌతాఫ్రికా టీమ్‌లో చాలా ఆత్మవిశ్వాసం ఉంది. వారు టీమ్‌ఇండియాకు మంచి పోటీ ఇస్తారు. 2024లో టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇరుజట్లు పోటీ పడ్డాయి. ఇప్పుడు సూపర్-8లో ఇవే జట్లు తలపడుతుండడంతో ఈ మ్యాచ్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

కాగా, టీమ్‌ఇండియా విధ్వంసర ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ టీ20 వరల్డ్‌కప్ లీగ్ దశలో జరిగిన మ్యాచ్‌ల్లో తీవ్రంగా నిరాశపర్చాడు. అనారోగ్యం వల్ల నమీబియాతో మ్యాచ్‌లో ఆడలేకపోయిన అతడు, మిగతా మూడు మ్యాచ్‌ల్లోనూ అవసరం లేని దూకుడుతో వికెట్లు పారేసుకున్నాడు. కీలకమైన పాకిస్థాన్ పోరులోనే కాకుండా అమెరికా, నెదర్లాండ్స్ లాంటి చిన్న జట్లపైనా ఖాతా తెరవకుండా పెవిలియన్‌కు చేరుకున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ సున్నా పరుగులకే వెనుదిరిగాడు. ఆదివారం సఫారీ జట్టులో సూపర్-8 మ్యాచ్‌లోనైనా అభిషేక్ ఫామ్‌లోకి రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కీలక మ్యాచ్‌లో అభిషేక్ బ్యాట్‌తో విధ్వంసాన్ని సృష్టించాలని ఆశిస్తున్నారు.

# ఎవరిని ఓడించామన్నది ముఖ్యం కాదు

## మా టార్గెట్ అదే.. స్మృతి మంధాన



భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన తన జట్టు లక్ష్యాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేవలం విజయాలు అందుకోవడమే కాకుండా, ప్రపంచ క్రికెట్‌పై భారత్ తన ఆధిపత్యాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలని ఆమె ఆకాంక్షించారు. గతేడాది తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడిన టీమిండియా, ఇప్పుడు ఈ ఏడాది చివర్లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌పై కన్నేసింది. బలమైన ఆస్ట్రేలియా జట్టును వారి సొంత గడ్డపైనే టీ20 సిరీస్‌లో మట్టికరిపించి, మెగా టోర్నీకి భారత్ ఘనమైన ఆరంభాన్ని ఇచ్చింది.బీసీసీఐ టీవీతో మాట్లాడిన మంధాన, జట్టులో వస్తున్న మార్పుల గురించి వివరించారు. "ఈ భారత జట్టు నిలకడగా రాణించడమే లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ఎవరిని ఓడించాం, ఏ జట్టుపై గెలిచాం అన్నది ఇప్పుడు మాకు ముఖ్యం కాదు. మేము ఒక పరివర్తన దశలో ఉన్నాం. ఎక్కడ ఆడుతున్నాం, ఎవరితో ఆడుతున్నాం అన్నది పక్కన పెడితే.. ప్రతి ప్రత్యర్థిపై విజయం సాధించి, ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో కొనసాగాలని కోరుకుంటున్నాం" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గత విజయాల కంటే భవిష్యత్తులో సృష్టించబోయే రికార్డులే తమకు ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ఆస్ట్రేలియాతో జరిగిన నిర్ణయాత్మకమైన మూడో టీ20లో మంధాన విధ్వంసం సృష్టించారు. కేవలం 82 పరుగులతో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. మరోవైపు జెమీమా రోడ్రిగ్స్(59)తో కలిసి 121 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరి ధాటికి భారత్ నిర్ణీత ఓవర్లలో 176 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 159 పరుగులకే పరిమితమైంది. ఈ సందర్భంగా అడిలైడ్ నగరం గురించి మాట్లాడుతూ.. "నాకు అడిలైడ్ అంటే చాలా ఇష్టం. ఇది ఆస్ట్రేలియాలోనే అత్యంత అందమైన, ప్రశాంతమైన నగరం" అని మంధాన సరదాగా వ్యాఖ్యానించారు.ఈ ఏడాదిని టీ20 నామ సంవత్సరంగా స్మృతి అభివర్ణించారు. జూన్ 12 నుండి జూలై 5 వరకు ఇంగ్లాండ్, వేల్స్ వేదికలుగా మహిళా టీ20 ప్రపంచకప్ జరగనుంది. గతేడాది వన్డేలపై దృష్టి పెట్టిన టీమిండియా, ఇప్పుడు టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లుగా తన ఆటను మెరుగుపరుచుకుంటోంది. ప్రపంచకప్ కోసం అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసే పనిలో మేనేజ్మెంట్ ఉంది. ముఖ్యంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వల్ల యంగ్ ప్లేయర్లు ఒత్తిడిని తట్టుకుని మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఎంతో సహాయపడిందని మంధాన పేర్కొన్నారు.

# వైభవ్ సూర్యవంశీపై కాసుల వర్షం

## సీఎం నితీష్ కుమార్ భారీ నజరానా



బీహార్ సంచలనం, 14 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై కాసుల వర్షం కురిసింది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ 2026 శిక్షణ శిబిరంలో బిజీగా ఉన్న వైభవ్, ప్రత్యేకంగా పాట్నా చేరుకుని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చేతుల మీదుగా భారీ సత్కారాన్ని అందుకున్నారు. ఇటీవల జరిగిన అండర్-19 వరల్డ్ కప్ 2026లో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో వైభవ్ పోషించిన అద్భుత పాత్రకు గుర్తింపుగా బీహార్ ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించింది. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం నితీష్ కుమార్ వైభవ్ సూర్యవంశీని ప్రత్యేకంగా అభినందిస్తూ రూ.50 లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, క్రీడల మంత్రి శ్రేయసీ సింగ్‌తో పాటు బీహార్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు కూడా పాల్గొన్నారు. గతంలో బీసీఏ నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వైభవ్ హాజరుకాకపోయినప్పటికీ, స్వయంగా ముఖ్యమంత్రి నుంచి పిలుపు రావడంతో శిక్షణకు విరామం ఇచ్చి మరీ పాట్నా చేరుకోవడం విశేషం.ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ చరిత్రలో నిలిచిపోతుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఆ హోరాహోరీ పోరులో వైభవ్ కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు రాబట్టి సంచలనం సృష్టించాడు. అతని ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిసింది. ఈ మెరుపు ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడగలిగింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇంతటి పరిణతితో బ్యాటింగ్ చేసిన వైభవ్‌ను ప్రధాని మోదీ సైతం గతంలో ప్రశంసించారు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026 కోసం రాజస్థాన్ రాయల్స్ శిబిరంలో కఠిన సాధన చేస్తున్నాడు. గతేడాది కేవలం 35 బంతుల్లోనే ఐపీఎల్ సెంచరీ బాది అతి పిన్న వయసులో ఈ ఘనత సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈసారి కూడా అదే జోరును కొనసాగించేందుకు ప్రాక్టీస్ సెషన్లలో చెమటోడ్చుతున్నాడు. ఈ క్రమంలోనే బీహార్ ప్రభుత్వం అందించిన ఈ భారీ ప్రోత్సాహం అతని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచేలా ఉంది.

# జెర్సీ ఏదైనా.. రక్తం మనదే..

## టీ20 వరల్డ్ కప్ ఆటగాళ్లపై ప్రధాని మోదీ ప్రశంసలు

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నిర్వహించిన తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026లో భారత సంతతికి చెందిన ఆటగాళ్లు వివిధ దేశాల తరపున ఆడుతూ సత్తా చాటుతుండటాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. విదేశీ జెర్సీలు వేసుకున్నప్పటికీ, మన మూలాలు ఉన్న ఆటగాళ్లు మైదానంలో కనిపిస్తుంటే భారతీయులందరి హృదయాలు గర్వంతో నిండిపోతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఎక్కడ ఉన్నా సరే భారతీయులు తమ మూలాలను మర్చిపోరని, తాము నివసించే దేశం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన కొనియాడారు.

ఈ వరల్డ్ కప్‌లో భారత సంతతి ఆటగాళ్ల ప్రభావం ఏ స్థాయిలో ఉందో ప్రధాని కొన్ని ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా కెనడా జట్టులో అత్యధికంగా భారత మూలాలున్న ఆటగాళ్లు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పంజాబ్‌లోని గుర్దాస్‌పూర్‌లో జన్మించగా, నవనీత్ ధాలివాల్ చండీగఢ్ వాసి అని తెలిపారు. హర్ష్ థాకర్, శ్రేయాస్ మోవా వంటి ఆటగాళ్లు కెనడా గర్వపడేలా ఆడుతున్నారని ప్రధాని అన్నారు. అలాగే అమెరికా జట్టులో కూడా మన దేశవాళీ క్రికెట్ నుంచి వెళ్లిన సౌరభ్ నేత్రావల్కర్ (ముంబై), హర్మీత్ సింగ్, మిలింద్ కుమార్ (ఢిల్లీ) వంటి వారు అమెరికా జట్టుకు వెన్నెముకగా నిలిచారని ప్రశంసించారు. అమెరికా కెప్టెన్ మొనాంక్ పటేల్ గుజరాత్ అండర్-16, అండర్-18 జట్లకు ఆడిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

కేవలం అగ్రరాజ్యాలే కాకుండా ఒమన్, యూఏఈ, న్యూజిలాండ్, ఇటలీ వంటి దేశాల జట్లలోనూ భారత సంతతి క్రికెటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని మోదీ అన్నారు. ఒమన్ జట్టులో జతీందర్ సింగ్, వినాయక్ శుక్లా, కరణ్, జై, ఆశిష్ వంటి వారు ఆ దేశ క్రికెట్‌కు బలమైన లింకులుగా మారారని తెలిపారు. "నేను తరచూ చెబుతుంటాను.. ఆడేవాడే వికసిస్తాడు అని. క్రీడలు మనల్ని ఏకం చేస్తాయి. జెర్సీ ఏదైనా, పేరు వినగానే ఈ వ్యక్తి మన దేశం వాడు అని తెలిసినప్పుడు మనసులో ఒక తెలియని సంతోషం కలుగుతుంది" అని ప్రధాని తన మనసులోని మాటను పంచుకున్నారు.



భారతీయత అనేది ఒక గొప్ప సంస్కృతి అని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత సంతతి ప్రజలు తమ కర్మభూమి (తాము నివసించే దేశం) అభివృద్ధికి ప్రాణప్రదంగా కృషి చేస్తున్నారని ప్రధాని అన్నారు. అదే సమయంలో తమ మాతృభూమి మూలాలను ఎప్పటికీ మర్చిపోరని, ఈ లక్షణమే భారతీయులను ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెడుతుందని ఆయన

# ఇంగ్లాండ్ చేతిలో శ్రీలంక చిత్తు

## టీ20 వరల్డ్ కప్ శ్రీలంకపై 51 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ గెలుపు

పల్లెకెలె స్టేడియం వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంక బ్యాటర్లు.. 16.4 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటయ్యారు  స్వల్ప లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ పన్నిన స్పిన్ ఉచ్చుకు శ్రీలంక బలైపోయింది. అయితే, ఇందులో ఏడు వికెట్లను ఇంగ్లాండ్ స్పిన్నర్లే పడగొట్టడం గమనార్హం.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ సూపర్ 8లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. పల్లెకెలె స్టేడియం వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంక బ్యాటర్లు.. 16.4 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటయ్యారు. ఇంగ్లిష్ బౌలర్ల ధాటికి లంక బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. శ్రీలంక కెప్టెన్ శనక(30) టాప్ స్కోరర్.

దునిత్ వెల్లలాగే(10), మెండీస్(13), తీక్షణ(10) మినహా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో విల్ జాక్స్ 3, జోఫ్రా ఆర్చర్, డాసన్, ఆదిల్ రషీద్ తలో 2, జెమీ 1 వికెట్ పడగొట్టారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. ఓపెనర్ సాల్ట్(62) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. విల్ జాక్స్(21), హ్యారీ బ్రూక్(14) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. లంక బౌలర్లలో వెల్లలాగే 3, మదుశంక, తీక్షణ తలో 2, చమీరా 1 వికెట్ పడగొట్టారు.ఈ గెలుపుతో శ్రీలంకపై తమ ఆధిపత్యాన్ని చాటుతూ వరుసగా 12వ విజయాన్ని నమోదు చేసింది ఇంగ్లాండ్.

**సాల్ట్ మెరుపులు.. వెలలాగే స్పిన్ మ్యాజిక్**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌కు శ్రీలంక స్పిన్నర్ దునిత్ వెలలాగే (3/26) చుక్కలు చూపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా



ఓపెనర్ ఫిల్ సాల్ట్ (40 బంతుల్లో 62) ఒంటరి పోరాటం చేశాడు. సాల్ట్ మినహా మిగిలిన బ్యాటర్లెవరూ లంక బౌలింగ్‌ను తట్టుకోలేకపోవడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది.

పేకమేడలా కూలిన లంక బ్యాటింగ్

స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేగానికి, విల్ జాక్స్ స్పిన్ ధాటికి లంక టాప్ ఆర్డర్ పేకమేడలా కూలిపోయింది. పవర్‌ప్లే ముగిసేసరికి 34 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ దాసున్ షనక (30) కాసేపు ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. ఇంగ్లీష్ స్పిన్నర్లు ఆదిల్ రషీద్ (2/13), విల్ జాక్స్ (3/22), లియామ్ డాసన్ (2/27) సమిష్టిగా విరుచుకుపడటంతో శ్రీలంక 16.4 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో శ్రీలంకకు ఇది మూడవ అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్లు ఏకంగా 7 వికెట్లు పడగొట్టారు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఇంగ్లీష్ స్పిన్నర్లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అటు బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో మ్యాజిక్ చేసిన విల్ జాక్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును దక్కించుకున్నాడు

సూర్య www.suryaa.com

# సినిమా



### ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి

# 'ఆరా ఆఫ్ ఉస్తాద్'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ని అభిమానించే వారు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఉన్నారు. ఆయన తెరపై కనిపించడమే అభిమానులకు ఓ వేడుక. ఇక పవన్ కళ్యాణ్ మేనరిజమ్స్ కి ఉండే క్రేజ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎన్నో సంవత్సరాలుగా, లక్షలాది మంది పవన్ కళ్యాణ్ యొక్క ఐకానిక్ మేనరిజమ్‌లను అనుకరించారు. ఆ అప్రయత్నమైన స్వాగర్‌ను, ఆ ఉత్తేజకరమైన బాడీ లాంగ్వేజ్‌ను, ఆ ప్రత్యేకమైన అటిట్యూడ్‌ను తిరిగి సృష్టించడానికి చాలామంది ప్రయత్నించారు. కానీ, ఇప్పటి వరకు ఎవరూ దానికి అసలైన నిర్వచనం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు "ఆరా ఆఫ్ ఉస్తాద్"తో ఆ నిర్వచనం శాశ్వతంగా చెక్కబడింది. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా కల్ట్ కెప్టెన్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 2026 మార్చి 26న థియేటర్లలో అడుగుపెట్టనున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఇప్పటికే విడుదలైన తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా' విశేషంగా ఆకట్టుకుంది. వింటేజ్ పవర్‌స్టార్ ను ఆవిష్కరించిన ఈ పాట చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి రెండవ గీతంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' విడుదలైంది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ లో ఈ గీతావిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. పవర్‌స్టార్ ఆరాను ప్రతిబింబించేలా ఈ గీతముంది. నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే" అనే లైన్ కేవలం పవర్‌ఫుల్‌గా వినిపించడమే కాదు.. అది పవర్ స్టార్ ఆరాలోని అసలైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఇక ఒక సంజ్ఞ యొక్క ప్రభావాన్ని, ఒక కదలిక యొక్క బరువును మరియు అభిమానుల్లో రేకెత్తించే ఉత్సాహాన్ని అద్భుతంగా చూపిస్తుంది. కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ అభిమానులు సంవత్సరాల పాటు గుర్తుంచుకునే ఒక వేడుక గీతాన్ని అందించారు. ఇది కేవలం నివాళి కాదు – ఇది సంగీత రూపంలో ఒక పండుగ.

## మెగాస్టార్‌కి సన్మానం



మెగాస్టార్ చిరంజీవి బిగ్గెస్ట్ రీజినల్ బ్లాక్ బస్టర్ మన శంకర వర ప్రసాద్ గారు సెలబ్రేషన్స్ కొనసాగుతున్నాయి. చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా తాజాగా శ్రీ కె.వి. రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుష్మిత కొణిదెలతో పాటు కె రాఘవేంద్రరావు, సి. అశ్వనీదత్, అల్లు అరవింద్, సురేష్ బాబు, ఎ.కోదండరామిరెడ్డి, బి గోపాల్, వి వి వినాయక్, బాబీ, బుచ్చిబాబు సానా, బండ్ల గణేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పలువురు సినీ రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. మన శంకర వర ప్రసాద్ గారు సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో అద్భుతాలు సృష్టించి ప్రపంచవ్యాప్తంగా 400 కోట్లకు పైగా వసూళ్లతో బిగ్గెస్ట్ రీజినల్ హిట్‌గా నిలిచింది. చిరంజీవి గారి కెరీర్ లో 400 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.


## మల్టీ లేయర్ స్క్రీన్ ప్లేతో కిల్లర్ ఆకట్టుకుంటుంది



జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా కిల్లర్. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ప్రొడ్యూసర్ దశరథ మాధవ్ మాట్లాడుతూ – మంచి కంటెంట్ ఉన్న చిత్రమిది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ తో ఆకట్టుకునేలా మూవీ ఉంటుంది. ఈ చిత్రంలో నేను బ్రదర్ రోల్ లో నటించాను. చిన్న సినిమా అయినా కిల్లర్ పెద్ద విజయం సాధిస్తుంది. అన్నారు. హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మాట్లాడుతూ – నేను సీరియల్స్ లో రొటీన్ క్యారెక్టర్స్ చేస్తూ విసిగిపోయి ఉన్న టైమ్ లో డైరెక్టర్ సుకు పూర్వజ్ నన్ను స్క్రీన్ మీద కొత్తగా చూపించేందుకు ముందుకొచ్చారు. నేను ఆరేడు క్యారెక్టర్స్ ఉన్న ఇలాంటి మూవీ చేస్తానని అనుకోలేదు.

### సమంత ప్రధాన పాత్రలో

# 'మా ఇంటి బంగారం'



ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంత ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దిగంత్, గుల్షన్ దేవయ్య ఇతర ప్రాతల్లో నటిస్తున్నారు.

ఇంకా శ్రీముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజుషా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఓ బేబి వంటి సూపర్ హిట్ మూవీ తర్వాత మరోసారి సమంత, నందిని రెడ్డి కాంబోలో రానున్న ఈ సినిమాను రాజ్ నిడిమోరు రూపొందిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా మే15న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా మా ఇంటి బంగారం సినిమాను యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు.

సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. యాక్షన్ డ్రామా మూవీ అందరికీ నచ్చేలా, అన్ని అంశాలతో రూపొందుతోంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను బలమైన భావోద్వేగాలతో పాటు ఉత్కంఠతను రేపే యాక్షన్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేస్తూ డైరెక్టర్ నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తున్నారు. చిత్ర యూనిట్ లేటెస్ట్‌గా సమంత ఉన్న కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేసింది, ఇది సినిమాకి ప్రత్యేకమైన విజువల్ లుక్‌ను తీసుకొచ్చింది.

### హనుమంతుని జన్మస్థలం హంపి

# అంజనాద్రిలో జై హనుమాన్



ట్రూ పాన్-ఇండియన్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ చిత్రాన్ని అందించిన జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు ప్రశాంత్ వర్మ, ఇప్పుడు దాని ప్రతిష్టాత్మక సీక్వెల్ జై హనుమాన్ కోసం సిద్ధమవుతున్నారు. ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో నెక్స్ట్ చాప్టర్. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుంది, దీనిని టి-సిరీస్ సమర్పిస్తుంది. జాతీయ అవార్డు గ్రహీత రిషబ్ శెట్టి ఆంజనేయ స్వామిగా నటిస్తున్నారు. జాతీయ అవార్డు విజేతలతో కూడిన ఈ ప్రతిష్టాత్మక కలయిక, భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతులని ఒకే వేదికపైకి తీసుకువచ్చి 'జై హనుమాన్' చిత్రాన్ని దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలబెట్టింది. ఆధునిక కథనాలను పురాణ అంశాలతో సమ్మిళితం చేస్తూ అద్భుతమైన, వినూత్నమైన కథలతో ప్రసిద్ధి చెందిన ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్ తమ బ్లాక్‌బస్టర్ విజయ పరంపరను కొనసాగిస్తోంది. 'కాంతార చాప్టర్ 1' తర్వాత దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న రిషబ్ శెట్టి ఈ చిత్రంలో నటించడం అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రాన్ని విజయనగరంలోని హంపిలోని అంజనాద్రి బెట్టలో ఘనంగా ప్రారంభించారు. ఈ పవిత్ర స్థలం హనుమంతుడి జన్మస్థలంగా విశ్వసించబడుతుంది. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ క్లాప్‌బోర్డ్ కొట్టగా, అనిల్ థడాని ఫస్ట్ షాట్‌కు కెమెరా రోల్ చేశారు. 'హనుమాన్' హీరో తేజ సజ్జా తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.

# 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ 2026

## పుష్ప 2కు 5 అవార్డులు

### ఒకే పాత్రకు రెండు అవార్డులందుకున్న బన్నీ అరుదైన రికార్డు



దక్షిణ భారత సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుక కేరళ పర్యాటక శాఖ సౌజన్యంతో ఘనంగా జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిత్రాలకు ఈ వేడుకలో ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ను అందజేశారు. తెలుగు సినిమా విభాగంలో ఈ ఏడాది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2: ది రూల్ ఐదు ప్రధాన విభాగాల్లో అవార్డులను గెల్చుకుంది. దీంతో సౌత్ ఫిల్మ్‌ఫేర్ వేదికపై మరోసారి పుష్ప మేనియా కనిపించింది.

**ఒకే పాత్రకు రెండు అవార్డ్స్**

సౌత్, నార్త్ అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద దుమ్ముదిలిపిన పుష్ప 2: ది రూల్ చిత్రానికి ఉత్తమ చిత్రం అవార్డు దక్కింది. తనదైన మేకింగ్‌తో ఆకట్టుకున్ సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా నిలిచారు. ఇక పుష్పరాజ్ పాత్రలో జీవించిన అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా బ్లాక్ లేడీని అందుకున్నారు. ఇక్కడ విశేషమేంటంటే పుష్ప మొదటి భాగానికి బన్నీ ఉత్తమ నటుడుగా ఫిల్మ్ ఫేర్ అవార్డును అందుకున్నారు. ఇలా ఒకే పాత్రకు రెండుసార్లు ఫిల్మ్‌ఫేర్ అందుకోవడం అరుదైన విషయమని చెప్పాలి. ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ చరిత్రలో ఒకే పాత్రకు రెండు అవార్డ్స్ ఇది వరకు అందుకున్న సందర్భాలు లేవు.

కంటెంట్ ఉన్న చిత్రాలకు కూడా ఈసారి అవార్డ్స్ లో సముచిత స్థానం దక్కింది. 35 చిన్న కథ కాదు చిత్రంలో మధ్యతరగతి గృహిణిగా అద్భుత నటన కనబరిచిన నివేదా థామస్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. ఇండియన్ సినిమా లెజెండ్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ కల్కి 2898 ఏడి చిత్రంలోని అశ్వత్థామ పాత్రకు గాను ఉత్తమ సహాయ నటుడి అవార్డును గెలుచుకున్నారు. ఇదే చిత్రానికి గాను నితిన్ జిహాని చౌదరి ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డును దక్కించుకున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో కీలక పాత్ర పోషించిన అంజలి ఉత్తమ సహాయ నటిగా నిలిచారు.

పరిశ్రమలోకి అడుగుపెట్టిన నూతన నటీనటులను, దర్శకులను ఫిల్మ్‌ఫేర్ ప్రోత్సహించింది. కమిటీ కుర్రోళ్లు చిత్రం ద్వారా యదు వంశీ (ఉత్తమ అరంగేట్ర దర్శకుడు), సందీప్ సరోజ్ (ఉత్తమ అరంగేట్ర నటుడు) అవార్డులు అందుకున్నారు. అలాగే నయన్ సారిక గం గం గణేశ చిత్రానికి గాను ఉత్తమ అరంగేట్ర నటిగా ఎంపికయ్యారు.



**ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ విజేతల జాబితా ఇదే**

ఉత్తమ చిత్రం: పుష్ప 2- ది రూల్
ఉత్తమ దర్శకుడు: సుకుమార్ – పుష్ప 2
ఉత్తమ నటుడు (పురుష): అల్లు అర్జున్- పుష్ప 2
ఉత్తమ నటి (మహిళ) : నివేదా థామస్- 35: చిన్న కథ కాదు
ఉత్తమ చిత్రం (క్రిటిక్స్) : వెంకీ అట్లూరి – లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) : తేజ సజ్జ – హను-మాన్
ఉత్తమ నటి (క్రిటిక్స్) : కాజల్ అగర్వాల్ – సత్యభామ
ఉత్తమ సహాయ నటుడు : అమితాబ్ బచ్చన్ – కల్కి 2898
ఉత్తమ సహాయ నటి : అంజలి – గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
ఉత్తమ సంగీత దర్శకుడు : దేవి శ్రీ ప్రసాద్ – పుష్ప 2
ఉత్తమ సాహిత్యం : రామజోగయ్య శాస్త్రి (చుట్టమల్లే) – దేవర: పార్ట్ 1
ఉత్తమ మేల్ ప్లేబ్యాక్ సింగర్ : శ్రీ కృష్ణ (కుర్చీ మడతపెట్టి)- గుంటూరు కారం
ఉత్తమ ఫీమేల్ ప్లేబ్యాక్ సింగర్ : శిల్పా రావు (చుట్టమల్లే)- దేవర: పార్ట్ 1
ఉత్తమ కొరియోగ్రఫీ : శేఖర్ మాస్టర్ (కుర్చీ మడతపెట్టి)- గుంటూరు కారం
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ : నితిన్ జిహాని చౌదరి; రామకృష్ణ, మోనిక – కల్కి ? పుష్ప 2డెబ్యూ అవార్డులు:
ఉత్తమ డెబ్యూ డైరెక్టర్: యదు వంశీ- కమిటీ కుర్రోళ్లు
ఉత్తమ డెబ్యూ నటుడు : సందీప్ సరోజ్ – కమిటీ కుర్రోళు
ఉత్తమ డెబ్యూ నటి : నయన్ సారిక – గం గం గణేశ

### హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో

# హే బల్‌వంత్

ప్రామిసింగ్ కథానాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ హే బల్‌వంత్. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ శుక్రవారం ఈనెల 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభినందనలతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకపోతుంది ఆ విశేషాలివి.

**హే బల్‌వంత్‌లో సుదర్శన్ 2.0 అంటున్నారు?**

సినిమాలో అంత మంచి క్యారెక్టర్ చేశాను. సినిమాకు చాలా క్రేజీ రెస్పాన్స్ వస్తోంది. నేను పోషించిన బంక పాత్రను ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. హిలేరియస్‌గా నవ్వుకుంటున్నారు. ఈ సినిమా ఆద్యంతం ఎంటర్‌టైనింగ్‌గా ఉందని మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ సినిమాలో పోషించిన పాత్రకు మంచి పేరొచ్చింది.

**సినిమాల్లోకి మీ ఎంట్రీ ఎలా జరిగింది?**

అమెరికాకు దారేది అనే షార్ట్ ఫిల్మ్‌లో నటించాను. దానికి అనుకోకుండా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ షార్ట్‌ఫిల్మ్‌తో రన్‌రాజా రన్ ఆఫర్ వచ్చింది. ఆ తరువాత దోచెయ్, కుమారి 21ఎఫ్, పటాస్, సమాజవరగమన, నారీ నారీ నారి నడుమ మురారి, ఇప్పుడు హే బల్‌వంత్ సినిమాలు నన్ను ప్రేక్షకులకు చేరువ చేశాయి.



**గత సినిమాలతో పోలీస్తే ఈసినిమాలో ఎక్కువగా మీ పంచ్‌లు బాగా పేలినట్టున్నాయి?**

ఈ చిత్రంలో నా పాత్రకు ఇంపార్టెన్స్ వల్ల పాత్ర బాగా ఎలివేట్ అయ్యింది. డ్రింకింగ్ సీన్, వెన్నెల కిషోర్‌తో చేసిన ప్రకృతి చికిత్సాలయం సీన్స్‌కు థియేటర్స్‌కు ఊగిపోతున్నాయి. నా ప్రతి పంచ్‌తో పాటు సినిమాలో వెన్నెల కిషోర్, సుహాస్, నరేష్, సుహానీ అందరూ హిలేరియస్‌గా నవ్వించారు.

**ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఇంతగా ఆకట్టుకోవడానికి రీజన్ ఏమిటని అనుకుంటున్నారు?**

ఈ సినిమాలో నటించిన అందరితో నాకు అందరితో మంచి ర్యాపో ఉంది. ప్రతి సీన్‌కు అందరం మంచి సింక్‌లో ఉన్నాం. అందరూ క్లోజ్‌నెస్‌తో ఫ్లోతో సీన్‌లు బాగా వచ్చాయి

**మీకు హీరోగా ఆఫర్లు వస్తున్నాయని తెలిసింది?**

నేను హీరోగా వెండితెరపై ఇప్పుడే చేయను. అనుకోకుండా సినీ పరిశ్రమకు వచ్చాం. కమెడియన్‌గా ఇప్పుడిప్పుడు ఎదుగుతున్నాను. ఈ టైమ్‌లో రిస్క్ తీసుకోలేను. కమెడియన్‌గా నాకు అందరి హీరోలతో కలిసి సినిమాలు చేయాలని వుంది. నటుడిగా సెటిల్ అయిపోయిన తరువాత హీరోగా ఆలోచిద్దాం. ఒకవేళ హీరోగా చేస్తే చిన్న చిన్న కాన్సెప్ట్‌లతో చేసే ఓటీటీ సినిమాలు చేస్తాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044